
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖపట్నం
గురువారం 24 ఆగస్టు 2017 | 16



నేడు మంత్రి లోకేష్ రాక

ఐటీ కంపెనీలు ప్రారంభం

- మౌలిక సదుపాయాలపై కలెక్టర్‌తో సమీక్ష
- రియల్ ఎస్టేట్ డెవలపర్స్, పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులతో సమావేశం



విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి):

రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం విశాఖ రానున్నారు. ఆయన నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 6.10 గంటలకు శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరి 7.15 గంటలకు విశాఖ చేరుకుంటారు. 7.25 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి 7.40 గంటలకు పోర్టు గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి 8.10 గంటలకు ... మిగతా 14వ పేజీలో



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీ

కరువు జిల్లాగా ప్రకటించాలి

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం తీర్మానం

- రైతు సమస్యలపైనే ప్రధానంగా చర్చ
- ఎన్టీఆర్ జలసిరి, ఉపాధి కూలీల బకాయిలపై సభ్యుల నిలదీత
- వ్యవసాయ, నీటి పారుదల శాఖల పనితీరుపై అసంతృప్తి
- అన్ని సమస్యలకూ పరిష్కారం చూపుతామన్న జేసీ సృజన
- ఎప్పటిమాదిరిగానే మంత్రులు గైర్హాజరు
- అదే బాటలో ఎంపీలు
- ఎమ్మెల్యేల్లో ఇద్దరు మాత్రమే హాజరు
- ఎమ్మెల్సీలు హాజరు

తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్న విశాఖను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. బుధవారం చైర్‌పర్సన్ లాలం భవానీ అధ్యక్షతన జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో ప్రధానంగా జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైనే చర్చ జరిగింది. ఆగస్టు చివరినాటికి కూడా 20 శాతం విస్తీర్ణంలో కూడా వరి నాట్లు పూర్తికాలేదని, ఇంత దయనీయ పరిస్థితి గతంలో ఎన్నడూ లేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖను కరువు జిల్లాగా ప్రకటించాలని తొలుత అనకాపల్లి ఎమ్మెల్యే డిమాండ్ చేయగా, మిగిలిన సభ్యులంతా గొంతుకలిపారు. దీంతో జడ్పీ చైర్‌పర్సన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, పార్టీలకు అతీతంగా సభ్యులంతా చేతులెత్తి ఆమోదం తెలిపారు.

విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి):

జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో వ్యవసాయ, వైద్య ఆరోగ్య, భూగర్భ జలవనరులు, గృహనిర్మాణ శాఖలపైనే ప్రధానంగా చర్చ జరిగింది. వ్యవసాయ శాఖ జేడీ శివప్రసాద్, జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ పంటల సాగు ముందుకు సాగడంలేదని అన్నారు. దీంతో అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కలుగజేసుకుని, వర్షాలు పడడం లేదని చెప్పేకంటే కరువు జిల్లాగా ప్రకటించేలా సమావేశంలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఇంతవరకు 20 శాతం ... మిగతా 6వ పేజీలో



కరువు జిల్లాగా ప్రకటించాలన్న తీర్మానాన్ని ఆమోదిస్తూ చేతులెత్తిన సభ్యులు

ముంచెత్తిన వాన



అనకాపల్లి, ఎలమంచిలి, ఎస్.రాయవరం, చోడవరం, కోటవురట్ల, గొలుగొండ, నక్కపల్లి మండలాల్లో భారీ వర్షం

- పంటపొలాల్లో నిలిచిన నీరు
- ఖరీఫ్‌కు దోహదం
- రైతులకు ఊరట
- రహదారులు జలమయం

7

చోడవరం మండలం గోవాడలో కుండపోతగా కురుస్తున్న వర్షం

మన్యం ఆశ్రమాల్లో డిజిటల్ బోధన

తొలి విడత 22 పాఠశాలల్లో అమలు

- ఐదు నుంచి 10వ తరగతి వరకు కంప్యూటర్ పరిజ్ఞానంపై అవగాహన
- గిరి విద్యార్థుల చేతుల్లో ల్యాప్‌టాప్‌లు
- విషయ పరిజ్ఞానం పెరుగుతుందంటున్న అధ్యాపకులు

పాడేరు, ఆగస్టు 23:

గిరిజన విద్యార్థులకు సైతం కార్పొరేట్ తరహా విద్యా బోధన అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తున్నది. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచి, తరగతి పుస్తకాలే కాకుండా ప్రాపంచక విషయాలపై అవగాహన పెంచడానికి అమలు చేస్తున్న డిజిటల్ తరహా బోధన సత్ఫాలితాలను ఇస్తున్నది. కంప్యూటర్ ... మిగతా 7వ పేజీలో



ల్యాప్‌టాప్‌లు వినియోగిస్తున్న గిరిజన విద్యార్థులు

10 పంచాయతీల్లో భూగర్భ డ్రైనేజీలు

- రూ.28.32 కోట్లు మంజూరు
- జీవో విడుదల

... వివరాలు 2వ పేజీలో



గొలగాంలో సీఆర్‌పీఎఫ్ బెటాలియన్

- ప్రభుత్వం స్థలం అప్పగించిన వెంటనే పనులు ప్రారంభం
- సీఆర్‌పీఎఫ్ ఐజీ హరిప్రసాదరాజు

3

పది పంచాయతీల్లో భూగర్భ డ్రైనేజీలు

రూ.28.32 కోట్లు మంజూరు

అనకాపల్లి టౌన్: జిల్లాలోని పది పంచాయతీల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు కానున్నది. ఇందుకోసం ప్రభుత్వం రూ.28 కోట్ల 32 లక్షలను మంజూరు చేసింది. అనకాపల్లి నియోజకవర్గంలోని కశింకోటలో వీటి నిర్మాణానికి రూ.5.85 కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేస్తూ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కశింకోటతో పాటు అరకులోయ నియోజకవర్గంలోని పెదలబుడు గ్రామానికి నాలుగు కోట్ల 65 లక్షలు, భీమునిపట్నం నియోజకవర్గం పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామానికి రెండు కోట్ల ఏడు లక్షల 58 వేలు, చోడవరం నియోజకవర్గం రావికమతం మండలం టి.అర్జాపురం, చిక్కవానిపాలెం గ్రామానికి రెండు కోట్ల నాలుగు లక్షలు, మాడుగుల నియోజకవర్గం కె.కోటపాడు మండలం కె.కోటపాడుకు కోటి 70 లక్షలు, నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం లక్ష్మీపురానికి ఐదు కోట్ల 50 లక్షలు మంజూరు చేశారు. అలాగే పాడేరు నియోజకవర్గం చింతపల్లి మండల కేంద్రానికి రెండు కోట్లు, పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరం మండలం దార్లపూడికి రెండు కోట్ల 40 లక్షలు, పెందుర్తి నియోజకవర్గం పరవాడ నియోజకవర్గం చీపురుపల్లి గ్రామానికి 80 లక్షలు, ఎలమంచిలి నియోజకవర్గం ఏటికొప్పాకకు కోటి 30 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పది పంచాయతీల్లో 105.48 కిలోమీటర్ల పొడవున 28 కోట్ల 31 లక్షల 58 వేల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను అధునాతనంగా నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది.

గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా వున్న గెస్టు ఫ్యాకల్టీల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి ఎంఎన్‌వీ పాత్రుడు తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 30లోగా దరఖాస్తులు మద్దిలపాలెం పిఠాపురం కాలనీలో తమ కార్యాలయానికి అందజేయాలని ఆయన కోరారు. జనరల్, వోకేషనల్ కోర్సులలో ఇప్పటికే పనిచేస్తున్న రిటైర్డు అధ్యాపకులతోపాటు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన యువకులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే పనిచేస్తున్నవారిని అనుభవం మేరకు, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేస్తామన్నారు. ఏజెన్సీలో ఖాళీలను అక్కడ గిరిజన అభ్యర్థులతో భర్తీ చేస్తామన్నారు. నిబంధనల మేరకు గెస్టు లెక్చరర్లకు ప్రతి పీరియడ్‌కు రూ. 150 గౌరవ వేతనం ఇవస్తామన్నారు. నెలకు 68 పీరియడ్లు బోధింవవచ్చునన్నారు. వీరికి నెలకు రూ.పదివేల వేతనం మాత్రమే మంజూరుచేస్తామన్నారు. ఈ ఏడాది నుంచి కళాశాలల్లో నిధులుంటే వాటి నుంచి ఇవ్వవచ్చుననే వెసులబాటు కల్పిస్తూ ప్రభుత్వం ఆదేశించిందని పాత్రుడు తెలిపారు.

జిల్లాలో రెండు రోజులు భారీ వర్షాలు

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు

అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశం

విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులపాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్ర హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. అధికారులు మండల కేంద్రాల్లో అందుబాటులో ఉండాలన్నారు. అన్ని తహసీల్దారు కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లతో పాటు చేశామని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేసేలా చర్యలు చేపట్టామన్నారు.

ఫోన్ చేసి సహాయం పొందండి..

లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు సహాయక చర్యల కోసం టోల్‌ఫ్రీ నంబర్లు 180042 500002 / 9849913705/ 2735606 / 2735665కు ఫోన్‌చేసి సహాయం పొందాలని కలెక్టర్ పేర్కొన్నారు.





కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు (ముందు వరసలో ఎమ్మెల్యే రాజు దంపతులు)... ప్రవచనాలు చెపుతున్న చాగంటి కోటేశ్వరరావు

భక్తితోనే మోక్షం..

ఆధ్యాత్మిక ప్రవచనకారుడు చాగంటి కోటేశ్వరరావు

భక్తులను మంత్రముగ్దులను చేసిన ప్రవచనాలు

చోడవరం: భక్తితోనే మానవుడికి మోక్షం లభిస్తుందని ప్రముఖ ఆధ్మాతివేత్త చాగంటి కోటేశ్వరరావు అన్నారు. స్థానిక స్వయంభూ గౌరీశ్వరాలయం ఆవరణలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు, దేవాలయాల కమిటీల ఆధ్వర్యంలో బుధవారం భక్తి వైభవం పేరిట చాగంటి ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చాగంటి మాట్లాడుతూ, సృష్టిలో 84 వేల జీవరాశులు ఉన్నప్పటికీ, ఒక్క మానవజాతి మాత్రమే భక్తికి అనువుగా ఉందన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్య నేర్పిన గురువు అందరికీ కనిపిస్తారని, కేవలం సాక్ష్యాల ద్వారానే భగవంతుని ఉనికి తెలుసుకోవడం సాధ్యం అవుతుందని అన్నారు. భగవంతుని ద్వారా మాత్రమే మోక్షం సాధ్యపడుతుందన్నారు. ఈ సృష్టిలో ప్రాణకోటికి ఆహారాన్ని అందిస్తున్న ప్రకృతిని అందించినదీ ఆ దేవదేవుడేనన్నారు. సృష్టిలో భగవంతుడు ఉన్నాడనే దానికి నిదర్శనం ప్రపంచానికి వెలుగునిచ్చే సూర్య చంద్రులేనని చాగంటి పేర్కొన్నారు. మోక్షసాధన కేవలం భక్తితో భగవంతుని ధ్యానం వల్లే సాధ్యపడుతుందన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎన్.రాజు దంపతులు చాగంటిని దర్శించి ఆశీస్సులు పొందారు. అంతకు ముందు చోడవరం విచ్చేసిన చాగంటికి స్థానికులు స్వాగతం పలికారు. పట్టణంలోని స్వయంభూ విఘ్నేశ్వరుడితో పాటు ఆలయాలను దర్శించుకున్న చాగంటి ఆయా దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల కమిటీ చైర్మన్‌లు చేకూరి రాజు, పసువర్తి మల్లిక్, వింజమూరి శంకర్, దేవాదాయ శాఖ ఈవో సత్యనారాయణ, ఆలయ ప్రధానార్చకులు కొడమంచిలి గణేష్, ఉపాధ్యాయుల శ్రీనివాస్, వాణి బాబు తదితరులు చాగంటి వెంట పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయం వద్ద సీఐ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

విదేశీ వస్తువులు నిషేధించాలని వినూత్న ర్యాలీ

జాతీయ జెండాతో శ్రీచైతన్య విద్యార్థుల మానవహారం

నర్సీపట్నం టౌన్: విదేశీ వస్తువులను నిషేధించాలని కోరుతూ పట్టణంలో బుధవారం వినూత్నంగా ర్యాలీ చేశారు. 150 మీటర్ల జాతీయ జెండాతో చైతన్య పాఠశాల విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పట్టణ సీఐ ఎస్.సింహాద్రినాయుడు ప్రారంభించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ విదేశీ వస్తువులను బహిష్కరించి మన దేశంలో తయారైన వస్తువులనే కొనుగోలు చేయాలన్నారు. ఆరోగ్యానికి హాని చేసే పెప్సీ, కోకోకోలా వంటి శీతల పానీయాలు, సెల్‌ఫోన్‌లు, ఇతరత్రా వస్తువులను నిషేధించాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ, ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం ముందుండాలంటే ప్రతి పౌరుడు విదేశీ వస్తువుల వాడకాన్ని మాని వేయాలన్నారు. పలువురు విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. ప్ల కార్డులు చేతబూని ఎంపవర్ ఇండియా నినాదంతో ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించి అబీద్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో డీన్ సంతోష్, ఇన్‌చార్జిలు సురేంద్ర, మైథిలీ, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.





ర్యాలీని ప్రారంభిస్తున్న సీఐ... 150 మీటర్ల జాతీయ పతాకంతో మానవహారం చేస్తున్న విద్యార్థులు

కొబ్బరికాయల ధరలకు రెక్కలు

వినాయక చవితి సందర్భంగా డిమాండ్

అనకాపల్లి టౌన్: వినాయక నవరాత్రి వేడుకలు జరగనున్న నేపథ్యంలో కొబ్బరికాయల ధరలకు రెక్కలు వచ్చాయి. రెండు నెలల వరకు ఎనిమిది నుంచి పది రూపాయల వరకు కొబ్బరికాయల ధర పలికేది. ఇటీవల కాలంలో పది నుంచి రూ.15 వరకు పెరిగింది. ప్రస్తుతం హోల్‌సేల్‌లోనే 12 నుంచి రూ.16 వరకు పలుకుతోంది. బుధవారం స్థానిక అరటి, కొబ్బరికాయల మార్కెట్‌లో కాయ సైజును బట్టి ఒక్కొక్కటి పది నుంచి రూ.13 వరకు ధర పలికింది. పెద్దకాయలు రూ.15 నుంచి రూ.18 వరకు అమ్మకాలు జరిగాయి. రిటైల్ దుకాణంలో పెద్దకాయల ధర రూ.20, చిన్నకాయ ధర రూ.13 నుంచి రూ.15 అమ్మకాలు జరుగుతున్నాయి. ఇక్కడి మార్కెట్‌కు అనకాపల్లి, రాంబిల్లి, ఎలమంచిలి, ఎస్.రాయవరం పరిసర మండలాల నుంచి రైతులు కొబ్బరికాయలు తీసుకువచ్చి అమ్మకాలు సాగిస్తుంటారు. అలాగే జిల్లాలోని విశాఖనగరం, గాజువాక, సింహాచలం, చోడవరం, పాడేరు తదితర ప్రాంతాల నుంచి కొనుగోలుదారులు ఎక్కువగా వస్తుంటారు. కొబ్బరికాయలు డిమాండ్ తగినట్టుగా యార్డుకు అంతగా రాకపోవడం, చవితి వేడుకలు దగ్గర పడడంతో ధరలకు రెక్కలు వచ్చాయి. హుద్‌హుద్ కారణంగా పంటలు నష్టపోయిన కొబ్బరి రైతులకు ప్రస్తుతం పలుకుతున్న ధరలు ఊరటనిస్తున్నాయి.



మార్కెట్‌లో కొబ్బరికాయల క్రయవిక్రయాలు

ఏవోబీలో విస్తృత తనిఖీలు

సీలేరు: ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో సీలేరు పోలీసులు బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. విశాఖపట్నం నుంచి భద్రాచలం, మల్కాన్‌గిరికి వెళ్లే చిత్రకొండ జంక్షన్ వద్ద ఉదయం నుంచి వాహనాలు తనిఖీ చేశారు. అలాగే ఒడిశా నుంచి తెలంగాణ, ఆంధ్రాకు రాకపోకలు సాగించే వాహనాలను నిలిపి వేసి, అణువణువునా పరిశీలించారు. ఎన్నడూ లేనివిధంగా సీలేరు పోలీసులు చిత్రకొండ జంక్షన్ వద్ద మాటు వేసి వచ్చేపోయే వాహనాలపై దృష్టి పెట్టడంపై మావోయిస్టుల సమాచారం ఏమైనా వచ్చిందా? లేక ఈ ప్రాంతం మీదుగా భారీగా గంజాయి రవాణా అవుతుందా? ముందస్తు సమాచారం ఏమైనా ఉందా? అనే సందేహాలతో ధారకొండ, సీలేరుల్లో ప్రజలు చర్చించుకున్నారు. దీనిపై ఎస్ఐ విభూషణరావును వివరణ కోరగా, సాధారణ తనిఖీల్లో భాగంగానే చిత్రకొండ జంక్షన్ వద్ద నిఘా పెట్టామని తెలిపారు.

గొలగాంలో సీఆర్‌పీఎఫ్ బెటాలియన్




స్థలం మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఐజీ హరిప్రసాద్‌రాజు, సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ ఏర్పాటు చేయనున్న స్థలం

- ప్రభుత్వం స్థలం అప్పగించిన వెంటనే పనులు ప్రారంభం
- సీఆర్‌పీఎఫ్ ఐజీ హరిప్రసాద్‌రాజు

అనకాపల్లి రూరల్: మండలంలోని గొలగాంలో సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ 234 హెడ్ క్వార్టర్స్ ఏర్పాటు చేయనున్నట్టు సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ ఐజీ జి.హరిప్రసాద్‌రాజు తెలిపారు. ఈ మేరకు మండలంలోని గొలగాం రెవెన్యూ పరిధి సర్వేనంబర్ 283లోగల ప్రభుత్వ స్థలాన్ని బుధవారం ఆయన పరిశీలించారు.తొలుత ఈ స్థలం వివరాలను తహసీల్దార్ సత్యనారాయణ, మండల సర్వేయర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా హరిప్రసాదరాజు మాట్లాడుతూ ఇక్కడ సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ హెడ్ క్వార్టర్స్ ఏర్పాటు చేయడానికి 60ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. ఉత్తరాంధ్రలో మావోయిస్టుల ప్రాబల్యం వున్నందున ఈ బెటాలియన్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ బెటాలియన్‌లో ఏడు కంపెనీలకు చెందిన 1200 మంది సిబ్బంది ఉంటారన్నారు. వీరంతా ఇప్పటికే ఉత్తరాంధ్రలో విధులను నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. వీరికి హెడ్ క్వార్టర్స్ నిర్మించేందుకు హోం శాఖ ద్వారా నిధులు కేటాయించారన్నారు. ప్రభుత్వం ఇక్కడి స్థలాన్ని తమకు అప్పగించిన వెంటనే నిర్మాణ పనులు చేపడతామన్నారు. ఇక్కడ సీఆర్‌పీఎఫ్ బెటాలియన్‌తోపాటు భవిష్యత్తులో రాపిడ్ యాక్షన్ ఫోర్స్, గ్రే హౌండ్స్ దళాల క్వార్టర్స్ ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఇక్కడ హెడ్‌క్వార్టర్స్ ఏర్పాటైతే స్థానికులకు మేలు కలుగుతుందన్నారు. ఇక్కడ బెటాలియన్‌కు సంబంధించి సుమారు 200 కుటుంబాలు నివాసం వుంటాయన్నారు. వీరికి ఇక్కడ మంచినీటి సదుపాయం, హాస్పటల్, మార్కెట్, షాపింగ్, పాఠశాల తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడ బెటాలియన్‌కు కల్పించే సౌకర్యాలు స్థానికులకు కూడా కల్పిస్తామన్నారు. కేంద్రీయ విద్యాలయం కూడా ఏర్పాటు చేస్తామన్నారు. త్వరగా స్థలం అప్పగిస్తే పనులను ప్రారంభిస్తామని తహసీల్దార్‌కు వివరించారు. ఇప్పటికే ఈ స్థలానికి సంబంధించి సర్వే చేశామన్నారు. ఈ స్థలంలో 106 మంది ఆక్రమణదారులు వున్నట్టు గతంలో గుర్తించామన్నారు. ఇటీవల ఈ స్థలాన్ని జాయింట్ కలెక్టర్ సృజన సందర్శించి మళ్లీ ఈ స్థలంలో రీ-సర్వే నిర్వహించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి నివేదిక పంపాలని ఆదేశించారని తహసీల్దార్ సత్యనారాయణ ఐజీకి వివరించారు. త్వరలో ఇందుకు సంబంధించిన పనులు పూర్తిచేసి జేసీకి నివేదించనున్నట్టు తహసీల్దార్ చెప్పారు. బెటాలియన్ కమాండెంట్ ఆర్ఎస్ బాలపుర్కర్, మండల లైసెన్స్ సర్వేయర్ అర్జున్, వీఆర్‌వో సత్యవతి పాల్గొన్నారు.

మిలీషియా సభ్యుడి అరెస్టు

మరో ఇద్దరి లొంగుబాటు



పోలీసులతో మిలీషియా సభ్యుడు లక్కు

గూడెంకొత్తవీధి: సీపీఐ మావోయిస్ట్ మిలీషియా సభ్యుడు ఒకరిని అరెస్ట్ చేయగా మరో ఇద్దరు లొంగిపోయారని జీకేవీధి సీఐ నారాయణరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండ లంలోని మెట్టగూడ గ్రామానికి చెందిన గెమ్మెలి లక్కు పదేళ్లుగా సీపీఐ మావోయిస్టు గాలికొండ ఏరియా కమిటీలో మిలీషియా సభ్యుడిగా పనిచేస్తున్నాడన్నారు. 2004లో చీడిగింది గ్రామానికి గెమ్మెలి భాస్కరరావు, 2014 దేవరాపల్లి గ్రామానికి చెందిన జడ్పీటీసీ సభ్యుడు మచ్చరాస మత్స్యరాజు గృహాలపై కరువుదాడి, 2016లో జీకేవీధికి చెందిన వ్యాపారి ముక్కలి గుండూరావు హత్యలో పాల్గొన్నాడన్నారు. దీంతో పాటు యర్రగెడ్డ, కుంకుంపూడి గ్రామాల్లో చెట్లునరికేయడం, బ్యానర్లు కట్టడం వంటి ఘటనల్లో పాల్గొన్నాడన్నారు. ఈ కేసులో లక్కుని అరెస్ట్ చేశామన్నారు. అలాగే మెట్టగూడ గ్రామానికి చెందిన రాంబాబు, కామేష్‌లు నాలుగేళ్లగా మావోయిస్టు పార్టీలో మిలీషియా సభ్యులుగా పనిచేసి పలు కార్యకలాపాల్లో పాల్గొన్నారన్నారు. ఇద్దరు మిలీషియా సభ్యులు లొంగిపోవడంతో వారిపై నమోదైవున్న కేసులను ఎత్తివేసి పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

నవంబర్‌లో క్రషింగ్ ప్రారంభం

- కార్మికుల సమస్యలు తీర్చడానికి సిద్ధం
- కష్టపడి పనిచేసి ఫ్యాక్టరీని ముందుకు నడిపించండి
- గోవాడ షుగర్స్ చైర్మన్ గూనూరు మల్లునాయుడు



ఫ్యాక్టరీ చైర్మన్, ఎండీలను సత్కరిస్తున్న గోవాడ షుగర్స్ కార్మికులు

చోడవరం: గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో ఈ ఏడాది నవంబర్‌లో క్రషింగ్ ప్రారంభిస్తామని ఫ్యాక్టరీ చైర్మన్ గూనూరు మల్లునాయుడు అన్నారు. గోవాడ ఫ్యాక్టరీలో కార్మికులకు ఏడేళ్ల తరువాత అంతర్గత పదోన్నతులు ఇచ్చిన నేపథ్యంలో ఫ్యాక్టరీ గుర్తింపు కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఫ్యాక్టరీ ఆవరణలో చైర్మన్, ఎండీలను కార్మికులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ కార్మికునుద్దేశించి మాట్లాడారు. ఫ్యాక్టరీ ఆర్థిక ఇబ్బందుల్లో వున్నప్పటికీ కార్మికులకు వేతనాల చెల్లింపులతో పాటు వారి సమస్యలు తీర్చడంలో పాలకవర్గం సంపూర్ణంగా కృషిచేసిందన్నారు. ఎండీ కె.ఆర్.విక్టర్‌రాజు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా వుంటానన్నారు.ఈ ఏడాది 10 శాతం రికవరీ సాధించే బాధ్యత తనదన్నారు. ఇందుకు కార్మికులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్మికులు పెట్టిన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు చర్యలు తీసుకుంటామన్నారు. ఫ్యాక్టరీలో గతంలో వివిధ కారణాలతో సస్పెండ్ అయిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకుంటామన్నారు. చైర్మన్, ఎండీలను కార్మికులు ఘనంగా సత్కరించారు.

పాలిథిన్ రహితంగా అరకు

నిషేధం అమలుకు ప్రత్యేక చర్యలు

పారిశుధ్య సమస్య పైనా దృష్టి

పెదలబుడు పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు



మాట్లాడుతున్న అచ్యుతరావు

అరకులోయ: అరకులోయను పాలిథిన్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పెదలబుడు పంచాయతీ కార్యదర్శి అచ్చుతరావు అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆంధ్రజ్యోతి ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి దత్తత పంచాయతీ అయిన ఈ ప్రాంతంలో పాలథిన్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు మొదలైనవి పట్టణంలో విక్రయించ కుండా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. గతంలో పలుమార్లు వ్యాపారులకు అవగాహన సదస్సుల్లో చెప్పడం జరిగిందన్నారు. అలాగే ప్రతీ దుకాణదారుడికి నోటీసులు అందజేశామన్నారు. అయినప్పటికీ పట్టణంలో దుకాణదారులు పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు వంటివి విక్రయిస్తున్నారన్నారు. అటువంటి వారిని గుర్తించి అపరాధ రుసుం విధిస్తున్నామన్నారు. అదే విధంగా పంచాయతీలో పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టేందుకు వీలుగా జిల్లా కలెక్టర్, డీపీవో అనుమతితో 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ట్రాక్టర్, ట్రాలర్‌ను కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. ట్రాక్టర్, ట్రాలర్‌కు రూ.10.23 లక్షల వ్యయంతో కొనుగోలు చేసేందుకు అనుమతి వచ్చిందన్నారు. మరో నెల రోజుల్లో పారిశుధ్య పనులకు ట్రాక్టర్, ట్రాలర్ వినియోగిస్తామని పేర్కొన్నారు. పట్టణంలో వ్యాపారులు, ఇళ్ల యజమానులు అంతా డస్ట్‌బిన్‌లను వినియోగించుకోవాలని, ట్రాక్టర్ వచ్చే సమయంలో డస్ట్‌బిన్‌లో ఉండే చెత్తను పారిశుధ్య సిబ్బంది తీసుకువెళ్తారన్నారు. ఎక్కడిక్కడ ఇళ్లలో, దుకాణాల్లో వినియోగించి పారబోసే చెత్తా, చెదారంను ఎక్కడిక్కడ పారభోస్తున్నారని ఇది మంచి విధానం కాదన్నారు. ఇలా కొనసాగించడంతో దోమలు వ్యాప్తి చెందడమే కాకుండా దుర్గంధం వ్యాప్తి చెందుతుందన్నారు.

అన్ని వీధులలో ఎల్ఈడీ లైట్లు

ఇప్పటికే దాదాపుగా ఎల్ఈడీ బల్బులు, వీధి లైట్లుగా వేశామని, పట్టణంలో కొన్ని వీధుల్లో వేయాల్సి ఉందని పేర్కొన్నారు. పలు వీధుల్లో నూతనంగా వీధిలైట్లు వేసేందుకు వీలుగా విద్యుత్ స్తంభాలు వేశారని , కండక్టర్ (వైరు) వేసిన వెంటనే వాటికి లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎల్ఈడీ లైట్లు స్టాకు రావడంలో జాప్యం జరిగిందని, మరో రెండు రోజుల్లో లైట్లు వస్తాయన్నారు. వచ్చిన వెంటనే పట్టణంలో వీధిలైట్లు లేని చోట్ల ఏర్పాటు చేస్తామని తెలిపారు.

అధికారుల తనిఖీలు: దుకాణదారులకు జరిమానా

పాలిథిన్ కవర్లను నిషేధించిన నేపథ్యంలో అధికారులు బుధవారం పలు దుకాణాలలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని 18 దుకాణదారుల నుంచి సుమారు రూ.2,200 జరిమానా విధించి వసూళ్లు చేశారు. ఇప్పటికైనా పట్టణంలో వ్యాపారులంతా పాలథిన్ కవర్లు విక్రయాలు నిలిపి వేయాలని, వినియోగదారులు సైతం వీటిని వినియోగించకుండా పూర్తిగా బహిష్కరించాలని సూచించారు. ఒక్కొక్క వ్యాపారికి దుకాణ స్థాయిని అనుసరించి రూ.200 నుంచి రూ.1000 వరకు జరిమానా ఉంటుందన్నారు. అలాగే మరోమారు ఎంపీడీవో, తహసీల్దార్ ఆకస్మిక తనిఖీలు చేస్తారని, ఆ సమయంలో దుకాణాదారులు పాలిథిన్ కవర్లు అమ్మితే కఠిన చర్యలు, అధిక శాతం రుసుం విధిస్తామని హెచ్చరించారు.



అరకులోయలో పాలిథిన్ కవర్లు (ఫైల్)



మట్టి వినాయకుడితో డుంబ్రిగుడ కస్తూర్బా విద్యార్థినులు

మట్టి గణపతే మహాగణపతి

పర్యావరణహిత ప్రతిమ తీర్చిదిద్దిన కస్తూర్బా బాలికలు

డుంబ్రిగుడ: మండలంలోని స్థానిక కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు మట్టి వినాయక విగ్రహం తయారు చేసి, పలువురి మన్ననలు పొందుతున్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ఈ విద్యార్థులు చేసిన కృషికి ప్రతీ ఒక్కరు అభినందిస్తున్నారు. మట్టి వినాయకుని విగ్రహం తయారీకి ప్రత్యేక అధికారి రాజేశ్వరితో పాటు ఉపాధ్యాయులు సహకరించారని అందుకే మట్టి వినాయకుడి ప్రతిమ విద్యార్థినులు తెలిపారు. మట్టి గణపతిని వినాయక చవితి సందర్భంగా తమ పాఠశాలలో ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే మండల పరిధిలోని అరకు సంత బయలు, కించుమండ, గుంటసీమ డుంబ్రిగుడలో భారీగా చవితి ఏర్పాట్లు చేస్తున్నారు.

నేడు మట్టి విగ్రహాల పంపిణీ

అరకులోయఅర్బన్: గురుదేవ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 300 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడానికి సిద్ధం చేసినట్లు గురుదేవ ఛారిటబుల్ ట్రస్టు ప్రతినిధి రవి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఇళ్ల వద్ద వినాయక పూజలు నిర్వహించేందుకు అనుగుణంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామన్నారు. పట్టణంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపం ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి ఈ విగ్రహాలను పంపిణీ చేస్తామన్నారు. అవసరమైన భక్తులు వచ్చి వీటిని పొందాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గురుదేవ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది మండల కేంద్రంలో భక్తుల సౌకర్యార్థం మట్టి విగ్రహాలను పంపిణీచేస్తున్నామని, ఇందులో భాగంగా ఈ ఏడాది సైతం పంపిణీకి సిద్ధం చేశామన్నారు.



వర్షంతో వెలవెలబోతున్న కాశీపట్నం సంత



పెదబయలులో భారీ వర్షం

అనంతగిరి, పెదబయలులో వర్షం

అనంతగిరి: మండలంలోని వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. బుధవారం 11 గంటల వరకు భానుడు ప్రతాపం చూపించినప్పటికీ రెండు గంటల నుంచి వర్షం కురవడంతో జనజీవనం స్తంబించి పోయింది అనంతగిరి మండల కేంద్రంతో పాటు కాశీపట్నం,డముకు గ్రామాలలో వర్షం కురవడంతో ప్రతీవారం జరిగే వారపు సంతలు వెలవెల బోయాయి. అలాగే వర్షం కారణంగా కాశీపట్నం పంచాయతీ సీతంపేట, ఎన్ఆర్‌పురం గ్రామాలకు వెళ్లే రహదారులు బురదమయం అయ్యాయి. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రాలకు వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు రహదారి మార్గం సుగమం అయ్యేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పెదబయలులో

పెదబయలులో కుండపోత వర్షం కురడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి భారీ వర్షం కురవడంతో రాకపోకలు విఘాతం ఏర్పడింది.

పట్టాం బస్సును పునరుద్ధరించాలి

మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాజారావు

హుకుంపేట: మండలంలోని పట్టాం వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాజారావు కోరారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. పట్టాం బస్సు సర్వీసు లేకపోవడంతో ఆ ప్రాంతానికి చెందిన గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పట్టాం వరకు ఆర్టీసీ బస్సును పడిపే వారని, అయితే రోడ్డు మరమ్మతులకు గురికావడంతో బస్సు సర్వీసును రద్దు చేశారన్నారు. హుకుంపేట మండలంతోపాటు డుంబ్రిగుడ, అనంతగిరి మండలాలకు చెందిన గిరిజనులు సైతం ఇదే రహదారిలో రాకపోకలు సాగిస్తున్నారన్నారు. అయితే ఈ బస్సు రద్దు చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీంతో ప్రైవేటువాహనాలను ఆశ్రయించి ప్రమాదాలకు గురికావాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

సీలేరు: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తహసీల్దార్ అంబేడ్కర్ సూచించారు. ధారకొండ ఆశ్రమ పాఠశాలలో మంగళవారం రాత్రి బస చేశారు. బుధవారం ఉదయం విద్యార్థులతో సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. కాస్మోటిక్స్ అందిస్తున్నారా? లేదా అని ఆరా తీశారు. పాఠశాలకు ఇచ్చిన ఇన్వర్టర్ పనిచేయడం లేదని, ఇక్కడ తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, ఇన్వర్టర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థులు కోరారు.

సామాజిక తనిఖీల కోసం ఉపాధి హామీ సిబ్బంది 'దిద్దుబాట'



లెక్కలు సరి చూసుకుంటున్న ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది

డుంబ్రిగుడ: ఈ చిత్రాన్ని పాఠశాల విద్యార్థులు పరీక్షలు రాసేందుకు గ్రూపుగా ఏర్పడి చదువుకుంటున్నారనుకుంటే మాత్రం పప్పులో కాలేసినట్లే. వీరంతా మండలంలోని ఉపాధి హామి పథకంలో పని చేస్తున్న సిబ్బంది. ఉపాధి హామి పథకం పనులపై ప్రతీ ఏడాది నిర్వహించే సామాజిక తనిఖీలు వచ్చే నెల 1వ తేది నుంచి 18 పంచాయతీల్లో నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకం వీఆర్పీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు అవకతకలను సరి చేసుకునేందుకు స్థానిక ఐకేపీ కార్యాలయంలో పాట్లు పడుతున్నారు. అయితే పెద్ద మొత్తంలో ఉపాధి హామి పథకంలో సొమ్మును స్వాహా చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉన్నత స్థాయి అధికారులు తుతూ మంత్రంగా ఆడిట్‌ను కానిచ్చేసి చేతులు దులుపుకుంటున్నారు. మరి ఈ ఏడాది ఏవిధమైన చర్యలు తీసుకుంటారో చూడాల్సిందే మరి.

పేద రైతులకు పోలీసు శాఖ సాయం

పెదబయలు: రూడకోట పంచాయతీ జీలుగులపుట్టు గ్రామంలో పేద గిరిజన రైతులకు సంబంధించిన పొలాల్లో ట్రాక్టర్ దున్నించి.. పోలీసులు వారి సేవా గుణాన్ని చాటుకున్నారు. గ్రామంలోని సుమారు పది మంది రైతులకు సంబంధించిన 15 ఎకరాల పంట భూములను బుధవారం ట్రాక్టర్ దున్నించినట్లు పాడేరుసీఐ అప్పలనాయుడు తెలిపారు. అలాగే ఆర్థిక స్థోమత లేని రైతులను గుర్తించి వారి పంట పొలాలను దున్నించేందుకు సహకారం అందిస్తామన్నారు. అనంతరం గ్రామంలో యువతకు వాలీబాల్ కిట్లు, విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు ఇతర సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రామకృష్ణ, రూడకోట ఎస్ఐ కె.రామకృష్ణతో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ట్రాక్టర్‌తో దుక్కి పనులు చేయిస్తున్న పోలీసులు

సమస్యలకు నిలయం గురుకులం

రెండు బోర్లు ఉన్నా నామమాత్రమే ● సోలార్ విధానానికి కనెక్షన్ మరిచిన అధికారులు

మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ కరువు ● పెదబయలులో 400 మంది విద్యార్థుల కష్టాలు

పెదబయలు: మండల కేంద్రానికి సమీపంలో ఉన్న గురుకుల కళాశాలలో సమస్యలు తిష్ట వేశాయి. దీంతో విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కళాశాలలోని అన్ని గ్రూపుల్లో సుమారు 400 మంది విద్యనభ్యసిస్తున్నారు. వీరందరికీ రెండు బోర్లు మాత్రమే అందుబాటులో ఉంది. అయితే అవి ఎప్పుడు పనిచేస్తాయే తెలియని పరిస్థితి నెలకొందని విద్యార్థులు వాపోతున్నారు. తాగు నీటి సౌకర్యం లేక ఇబ్బందులు తప్పడం లేదు. తాగు నీటి కోసం పాఠశాల విద్యార్థులకు నిత్యం ఘర్షణలు పాల్సి వస్తుందని అంటున్నారు. అలాగే మరుగుదొడ్లు రన్నింగ్ వాటర్ సౌకర్యం లేక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయిన్నారు. తప్పని పరిస్థితుల్లో బహిర్భూమికి కళాశాలల బయట పొలాల వద్దకు వెళ్తే ఆయా గ్రామాల్లో రైతులు తమకు గగ్గోలు పెడుతున్నారని, దీంతో ఏమి చేయాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఇక్కడ ఇటీవల ఏర్పాటు చేసిన నీటిని అందించేందుకు సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. దీంతో తమకు నీటి సమస్య తీరుతుందని అనుకున్నా, దానికి సంబంధించి కనెక్షన్ ఇవ్వడం మరిచారు. దీంతో నీటి కష్టాలు తప్పడం లేదని అంటున్నారు. అలాగే కళాశాలలో ప్రహరి లేకపోవడంతో అడవి జంతువులు కళాశాల ప్రాంగణంలో చొరబడే అవకాశం ఉందని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు డార్మెటరీతో పాటు కొన్ని వసతి గదుల్లో బల్బులు వంటివి అమర్చకపోవడంతో సాయంత్రమైతే చాలు అవస్థలు పడుతున్నారు. ఆయా సమస్యలపై అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా కనీస్పందించడం లేదని అంటున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఏమిచేయాలో తోచక గత్యంతరం లేక అసౌకర్యాల నడుమ చదువులు కొనసాగిస్తున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కళాశాలలోని నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.



కనెక్షన్లు ఇవ్వని సోలార్ సిస్టమ్‌ను చూపిస్తున్న పెదబయలు గురుకుల విద్యార్థులు





పని చేయని బోరు, రన్నింగ్ వాటర్ లేక నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు

ట్రైకార్ రుణాలకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు, నాయకులు

డుంబ్రిగుడ: మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో మీనాకుమారి ఆధ్వర్యంలో బుధవారం ట్రైకార్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యురాలు వి.జమున, ఎం.కుజ్జమ్మ పాల్గొని ట్రైకార్ లబ్ధిదారులకు బ్యాంక్ అధికారులతో ఇంటర్వ్యూలు చేశారు. అనంతరం మీనాకుమారి మాట్లాడుతూ.. గతంలో అనేక మంది గిరిజన లబ్ధిదారులకు రుణ సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ ఏడాది సుమారుగా ఆంధ్రాబ్యాంకులో 50 యూనిట్‌లు, భారతీయస్టేట్ బ్యాంక్‌లో 33 యూనిట్‌లు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో 50 యూనిట్‌లు, కెనరా బ్యాంకులో 16 యూనిట్‌ల చొప్పున మొత్తం 149 యూనిట్‌లకు ఆయా బ్యాంకుల మేనేజర్లు లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఫీల్డ్ అధికారి నాయుడు, గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కిశోర్, ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ శ్రావణ్‌కుమర్, ట్రైకార్ కమిటీ అధ్యక్షుడు సుబ్బారావు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలులో ..

పెదబయలు: మండలంలోని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సంబంధించి ట్రైకార్ రుణాల ఇంటర్వ్యూలను బుధవారం నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యానారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే ఏపీజీవీబీ, ఎస్‌బీఐ, పాడేరు యూబీఐ బ్యాంకర్లు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి వెంకన్నబాబు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

29న ముంచంగిపుట్టులో ..

ముంచంగిపుట్టు: ఈ నెల 29న ఎస్టీ, బీసీ, మైనార్టీ ట్రైకార్ రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో కె.ప్రభాకరరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, రాయితీ రుణాలను పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. ఉదయం 9 నుంచి సాయంత్రం వరకు ముంచంగిపుట్టు, పెదబయలు స్టేట్‌బ్యాంక్ ఎస్‌బీఐ, గ్రామీణ బ్యాంక్ తదితర బ్యాంకర్లు ఇంటర్వ్యూలు చేస్తారన్నారు. అర్హులైన అభ్యర్థులకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

ఉపాధి హామీని సమర్థంగా అమలుచేయాలి

పీవో రవి పట్టన్‌శెట్టి

పాడేరు: గిరిజన ప్రాంతంలో ఉపాధి హామీ పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి ఆదేశించారు. ఉపాధి పథకం ద్వారా అమలయ్యే పలు కార్యక్రమాలపై బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు పలు సూచనలు చేశారు. ఏజెన్సీ వ్యాప్తంగా ఈ ఏడాది లక్ష్యం మేరకు కాఫీ, నీడనిచ్చే మొక్కల పెంపకంపై కాఫీ విభాగం సిబ్బంది, ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. అలాగే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, వచ్చే నెలాఖరు నాటికి లక్ష్యంలో 20 వేలు మరుగుదొడ్లు పూర్తికావాలని స్పష్టం చేశారు. అలాగే ప్రతి మండలంలో 1250 పంట సంజీవని కుంటలను నిర్మించాలని, నిర్మాణాలు చేపట్టకపోతే కారణాలను లిఖిత పూర్వకంగా తెలపాలని పీవో పేర్కొన్నారు. అలాగే ఉద్యాన పంట కోసం గుంతల తవ్వకాలను వేగవంతం చేయాలని, ఏజెన్సీ వ్యాప్తంగా 800 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకానికి చర్యలు వేగవంతం చేయాలని వెలుగు అధికారులకు ఆదేశించారు. అలాగే రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భవనాలు, రోడ్లు వంటి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు పీవో సూచించారు.

పంచాయతీ కేంద్రాల్లో పింఛన్ ఎన్‌రోల్‌మెంట్

వేలి ముద్రలు పడనివారికి ప్రత్యేక అవకాశం

అరకులోయ: వేలిముద్రలు పడక అర్హులైన వారికి పింఛను అందకుండా పోవడంతో ప్రత్యేకంగా ఈ సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టారు. బుధ, గురువారాలు రెండు రోజులు పాటు ప్రతీ గ్రామ పంచాయతీ కేంద్రాల్లో ప్రత్యేకంగా పింఛన్ ఎన్‌రోల్‌మెంట్ పనిని ప్రారంభించారు.

బుధవారం ముఖ్యమంత్రి దత్తత పంచాయతీ కేంద్రం అరకులోయలో పంచాయతీ కార్యదర్శి అచ్చుతరావు ఆధ్వర్యంలో ఈవోపీఆర్డీ మల్లికార్జునరావు పర్యవేక్షణలో వేలిముద్రలు పడని పింఛను లబ్ధిదారులకు ఎన్‌రోల్‌మెంట్‌ను చేపట్టారు. ఇలా ప్రతీ పంచాయతీ కేంద్రంలో ఈ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం చేపడుతున్నట్లు ఈవోపీఆర్డీ తెలిపారు. తొలి రోజు ఆరు పంచాయతీల్లో చేపట్టి గురువారం మరో 8 పంచాయతీల్లో చేపట్టనున్నట్టు తెలిపారు. మండలంలో వేలిముద్రలు పడకుండా, పింఛను పొందని లబ్ధిదారులు వారు నివాస ఉంటున్న గ్రామాలకు సమీపంలో ఉండే గ్రామ పంచాయతీ కేంద్రాలకు వెళ్లి ఎన్‌రోల్‌మెంట్ చేయించుకోవచ్చునన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వేలిముద్రలు పడకుండా పింఛను పొందని వారందరిని ఎన్‌రోల్‌మెంట్ చేయించాలన్నారు.



పెదలబుడు పంచాయతీ కేంద్రంలో ఎన్‌రోల్‌మెంట్ చేస్తున్న సిబ్బంది

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడి సాధ్యం

జి.మాడుగుల: ఆధునిక పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారులు జి.పద్మజ, వసంతకుమారి చెప్పారు. కె.కోడాపల్లి పంచాయతీ బందవీధి, నిట్టామామిడి, జన్నేరు రైతులకు ఆధునిక వ్యవసాయంపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విత్తన దశ నుంచి ప్రత్యేక పద్ధతులు పాటించాలన్నారు.

సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం ప్రయోజనకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు బీవీ.పద్మశోభ, కె.ధనలక్ష్మి, ఏఈవో బాబూజీ పాల్గొన్నారు.

ఇద్దరు ఉపాధ్యాయులకు సత్కారం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచ్ తదితరులు

హుకుంపేట: మలియపుట్టు పంచాయతీ కులుపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీ అయిన ఇద్దరు ఉపాధ్యాయులను.. సర్పంచ్, గ్రామస్థులు బుధవారం ఘనంగా సన్మానించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఆ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన బి.కంఠంనాయుడు, ఆర్.లక్ష్మయ్య ఈ సత్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బి.మత్స్యరాజు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులిద్దరూ విద్యార్థుల భవిష్యత్‌కు అహర్నిశలు కృషి చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు, లకే వెంకటరమణ, గ్రామస్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి. వేదికపై జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీ, జాయింట్ కలెక్టర్ సృజన, జడ్పీ సీఈవో జయప్రకాశ్‌నారాయణ్

కరువు జిల్లాగా ప్రకటించాలి

(1వ పేజీ తరువాయి)

భూముల్లో కూడా వరి నాట్లు పూర్తికాలేదన్నారు. వర్షాలు పడక, నీరు అందుబాటులో లేకపోవడంతో చాలాచోట్ల నారుమడులు ఎండిపోయాయని అన్నారు. విశాఖను కరువు జిల్లాగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయాలని కోరారు. ఇందుకు సభ్యులంతా అంగీకరిస్తే చేతులెత్తాలని చెప్పారు. దీంతో సభ్యులంతా చేతులు పైకెత్తి మద్దతు ప్రకటించడంతో ఛైర్‌పర్సన్ లాలం భవానీ తీర్మానాన్ని తయారు చేయాలని జడ్పీ సీవోవో జయప్రకాశనారాయణ్‌ను ఆదేశించారు. జి.మాడుగుల జడ్పీటీసీ సభ్యుడు ఎస్.ఆదినారాయణ మాట్లాడుతూ, తమ మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు నాసిరకం రాజ్‌మా విత్తనాలను అందజేశారని అన్నారు.

జలసిరి బోర్లు ఏవి?

జిల్లా నీటియాజమాన్య సంస్థ(డ్వామా) ప్రగతిని ఏపీడీ ఆనందరావు వివరిస్తుండగా పలువురు సభ్యులు అడ్డు తగిలారు. ఎన్టీఆర్ జలసిరి పథకం కింద బోర్లు వేయించుకున్న వారికి విద్యుత్ కనెక్షన్లు ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. బోర్లు వేసినా మోటార్లు బిగించలేదని, కనీసం మోటారుకు ఎంత డబ్బు కట్టాలో కూడా చెప్పడం లేదన్నారు. దేవరాపల్లి జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి మాట్లాడుతూ, జలసిరి పథకం కింద తమ మండలంలో ఒక్క బోరు కూడా ఎందుకు వేయలేదని నిలదీశారు. మునగపాక ఎంపీపీ అడారి మంజు మాట్లాడుతూ, బోర్లు వేయలేదని బాధపడాల్సిన పనిలేదని, తమ మండలంలో బోర్లు వేసుకున్న అనేకమంది రైతులు, మోటారు, విద్యుత్ కనెక్షన్‌ల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. నర్సీపట్నం ఎంపీపీ, నాతవరం, మునగపాక జడ్పీటీసీ సభ్యులు కూడా జలసిరి బోర్ల గుర్తించి ప్రస్తావించారు. ఏపీడీ ఆనందరావు సమాధానం ఇస్తూ, నాబార్డు నిధులు రాగానే కొత్త బోర్లు మంజూరు చేస్తామని చెప్పారు. భీమిలి జడ్పీటీసీ సభ్యుడు అప్పారావు మాట్లాడుతూ, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి, ఉపాధి కూలీలకు చెల్లింపులు నిలిపేశారని, కారణం ఏమిటని ప్రశ్నించారు. ఏపీడీ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.29 కోట్లు రావాల్సి వుందని, అందువల్ల చెల్లింపుల్లో కొంత జాప్యం జరిగిందని, వారం రోజుల్లో పంపిణీ చేసే అవకాశం వుందని తెలిపారు.

మంత్రులు, ఎంపీలు డుమ్మా

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప హాజరు కాలేదు. జిల్లాకు చెందిన మంత్రులు గంటా శ్రీనివాసరావు, సీహెచ్ అయ్యన్నపాత్రుడు, విశాఖపట్నం ఎంపీ కంభంపాటి హరిబాబు, అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు కూడా రాలేదు. ఎమ్మెల్యేల్లో పీలా గోవింద సత్యనారాయణ, కిడారి సర్వేశ్వరరావు, ఎమ్మెల్సీలు ఎంవీవీఎస్ మూర్తి, పప్పల చలపతిరావు మాత్రమే హాజరయ్యారు.

ముందుకు సాగని గృహనిర్మాణాలు

ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు బిల్లుల చెల్లింపులు సకాలంలో జరగకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని పలువురు సభ్యులు పేర్కొన్నారు. ఆన్‌లైన్ చెల్లింపుల పేరుతో లబ్ధిదారులను ఇబ్బందులు పెడుతున్న అధికారులు, గత ప్రభుత్వ హయాంలో తెల్లరేషన్ కార్డువున్న ప్రతిఒక్కరికీ ఇల్లు మంజూరు చేసి, ఇళ్లు కట్టకుండానే నిధులు కాజేశారని భీమిలి జడ్పీటీసీ సభ్యుడు అప్పారావు ఆరోపించారు.

జలవనరుల శాఖ పనులు అధ్వానం

జిల్లాలో జలవనరుల శాఖ ప్రగతిని ఎస్ఈ నాగేశ్వరరావు వివరించారు. ఈ సందర్భంగా మునగపాక జడ్పీటీసీ సభ్యుడు దాడి లక్ష్మినారాయణ మాట్లాడుతూ, జలవనరుల శాఖ ఇంజనీర్లు పనులు చేయకుండానే బిల్లులు చేసుకుంటున్నారని, తమ మండలంలో ఇటువంటివి జరిగాయని ఆరోపించారు. జాయింట్ కలెక్టర్ సృజన స్పందిస్తూ, పనులు జరగకుండా నిధులు ఎక్కడ కాజేశారో చెబితే దర్యాప్తు జరిపిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ, రైవాడ జలాశయం రెండు కాలువలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేస్తే నాలుగు నియోజకవర్గాలకు పొలాలకు నీరు అందుతుందని అన్నారు. జీకేవీధి మండలంలో నీరు-చెట్టు పథకం కింద చేసిన పనులకు ఇంతవరకు బిల్లులు చెల్లించలేదని ఆ మండల సభ్యులు చెప్పారు. విద్యాశాఖ ప్రగతిని డీఈవో నాగమణి వివరించారు. చీడికాడ జడ్పీటీసీ సభ్యురాలు పోలుపర్తి సత్యవతి మాట్లాడుతూ, ఖండివరం జడ్పీ హైస్కూల్‌లో వసతి కొరత ఉందని, అదనపు భవనాలు మంజూరు చేయాలని కోరారు. మునగపాక జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, కొమ్మాది సాంఘిక సంక్షేమ శాఖ బాలికల పాఠశాల విద్యార్థులకు ఇంతవరకు పాఠ్యపుస్తకాలు అందలేదన్నారు. కనీస సదుపాయాలు లేకపోవడంతో బాలికలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

డీఎంహెచ్‌వో రమేష్ వైద్య, ఆరోగ్య శాఖ పనితీరు గురించి వివరించారు. అనకాపల్లి ఎమ్మెల్యే గోవింద మాట్లాడుతూ, ఆరోగ్య ఉపకేంద్రాల పనితీరు చాలా అధ్వానంగా ఉందని అన్నారు. సిబ్బందిలో సమయపాలన కోసం బయోమెట్రిక్ హాజరును అమలు చేయాలన్నారు. డీఎంహెచ్‌వో సమాధానం ఇస్తూ, సబ్ సెంటర్లను తనిఖీ చేయించి సమగ్ర నివేదిక అందజేస్తానని బదులిచ్చారు. నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిని 150 పడకలకు విస్తరించి, ఇటీవల ప్రారంభించారని, తనకు ఆహ్వానం ఎందుకు అందలేదని జడ్పీటీసీ సభ్యురాలు చదలవాడ సువర్ణలత ప్రశ్నించారు. జేసీ సృజన సమాధానమిస్తూ, ప్రోటోకాల్ పాటించని వైనంపై విచారణ జరిపించాలని అ సంబంధిత అధికారులను ఆదేశించారు. గొలుగొండ జడ్పీటీసీ సభ్యుడు మాట్లాడుతూ, హోమియో వైద్యశాల ఉన్నప్పటికీ సిబ్బంది లేకపోవడంతో ప్రజలకు వైద్యం అందడంలేదన్నారు. దేవరాపల్లి జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి మాట్లాడుతూ, పీహెచ్‌సీలో మధుమేహ పరీక్షలు నిర్వహించడంలేదన్నారు.

రెవెన్యూలో సిట్ గుబులు

14 మంది తహసీల్దార్లతో సహా మరో 8 మందికి నోటీసులు ● మరికొందరికి త్వరలో జారీ

విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సిట్ విచారణతో రెవెన్యూ ఉద్యోగుల్లో వణుకు మొదలైంది. సిట్ సూచనల మేరకు ఇప్పటికే 22 మంది సిబ్బందికి నోటీసులు ఇచ్చిన కలెక్టర్ త్వరలో మరికొందరికి జారీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. రికార్డుల ట్యాంపరింగ్‌లో రెవెన్యూ సిబ్బంది ప్రమేయం వుంటే నేరుగా సిట్ అధికారులు చర్యలు తీసుకునే అవకాశం వుండదు. క్షేత్రస్థాయి విచారణ అనంతరం కలెక్టర్ ద్వారా నోటీసులు జారీచేసి పూర్తి వివరణ తీసుకోవాల్సి వుంటుంది. ఈ నేపథ్యంలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్‌కు సంబంధించి 337 ఫిర్యాదులు అందగా, 67 ఫిర్యాదులపై సిట్ విచారణ పూర్తిచేసింది. ఈ మేరకు ఆయా వ్యవహారాల్లో భాగస్వాములైన రెవెన్యూ సిబ్బందికి నోటీసులు జారీచేసి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కోరింది. ఈ మేరకు ఆయన స్పందించి కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఇద్దరు డిప్యూటీ తహసీల్దార్లను ఆయా రికార్డుల పరిశీలన, నోటీసుల జారీ వ్యవహారాలు చూసేందుకు నియమించారు. ఇప్పటివరకు సిట్ సూచించిన 67 ఫిర్యాదుల విషయంలో కలెక్టరేట్‌లో 42 రికార్డులను పునఃపరిశీలన చేసి 22 మంది రెవెన్యూ సిబ్బందికి నోటీసులు జారీచేశారు. నోటీసులు అందుకున్నవారిలో ముగ్గురు రిటైర్డ్ తహసీల్దార్లు, 14 మంది తహసీల్దార్లు, ముగ్గురు డిప్యూటీ తహసీల్దార్లు, ఐదుగురు వీఆర్‌వోలు వున్నారు. రెవెన్యూ సిబ్బందితో పాటు వారికి సహకరించిన మరో ఆరుగురు ప్రైవేటు వ్యక్తులపై కేసుల నమోదుకు కలెక్టర్ పోలీసులను ఆదేశించినట్టు తెలిసింది. ఇక మరో ఆరు ఫిర్యాదులపై విచారణకు డిప్యూటీ కలెక్టర్లను కలెక్టర్ నియమించారు. ఈ వారంలో విచారణ పూర్తయితే మరికొందరికి నోటీసులు జారీ అయ్యే అవకాశం వుంది. సిట్ కలెక్టరేట్‌కు బదలాయించిన 67 ఫిర్యాదులకు సంబంధించి పూర్తి విచారణ పూర్తయితే మరికొందరు రెవెన్యూ ఉద్యోగులకు నోటీసులు జారీ అయ్యే అవకాశం వుంది. అంతేకాకుండా పలువురిపై క్రిమినల్ కేసులు కూడా నమోదుకావచ్చు. ఈ విషయాన్ని ముందుగానే గుర్తించిన ఆ శాఖ ఉద్యోగుల సంఘ ప్రతినిధులు ఉద్యోగులపై కేసులు వద్దని, శాఖాపరమైన చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

సింహాద్రి ఎన్టీపీసీ మూడో యూనిట్ షట్‌డౌన్

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీలో 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన మూడో యూనిట్‌ను వార్షిక నిర్వహణ పనుల నిమిత్తం బుధవారం షట్‌డౌన్ చేశారు. సుమారు 40 రోజులపాటు పనులు జరుగుతాయని అధికారులు తెలిపారు. ఇందుకోసం 500 మంది కాంట్రాక్ట్ కార్మికులను పనిలోకి తీసుకున్నారు. అక్టోబర్ మొదటి వారానికల్లా పనులు పూర్తి చేసి ఉత్పత్తిని పునరుద్ధరిస్తామని అధికారులు చెబుతున్నారు. కాగా 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండో యూనిట్‌లో బాయిలర్ ట్యూబ్‌కు రంధ్రాలు పడడంతో బుధవారం సాయంత్రం నుంచి ఉత్పత్తి నిలిచిపోయింది. అధికారులు మరమ్మతు పనులు చేపడుతున్నారు. గురువారం సాయంత్రానికి ఉత్పత్తిని పునరుద్ధరిస్తారు. మిగిలినరెండు యూనిట్లల్లో ఉత్పత్తి పూర్తి స్థాయిలో జరుగుతుంది.

అందరి సహకారంతో మరింత ముందుకు

లాలం భవాని, జడ్పీ ఛైర్‌పర్సన్



జిల్లాలో అన్నిరంగాల్లో ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేస్తున్నాం. రెండు విడతల్లో ఉపాధిహామీ పనుల్లో రాష్ట్రంలోనే అగ్రపథంలో నలిపాం. అందరి సహకారంతో దాదాపు అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, అంగన్‌వాడీలకు, పాఠశాలలకు నూతన భవనాల నిర్మాణం చేపట్టాం. జిల్లాను మరిన్ని రంగాల్లో అగ్రపథంలో నిలింపేందుకు కృషి చేస్తాం. రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ సంక్షేమ పథకాల అమలుకు సహకరించాలి.

సిట్‌కు ఫిర్యాదు చేసినా పట్టదా?

దాడి లక్ష్మీనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు, మునగపాక



మా మండలంలోని మడకపాలెంలో సర్వే నంబర్లు 22, 86లలో 80 ఎకరాలు కబ్జా అయ్యింది. మునగపాకలో ఐదు చెరువులు మాయమయ్యాయి. పూర్తి వివరాలతో సిట్‌కు ఫిర్యాదు చేశాను. కానీ ఇంతవరకు విచారణ జరపలేదు. నా ఫిర్యాదును జేసీ సుమోటోగా స్వీకరించి దర్యాప్తు జరపాలి. మండలంలో రైతు రథం పేరుతో అందించే ట్రాక్టర్ల వివరాలు నాకు చెప్పడం లేదు. దీనిపై దర్యాప్తు జరపాలి.

సుపరిపాలన కోసం పనిచేయాలి

జి.సృజన, జాయింట్ కలెక్టర్



ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా కృషిచేసి సుపరిపాలన అందించేందుకు అందరూ కలిసి పనిచేయాలి. టంగుటూరి ప్రకాశం పంతులు వంటి మహనీయులను స్ఫూర్తిగా చేసుకొని అభివృద్ధికి పాటుపడాలి. సానుకూల చర్చల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. ప్రజా సంక్షేమానికి ప్రజాప్రతినిధులంతా ఐక్యంగా కృషి చేయాలి. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన ప్రతి సమస్యకూ పరిష్కారం చూపేందుకు కృషి చేస్తాం.

వ్యవసాయానికి ఇదేనా ప్రాధాన్యం?

ఎంవీవీఎస్ మూర్తి, ఎమ్మెల్సీ



జిల్లాలో 90 శాతం మంది వ్యవసాయ ఆధారంగా జీవిస్తున్నారు. సాగుపై ఆధారపడినవారికి కనీస ప్రాధాన్యం ఇవ్వకపోవడం దురదృష్టకరం. రైతులకు ఎన్ని ట్రాక్టర్లు అందజేశారు? విత్తనాలు ఎందరికి ఇచ్చారు? అనే విషయాలు కనీసం ప్రజాప్రతినిధులకు కూడా తెలియడం లేదు. కౌలురైతులకు రుణాలు ఇవ్వకపోవడంతో నానా యాతన పడుతున్నారు. ఫసల్ బీమా పథకం కింద ప్రతి రైతుకు బీమా చేయించాల్సిన బాధ్యత వ్యవసాయశాఖపై ఉంది. వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం అమలు జరుపుతున్న పథకాల వివరాలను మండలస్థాయి ప్రజాప్రతినిధులకు అధికారులు అందజేయాలి.

విత్తనాలు సకాలంలో అందజేయాలి

కిడారి సర్వేశ్వరరావు, ఎమ్మెల్యే



ఏజెన్సీలో రైతులకు విత్తనాలు సకాలంలో అందడంలేదు. రాజ్‌మా విత్తనాలకు కనీసం రాయితీ 30 శాతం ఇవ్వాల్సి వుండగా 25 శాతం మాత్రమే ఇస్తున్నారు. విత్తనాల పంపిణీకి టెండర్లు పిలవకుండా మాడుగుల ప్రాంతానికి చెందిన కొంతమంది ప్రైవేటు వ్యక్తుల నుంచి కొనుగోలు చేసి రైతులకు ఇస్తున్నారు. దీనివల్ల విత్తనాల నాణ్యతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

మా అబ్బాయి రేషన్ కార్డు సంగతేంటి?

పప్పల చలపతిరావు, ఎమ్మెల్సీ



ఆరు నెలల కిందట మా అబ్బాయికి రెండు తెల్ల రేషన్ కార్డులు ఇచ్చారు. గత సమావేశంలో దీనిపై ప్రశ్నించినా... ఇంతవరకు సమస్యను పరిష్కరించలేదు. గులాబీ రంగు కార్డు ఇవ్వకపోయినా కనీసం ఒక్క తెల్ల రేషన్ కార్డు అయినా ఇవ్వండి. డీఎస్‌వో ఎప్పుడు కార్డు ఇస్తారో చెప్పాలి. రైవాడ జలాశయం నుంచి నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి.


అడ్డురోడ్డులో జలమయమైన రహదారి


ఎలమంచిలి పట్టణంలో కురుస్తున్న వర్షం

ముంచెత్తిన వర్షం

- జిల్లాలో పలుచోట్ల భారీ వర్షం
- రహదారులు జలమయం
- వ్యవసాయానికి ఉపయోగకరం
- రైతుల హర్షం

వాతవరణ శాఖ ప్రకటించిన విధంగా జిల్లాలో బుధవారం సాయంత్రం అన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. సుమారు గంట నుంచి రెండు గంటలపాటు పడిన వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై వర్షపు నీరు నిలవడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పొలాల్లోకి నీరు చేరడంతో వ్యవసాయ పనులకు రైతులు సిద్ధపడుతున్నారు. చెరకు, వరి పంటలకు ఈ వర్షం అనుకూలం.

ఎలమంచిలి/అనకాపల్లి/చోడవరం/ ఎస్.రాయవరం/ కోటవురట్ల/ గొలుగొండ/నక్కపల్లి


జిల్లాలో బుధవారం సాయంత్రం భారీగా వర్షం కురిసింది. సుమారు గంటన్నరపాటు పడిన వర్షంతో రహదారులు జలమయమయ్యాయి. ఎస్.రాయవరం మండలంలో అడ్డురోడ్డు, తిమ్మాపురంలో రహదారులపై వర్షపు నీరు నిలవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. అడ్డురోడ్డు జంక్షన్‌లో వర్షపు నీరు రోడ్డుపైకి చేరడంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఎస్.రాయవరం, గోకులపాడు, ధర్మవరం, పెనుగొల్లు, తిమ్మాపురం, చినగుమ్ములూరు, పెదగుమ్ములూరు, కొరుప్రోలు, రేవుపోలవరం గ్రామాల్లో వర్షం పడింది. ఎస్.రాయవరంలో 22 మిమీ వర్షపాతం నమోదైంది. నక్కపల్లిలో చిరుజల్లులకే పరిమితమైంది. ఆకాశం మేఘావృతమైనప్పటికీ చిన్న జల్లులు మాత్రమే పడ్డాయి. ఎలమంచిలిలో గంటసేపు వర్షం కురిసింది. ఈ వర్షంతో పొలాల్లోకి నీరు చేరింది. వ్యవసాయ పనులకు ఉపయోగకరంగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. చోడవరం మండలంలో గోవాడ, బుచ్చెయ్యపేట, రావికమతం మండలాల్లో భారీ వర్షం పడింది. రావికమతంలో ఆరు సెంటీ మీటర్లు నమోదైంది. బుచ్చెయ్యపేట మండలంలో మంగళవారం రాత్రి కూడా భారీగానే వర్షం పడింది. తిరిగి సాయంత్రం ఆ మండలంలో భారీ వర్షం కురిసింది. మాడుగుల, చీడికాడ, కె.కోటపాడు మండలాల్లో చిరు జల్లులు మాత్రమే కురిశాయి. గొలుగొండ మండలంలో జోగంపేట, గొలుగొండ, పాతమల్లంపేట, కె.మల్లంపేట, పప్పుశెట్టిపాలెం, అమ్మపేట, పాకలపాడు గ్రామాల్లో రెండు గంటల పాటు వర్షం కురిసింది. మెట్ట పొలాల్లో దమ్ములు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. కోటవురట్లలో మధ్యాహ్నం మూడు గంటలకు భారీ వర్షం కురిసింది. వరి నాట్లు వేసేందుకు వర్షం ఉపయోగకరంగా ఉంటుందని రైతులు అన్నారు. వర్షానికి రహదారులు జలమయమయ్యాయి.అనకాపల్లిలో సుమారు రెండు గంటల పాటు ఏకధాటిగా వర్షం కురియడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఆర్టీసీ కాంప్లెక్స్, మళ్లవీధి, విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి, పార్కు సెంటర్, పూడిమడకరోడ్డు ప్రాంతాలకు వర్షపు నీరు చేరింది. మునగపాక, అచ్యుతాపురం మండలాల్లో కూడా భారీ వర్షం నమోదైంది. కశింకోట మండలంలో భారీ వర్షానికి పిడుగులు తోడయ్యాయి. చెరకు పంటకు ఈ వర్షం ఎంతో మేలు చేస్తుందని రైతులు అంటున్నారు.


కోటవురట్ల గ్రామంలో నిలిచిన వర్షపు నీరు


గొలుగొండలో రోడ్డుపై వర్షపు నీరు

ఎస్ఎంఎస్ ద్వారా ప్రజలను అప్రమత్తం చేసిన

విపత్తుల నిర్వహణ సంస్థ



సెల్‌లకు వచ్చిన ఎస్‌ఎంఎస్

నర్సీపట్నం: 'రాగల కొద్ది నిమిషాలలో మీ గ్రామ పరిధిలో / పరిసర ప్రాంతంలో పిడుగులు పడే అవకాశం ఉంది. సురక్షితమైన భవనాలలో ఆశ్రయం పొందండి' అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎం) ఎస్ఎంఎస్‌ల ద్వారా ప్రజలను అప్రమత్తం చేసింది. దీంతో ప్రజలు కూడా సురక్షిత ప్రాంతాలకు చేరుకుంటున్నారు. ప్రభుత్వ పరిపాలనా విభాగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి తీసుకుంటున్న విప్లవాత్మక మార్పులలో కీలకమైన ముందస్తు హెచ్చరికల వల్ల ఎందరో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏ ప్రాంతంలోనైనా వాతావరణం మారి ఈదురు గాలులు ప్రారంభం కావడానికి కొద్ది నిమిషాల ముందే సెల్‌ఫోన్‌లకు ముందస్తు హెచ్చరికలు వస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పంటపొలాలు, సాగునీటి కాలువలు, పశువుల పాకలు వద్ద ఉండే రైతు కుటుంబాలు, వ్యవసాయ కూలీలకు ఇటువంటి ముందస్తు హెచ్చరికలు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెట్టుపల్లికి చెందిన ఆదర్శరైతు బంటు రాఘవేంద్రరావు అన్నారు. రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్ తదితర అధికారులకు కూడా ముందస్తు హెచ్చరికలు వస్తుండడంతో ఆయా శాఖల అధికారులు సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. ఎక్కడైతే పిడుగులు పడే అవకాశం ఉందో, ఆయా ప్రాంతాల గ్రామ రెవెన్యూ అధికారులు, రెవెన్యూ సహాయకుల ద్వారా ప్రజలను దండోరా ద్వారా అప్రమత్తం చేస్తున్నామని నర్సీపట్నం మండల రెవెన్యూ అధికారి వి.వి.రమణ అన్నారు. నర్సీపట్నం పరిసర ప్రాంతాల ప్రజల సెల్‌ఫోన్‌లకు బుధవారం సాయంత్రం 3.50 నిమిషాలకు ముందస్తు హెచ్చరికలు వచ్చాయి. రాగల 40 నిమిషాల్లో పిడుగుపడే అవకాశం ఉందని హెచ్చరించడంతో సరిగ్గా సాయంత్రం నాలుగున్నర గంటలకు రొలుగుంట, చెట్టుపల్లి, పెదబొడ్డేపల్లి, నర్సీపట్నం పరిసర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. పిడుగులు కూడా పడ్డాయి.

అనకాపల్లిలో డయాలసిస్ కేంద్రం

ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ

అనకాపల్లిటౌన్: అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి డయాలసిస్ కేంద్రాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. ఏప్రిల్‌లో ఎన్టీఆర్ వైద్యాలయంలోని 150 పడకల ఎంసీహెచ్ వార్డు ప్రారంభానికి వచ్చిన సీఎం చంద్రబాబునాయుడు కేంద్రం మంజూరుకు హామీ ఇచ్చారన్నారు. ఆ హామీ మేరకు డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు సంబంధించి జీవోను ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. రెండు నెలల వ్యవధిలో ఈ కేంద్రం నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, మిషనరీ అందుబాటులోకి వస్తుందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం టెండర్లు కూడా పిలుస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని పది ఆస్పత్రులకు డయాలసిస్ కేంద్రాలు మంజూరయ్యాయని, వీటిలో అనకాపల్లి ఒకటి అని చెప్పారు. త్వరలోనే వైద్యాలయంలో పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని మంత్రి కామినేని శ్రీనివాసరావు హామీ ఇచ్చినట్టు చెప్పారు.

మన్యం ఆశ్రమాల్లో డిజిటల్ బోధన

... మొదటి పేజీ తరువాయి

అంటే ఏమిటో కూడా నిన్నమొన్నటి వరకు తెలియని గిరిజన బాలల చేతుల్లో ఇప్పుడు ల్యాప్‌టాప్‌లు కనిపిస్తున్నాయి. తొలివిడతగా ఈ ఏడాది మన్యంలో 22 పాఠశాలల్లో డిజిటల్ విద్యా బోధనను అమలు చేస్తుండగా, మిగిలిన పాఠశాలల్లో కూడా దశవారీగా అమలు చేస్తారు.

పాఠశాలకు వెళితే ఉపాధ్యాయుడు లేని పరిస్థితి నుంచి... గిరిజన విద్యార్థులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానమైన డిజిటల్ రూపంలో బోధన స్థాయికి మన్యంలో విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందింది. కంప్యూటర్ అంటే తెలియని గిరిజన విద్యార్థుల చేతుల్లో ఇప్పుడు ల్యాప్‌టాప్‌లు కనిపిస్తున్నాయి. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో సైతం కార్పొరేట్ తరహాలో విద్యాబోధన జరగాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమాల్లో డిజిటల్ తరగతుల నిర్వహణపై దృష్టిసారించింది. తొలి విడతగా ప్రతి మండలంలో రెండు చొప్పున మొత్తం 22 ఆశ్రమ పాఠశాలల్లో డిజిటల్ తరగతులను ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభించారు. ఒక్కో ఆశ్రమ పాఠశాలకు 42 చొప్పున ల్యాప్‌టాప్‌లను, ఎల్‌సీడీ ప్రొజెక్టర్‌ను సరఫరా చేశారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో డిజిటల్ తరగతుల నిర్వహణకు ప్రతి పాఠశాలకు ఒక ఫ్యాకల్టీని నియమించారు. 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కంప్యూటర్ పరిజ్ఞానంపై బోధన చేస్తున్నారు. సుమారు రెండు నెలల క్రితం ప్రారంభమైన డిజిటల్ విద్యాబోధన విద్యార్థులను ఎంతో ఆకట్టుకుంటున్నది. విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం, సమాచార సాంకేతిక వ్యవస్థపై అవగాహన కల్పిస్తున్నారు. తొలుతగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని నేర్పించి, రానున్న రోజుల్లో పాఠాల బోధన సైతం పూర్తిగా కంప్యూటర్ ఆధారంగా ఎల్‌సీడీ ప్రొజెక్టర్ ద్వారా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.


స్క్రీన్‌పై బోధిస్తున్న దృశ్యం

విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానికి ఎంతో ఉపయోగం



గిరిజన విద్యార్థులకు సాంకేతికపరమైన అవసరాలకు ఉపయోగపడేలా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించేందుకు డిజిటల్ తరగతులు ఎంతో ఉపయోగపడతాయి. తొలి విడత మండలానికి రెండు చొప్పున 22 ఆశ్రమ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు చర్యలు చేపట్టింది. రానున్న రోజుల్లో ప్రతి గిరిజన విద్యార్థి కంప్యూటర్‌ను సులువుగా వినియోగించేందుకు ఈ ప్రయత్నం చాలా ఉపయోగపడుతుంది. **జి.విజయకుమార్, డీడీ, గిరిజన సంక్షేమ**

విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం



గిరిజన విద్యార్థులకు ఇప్పటి వరకు కంప్యూటర్‌పై ఎటువంటి అవగాహన లేదు. తాజా ప్రారంభించిన డిజిటల్ తరగతుల వల్ల వారిలో కంప్యూటర్ పరిజ్ఞానం పెరుగుతుంది. తొలుత ల్యాప్‌టాప్‌ను తాకేందుకే విద్యార్థులు భయం పడేవారు. క్రమంగా దానిపై వారికి అవగాహన కల్పించడంతో స్వయంగా ల్యాప్‌టాప్‌ను వినియోగించుకుంటున్నారు. ప్రస్తుతం బేసిక్స్ నేర్పిస్తున్నాం. తరువాత ల్యాప్‌టాప్‌ను ఏ విధంగా వినియోగించుకోవాలో బోధిస్తాం. **పి.భార్గవనారాయణ, ఫ్యాకల్టీ, తలారిసింగి ఆశ్రమ పాఠశాల**

చాలా ఆనందంగా వుంది



ఇన్నాళ్లు కంప్యూటర్ గురించి వినడమే తప్ప ఎన్నడూ పట్టుకోలేదు. ఇప్పుడు వినియోగిస్తుండడం ఎంతో ఆనందంగా ఉంది. ఏడాదిలో కంప్యూటర్ వినియోగం గురించి పూర్తిగా తెలుసుకుంటాం. ఫ్యాకల్టీ వివరంగా బోధిస్తున్నారు. పదో తరగతిలోకి వెళ్లే నాటికి కంప్యూటర్‌పై పూర్తి అవగాహన ఏర్పరచుకుంటాను.

కేఎల్ఎన్‌స్వామి, తలారిసింగి ఆశ్రమ పాఠశాల

కృషి



మల్చింగ్‌తో.. బహుళ ప్రయోజనాలు



పొలంలో మల్చింగ్ షీట్లు వేస్తున్న రైతులు

నీరు ఆదా, కలుపు బెడదకు చెక్

- నాణ్యమైన అధిక పంట దిగుబడులకు దోహదం
- పూలు, పండ్లు, కూరగాయ పంటలకు ఉపయుక్తం
- రాయితీ సదుపాయం కల్పిస్తున్న ఉద్యానవన శాఖ

రోలుగుంట, ఆగస్టు 23:

వ్యసాయ, ఉద్యానవన పంటల సాగు, దిగుబడులను గణనీయంగా పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక యంత్రాలు, పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం విని యోగాన్ని ప్రోత్సహిస్తున్నది. విత్తనాలు, బిందు/తుంపర సేద్యం పరికరాలు, పందిరి సామగ్రి, కూరగాయ రవాణా కోసం క్రేట్లు, ప్లాస్టిక్ షీట్లు, ఇంకా ఎన్నో రకాల పరికరాలను రాయితీపై అందజేస్తున్నది. అదే విధంగా కొత్తగా మల్చింగ్ షీట్లను కూడా ఇస్తున్నది. చిన్న, సన్నకారు రైతులకు ఇది అనువుగా వుంటుంది. చిన్న కమతాలలో అమలు చేయవచ్చు. కలుపు నివారణ, సాగునీరు ఆదా, ఎరువులు, కూలీల ఖర్చు తగ్గడంతోపాటు నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చని ఉద్యానవన శాఖ నర్సీపట్నం అధికారి ఆడారి లావణ్య చెప్పారు. పంటల సాగులో మల్చింగ్ షీట్ల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఆమె తెలిపిన సమాచారం...



మల్చింగ్ విధానంలో నాటిన మిరప మొక్కలు

కూరగాయలు, పండ్లు, పూలతోటలకు మల్చింగ్ విధానం చాలా అనుకూలంగా ఉంటుంది. నరీపట్నం డివిజన్‌లోని నాతవరం, నర్సీపట్నం, రావికమతం, కోటవురట్ల మండలాల్లో కొంతమంది రైతులు గత ఏడాది పుచ్చ, బొప్పాయి, బంతి, టొమేటో, మిర్చి వంటి పంటల సాగులో మల్చింగ్ షీట్లను వినియోగించి, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించారు. ఈ ఏడాది రోలుగుంట, నాతవరం మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో మల్చింగ్ విధానంలో పంటలను సాగు చేస్తున్నారు.

మల్చింగ్ విధానం, ప్రయోజనాలు

మల్చింగ్ షీట్ల వాడకం వల్ల రైతులకు ఎన్నో ప్రయోజనాలు వున్నాయి. మొక్క చుట్టూ వేళ్ల భాగాన్ని ప్లాస్టిక్ షీట్‌తో కప్పిఉంచడాన్ని మల్చింగ్ అంటారు. దీనిని ఎల్‌ఎల్‌డీపీఈ అనే ప్లాస్టిక్ ముడిపదార్థంతో తయారు చేస్తారు. పంట రకాన్నిబట్టి పొలంలో 20 నుంచి 75 శాతం వరకు నేలను కప్పివేస్తుంది. దీనివల్ల కలుపు నియంత్రణ అవుతుంది. మొక్క చుట్టూ వుండే తేమ ఎక్కువ రోజులు ఆరకుండా వుంటుంది. దీనివల్ల 40 శాతం వరకు నీరు ఆదా అవుతుంది. మల్చింగ్ షీట్లను వినియోగించే పంటలకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ఏర్పాటు ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. వర్షపు నీటి ప్రవాహం వల్ల భూమి కోతకు గురికాకుండా నివారిస్తుంది. పైరుకు వేసిన ఎరువులు నేరుగా మొక్కలకే చేరతాయి. ఈ విధానం ఆరు తడి పంటలకు బాగా అనుకూలంగా వుంటుంది. మల్చింగ్ షీట్లు అతినీలోహిత పరారుణ కిరణాలను తట్టుకునే విధంగా రసాయన శుద్ధి చేయడం వల్ల మూడేళ్ల వరకు మన్నిక ఉంటుంది. మల్చింగ్ షీట్ల వల్ల కలుపు మొక్కల బెడద వుండదు. తద్వారా పైరుకు హాని చేసే క్రిమికీటకాలు వృద్ధి చెందవు. నీరు, ఎరువులు ఆదాకావడం, కలుపు పుట్టకపోవడం, తెగుళ్ల సమస్య తగ్గడంతోపాటు నాణ్యమైన అధిక దిగుబడులు సాధించే అవకాశం వుండడంతో మల్చింగ్ షీట్ వినియోగానికి రైతులు ముందుకు వస్తున్నారు.



మల్చింగ్ విధానంలో బొప్పాయి సాగు

మల్చింగ్ ఎలా చేయాలంటే...

మొక్కలకు ఇరువైపులా (కూరగాయలు) లేకపోతే చుట్టూతా (పూలు, పండ్ల మొక్కలు) 5-10 సెం.మీ. లోతు గాడి చేయాలి. మల్చి షీటును కావల్సిన సైజులో కత్తిరించుకోవాలి. ఈ షీటును ప్రతి వరుస మీద యాంకరింగ్ చేయాలి. రంధ్రాల గుండా ఒక్కొక్క విత్తనం వేసి మట్టితో కప్పాలి, ఆ తర్వాత నీరు పెట్టాలి. మల్చింగ్ షీటును రాత్రి సమయాల్లో మాత్రమే వేయాలి. చిన్న, సన్నకారు రైతులు కూడా వీటిని వేసుకోచ్చు. టొమేటో, వంగ, బీర, పొట్ల, దొండ, ఆనప వంటి కూరగాయ పంటలతోపాటు పూలు, పండ్ల తోటల సాగులో మల్చింగ్ షీట్లను వినియోగించవచ్చు. షీటు మందం, నాణ్యతను బట్టి కిలోకు రూ.160 నుంచి రూ.185 వరకు వుంది. ఒక కిలోకు 40 నుంచి 50 చదరపు మీటర్ల షీటు వుంటుంది. మల్చింగ్ షీటు, పొలంలో పరచడానికి కూలీల ఖర్చు కలుపుకుంటే ఎకరాకు రూ.8 నుంచి రూ.10 వేల వరకు అవుతుంది..

ఏ పంటలు సాగు చేసుకోవచ్చు

మల్చింగ్ విధానంలో మామిడి • బొప్పాయి • పుచ్చ • అరటి • సపోటా • దానిమ్మ • మల్బరీ • జామ • సీతాఫలం • పత్తి • పసుపు • బంగాళదుంప • మిరప • పైనాపిల్ • టమాటా • వంగ • క్యాబేజీ తదితర పంటలను పండించుకోవచ్చు.

70 నుంచి 100 శాతం వరకు రాయితీ

చిన్న, సన్నకారు రైతులకు 90 వరకు శాతం రాయితీపై ఉద్యానవన శాఖ మల్చింగ్ షీట్లు అందజేస్తున్నది. గరిష్ఠంగా రూ.లక్ష వరకు రాయితీ పొందవచ్చు. ఐదు ఎకరాలకు మించకుండా మల్చింగ్ సేద్యానికి దరఖాస్తు చేసుకోవచ్చు. మధ్యతరహా రైతులు 10 ఎకరాల వరకు 70 శాతం రాయితీ పొందవచ్చు. కానీ రాయితీ సొమ్ము రూ.లక్షకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీ రైతులకు శతశాతం రాయితీ వుంది. గరిష్ఠంగా రూ.లక్ష వరకు పొందవచ్చు. మల్చింగ్ షీట్లు వేయాలనుకున్న పొలంలో తప్పనిసరిగా బోరు, మోటారు, విద్యుత్ సదుపాయం ఉండాలి. రైతులు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆధార్‌కార్డు, ఓటరు కార్డు, బ్యాంకు ఖాతా పాసుబుక్, వీఆర్వో ధ్రువీకరించిన సర్వే నంబర్ల అడంగల్ పత్రంతో ఉద్యానవన శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి.



మల్చింగ్ విధానంలో మిర్చి పంట సాగు

మల్చింగ్‌తో ఎన్నో ఉపయోగాలు



ప్రభుత్వం మల్చింగ్ షీట్లను రాయితీపై అందిస్తున్నది. కూరగాయలు, పండ్లు, పూల తోటల సాగుకు మల్చింగ్ విధానం ఎంతో అనుకూలం. తక్కువ ఖర్చుతలో నాణ్యమైన, అధిక దిగుబడులు పొందవచ్చు. వీటితోపాటు విత్తనాల కొనుగోలుకు కూడా రాయితీ ఇస్తున్నాం. నర్సీపట్నం డివిజన్‌లో గురందొర పాలెం, వజ్రగడ, బంగారయ్యపేట గ్రామాల్లో మల్చింగ్ విధానంలో పంటలను సాగున రైతులు ఎక్కువ ఆదాయాన్ని పొందారు. ఈ ఏడాది రోలుగుంట, రావికమం మండలాలకు విస్తరిస్తున్నాం.

- ఆడారి లావణ్య,
ఉద్యానవన శాఖ అధికారి, నర్సీపట్నం



టొమేటో....

రాజ్‌మా సాగుకు మన్యం సిద్ధం



చింతపల్లి రెడ్ రకం

ఏజెన్సీలో ఏటా 25 ఎకరాల్లో సాగు

- సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకు విత్తుకోవచ్చు
- చింతపల్లి రెడ్, వైట్ రకాలు అనుకూలం
- ఎకరాకు నాలుగు నుంచి ఆరు క్వింటాళ్ల దిగుబడి

అనకాపల్లి అగ్రికల్చర్:

ఏజెన్సీ ప్రాంతంలో రాజ్‌మా పంటను వర్షాధారంగా సాగు చేస్తుంటారు. చల్లని వాతావరణంగల ప్రాంతాల్లో సెప్టెంబర్ నుంచి నవంబరు వరకు విత్తుకోవచ్చు. మన్యంలో ఏటా సుమారు 25 వేల ఎకరాల్లో ఈ పంటను వేస్తుంటారు. దీనిలో సుమారు 15 వేల ఎకరాలు చింతపల్లి, జీకే వీధి మండలాల్లోనే సాగు చేస్తుంటారు. రాజ్‌మా సాగు పద్ధతుల గురించి జిల్లా రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి నాయక్ తెలిపిన వివరాలు.



రాజ్‌మా మొక్కలు (ఫైల్ ఫొటో)


నేలలు : ఇసుకతో కూడిన గరప నేలలు, బరువైన నేలలు సారవంతమైన గరప నేలలు అనువైనవి.

రకాలు : చింతపల్లి రెడ్, చింతపల్లి వైట్ రకాలు. పంట కాలపరిమితి 90 రోజులు. కంటెండర్, బౌంటీఫుల్, ఆర్కకోమల్ ప్రీమియర్ అనేవి ఇందులో రకాలు. ఎకరాకు 25-30 కిలో విత్తనం అవసరం.

విత్తే పద్ధతి : నేలను బాగా దున్నుకోవాలి. 30-45 సెం.మీ. ఎడంతో బోదెలు చేసి వాటిపై 25-30 సెం.మీ. దూరంలో విత్తనాలు నాటుకోవాలి. విత్తినప్పుడు భూమిలో చాలినంత తేమ ఉండేలా చూసుకోవాలి. చదరపు మీటరుకు 10 లేదా 12 మొక్కలు వుంటే మంచి దిగుబడి వస్తుంది.

ఎరువులు : ఎకరాకు నాలుగు టన్నుల పశువుల ఎరువు, 2.5 టన్నుల నాడెప్ కంపోస్టు లేదా 200 కేజీల ఘన జీవామృతం వేసి బాగా కలియదున్నాలి. నెలకు రెండుసార్లు ద్రవజీవామృతం పిచికారీ చేయాలి. విత్తనాలు నాటడానికి వారం రోజుల ముందు ఎకరాకు 17 కిలోల యూరియా, 125 కేజీల సూపర్ ఫాస్ఫేట్, 30 కేజీల పొటాష్ ఆఖరి దుక్కిలో వేసుకోవాలి.

విత్తనశుద్ధి : బీజామృతంతో విత్తనశుద్ధి చేసుకోవాలి. తరువాత కేజీ విత్తనానికి ఎనిమిది గ్రాముల చొప్పున ట్రైకోడెర్మావిరిడీ శిలీంధ్ర బూజుతో విత్తనశుద్ధి చేసుకుంటే ఆకుముచ్చ తెగులు, వేరుకుళ్లు, కాండం కుళ్లు తెగుళ్లను నివారించవచ్చు. తరువాత రైజోబియం కల్చర్‌తో శుద్ధి చేసుకుని విత్తుకోవాలి. దీనివల్ల వాతావరణంలోని నత్రజని మొక్కలకు లభ్యమయ్యే అవకాశం ఉంటుంది.



చింతపల్లి వైట్ రకం

అంతరకృషి : ఒకటి రెండుసార్లు గొప్పు తవ్వి కలుపు మొక్కలు లేకుండా చేయాలి.

నీటి యాజమాన్యం: పూత దశకు ముందు ఒకసారి నీరు పెడితే పూత బాగా వస్తుంది. కాయ ఏర్పడిన తరువాత మరోసారి నీరు పెట్టాలి. పుష్పించేటప్పుడు, కాయ ఏర్పడేటప్పుడు నేలలో తేమ ఉండేలా చూసుకోవాలి.

సస్యరక్షణ : రసం పీల్చు పురుగులైన పేనుబంక, నల్లి, తెల్లదోమ ఆశిస్తాయి. కాయ తొలుచు పురుగులు కూడా ఆశిస్తాయి. కాయ తొలుచు పురుగు నివారణకు నీమాస్త్రం, అగ్ని అస్త్రం పిచికారీ చేసుకోవాలి. లీటరు నీటికి ఐదు మి.లీ. ఫాస్ఫామిడాన్ లేదా ఒక మి.లీ. డైమిథోయేట్ కలిపి, విత్తిన రెండు వారాల తరువాత పంటపై చల్లాలి. వెర్రి తెగులు, పక్షి కన్ను తెగులు, ఆకుమచ్చ తెగులు ఆశించి పైరుకు నష్టం చేస్తాయి. వీటి నివారణకు పుల్లటి మజ్జిగ, శొంఠిపాల కషాయం పిచికారీ చేసుకోవాలి. కాపర్ ఆక్సిక్లోరైడ్ 30 గ్రాముల మందును పది లీటర్ల నీటిలో కలిపి విత్తిన ఏడు వారాల తరువాత పంటపై చల్లాలి. కార్బండిజమ్ మందును లీటరు నీటికి ఒక గ్రాము చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

కాయకోత, నిల్వ : కాయ ముదురు ఎరుపు రంగులో వచ్చిన తరువాత, మొక్కతో సహా పీకివేయాలి. కాయలు ఎండిన తరువాత, గింజలను వేరు చేసుకోవాలి. తొమ్మిది శాతం తేమ వచ్చే వరకూ రెండు, మూడు రోజులపాటు ఎండబెట్టాలి. ఎకరాకు నాలుగు నుంచి ఆరు క్వింటాళ్లు వస్తుంది.



కోతకు వచ్చిన రాజ్‌మా కాయలు (ఫైల్ ఫొటో)

చెరకు జడ చుట్టుకు వేళాయె!



రావికమతం:

చెరకు సాగులో విత్తనం ఎంపిక, ఎరువులు, తెగుళ్ల నివారణ ఎంత ముఖ్యమో, సమయానికి జడ చుట్టు(తాడేత) వేయడం కూడా అంతే ముఖ్యం. మిగిలిన సీజన్‌లో కంటే వర్షాకాలంలో చెరకు తోటలు వేగంగా, ఏపుగా పెరుగుతాయి. వచ్చే నెల నుంచి డిసెంబర్ వరకు తుఫాన్ల సీజన్ ముఖ్యంగా అక్టోబర్, నవంబర్ నెలల్లో వాయుగుండాలు ఏర్పడడం, తుఫాన్లు సంభవించడం సర్వసాధారణం. ఏపుగా పెరిగిన చెరకు తోటలు కొద్దిపాటి గాలులకే ఒరిగిపోయే అవకాశం వుంది. దీనివల్ల చెరకు గడలకు గాలి, వెలుతురు సరిగా తగలకపోవడం, పంట దిగుబడి తగ్గిపోవడం జరుగుతుంది. దీనిని నివారించడానికి ఎప్పటికప్పుడు జట్టు వేసుకోవాలని చెరకు పరిశోధన శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

చెరకు తోటలకు చోపు చుట్టు, నంకేలు వేయడం కన్న జడ చుట్టు మేలు. జడలు చుట్టుకైతే ఎకరాకు 12మంది కూలీలు సరిపోతారు. అదే నంకెలకైతే 18 నుంచి 20 మంది కూలీలు అవసరం. చెరకు జడలు వేయడంవల్ల గాలి, వెలుతురు బాగా తగిలి, గడలు ఆరోగ్యంగా ఎదుగుతాయి. గాలులకు తోటలు నేలవాలకుండా వుంటాయి. చెరకులో రసనాణ్యత వృద్ధి చెందుతుంది. దిగుబడి కూడా పెరుగుతుంది. జడచుట్టు వేసినప్పటికీ భారీ ఈదురు గాలులు వీస్తే తోట పడిపోయే అవకాశం వున్నప్పటికీ, మొత్తం ఒకేవాటంగా పడుతుంది. నంకెలు చుట్టిన తోటల్లో(ఐదు, ఆరు మొక్కలు కలిపి ఒకే పొంతగా చుట్టడం) ఎదుగుదల తగ్గుతుంది. కొద్దిపాటి గాలి వీచినా పక్కకు ఒరుగుతుంది. రసనాణ్యత, దిగుబడి తగ్గుతాయి. అందువల్ల చెరకు తోటల్లో జడ చుట్టు వేసుకోవడం మంచిది. చెరకు నరికేటప్పుడు కూడా పని సులువు అవుతుంది. ఆరు జంట్ల విధానంలో చెరకు నాటుకుంటే, జడ చుట్టుకు అనువుగా వుంటుంది.

జడ చుట్టిన తోటల్లో కలుపు నివారణ కూడా చాలా సులువు. మొదటి, రెండో దఫా చుట్టుకి చెరకు మొదలు వద్ద నుంచి రెండు ఆకులు కలిపి జడలుగా(తాడేత) వేసుకోవాలి. మూడో చుట్టుకి, నాలుగో చుట్టుకి రెండు దిమ్మలపై ఉన్న రెండు ఆకులను కలిపి ఒకే జడగా వేసుకుంటే ఎలాంటి గాలికైనా ఒరగకుండా వుంటుంది. మొత్తం నాలుగు దఫాలు జడలు వేసుకుంటే మంచిదని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

గాలులకు తోటలు పండిపోకుండా రక్షణ

- చెరకు గడలకు గాలి, వెలుతురు బాగా సోకే అవకాశం
- రసనాణ్యత పెరుగుదలకు దోహదం



రైతులకు మరింత సహకారం

- 700 కౌలు రైతుల గ్రూపులకు రుణాలు
- జిల్లాలో ఆరుచోట్ల ఏటీఎం సేవలు ప్రారంభం
- డీసీసీబీ ఛైర్మన్ సుకుమార వర్మ



ఏటీఎంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, పక్కన వర్మ

చోడవరం: జిల్లాలో రైతాంగానికి మరింత సహకారం అందించేలా డీసీసీబీ సేవలు అభివృద్ధి చేస్తున్నామని ఛైర్మన్ పి.సుకుమారవర్మ తెలిపారు. చోడవరం బ్రాంచి వద్ద ఏర్పాటు చేసిన ఏటీఎంను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. చోడవరంతోపాటు ఆరుచోట్ల ఏటీఎం సేవలు ప్రారంభించామని, దశల వారీగా 28 బ్రాంచిల పరిధిలో ప్రారంభించనున్నామని తెలిపారు. రైతులకు ఇప్పటికే రూపే కార్డులు పంపిణీ చేశామన్నారు. డీసీసీబీ ఆన్‌లైన్ సౌకర్యం ఏర్పాటు చేయడంతోపాటు, అన్ని బ్యాంకులకు సొంత భవనాలు ఏర్పాటు చేసుకునే పనిలో ఉన్నామన్నారు. పాడేరు, ఎలమంచిలిలో బ్యాంకులకు సొంత భవనాలు సమకూర్చామని, త్వరలోనే కోటవురట్ల, రావికమతంలో కూడా సొంత భవనాలు నిర్మించనున్నట్టు తెలిపారు. 2013లో ఛైర్మన్‌గా తాను బాధ్యతలు చేపట్టేనాటికి రూ.580 కోట్ల ఉన్న బ్యాంకు టర్నోవర్‌ను ఈ నాలుగేళ్లలో వెయ్యి కోట్లకు పెంచామన్నారు. రాష్ట్రంలో ఏ కేటగిరీలో ఉన్న మూడు బ్యాంకులలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఒకటి కావడం ఆనందంగా ఉందన్నారు. రుణాల రికవరీలో ముందంజలో ఉన్నామని తెలిపారు. జిల్లాలో రుణాలు కోరే ప్రతి రైతుకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మూడు ఎకరాలు ఉన్న రైతులకు రూ.పది లక్షల వరకు రుణం ఇస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో ఏడు వందల కౌలు రైతు గ్రూపులకు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గ్రూపునకు రూ. 50 వేల నుంచి లక్ష వరకూ రుణం ఇస్తున్నట్టు తెలిపారు. చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు మాట్లాడుతూ బ్యాంకు స్వార్థపరుల చేతిల్లోకి వెళ్లకుండా నాడు పార్టీలకతీతంగా సుకుమార వర్మకు మద్దతు ఇచ్చామని అన్నారు. వర్మ హయాంలో బ్యాంకు ఎంతో అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. సమావేశంలో డీసీసీబీ సీఈఓ వర్మ, గోవాడ షుగర్స్ ఛైర్మన్ మల్లునాయుడు, మాజీ ఎంపీపీ పెదబాబు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.





మానసిక వికలాంగుడ్ని ప్రశ్నిస్తున్న జగ్గన్నపేట రైతులు, పక్కన చిత్రంలో చెట్టుకు కట్టేసిన వ్యక్తి

దొంగ అనుకుని..

మానసిక వికలాంగుడికి దేహశుద్ధి

- జగ్గన్నపేటలో రైతుల తొందరపాటు
- పోలీసుల జోక్యంతో జరిగిన పొరపాటు గ్రహించిన స్థానికులు

అచ్యుతాపురంరూరల్ : మండలంలోని జగ్గన్నపేట గ్రామానికి చెందిన రైతులు దొంగ అనుకుని ఓ మానసిక వికలాంగుడికి దేహశుద్ధి చేశారు. బుధవారం ఉదయాన్నే పొలం పనులకు వెళ్లిన రైతులకు అక్కడి వరి గడ్డి కుప్పలో ఏదో జంతువు ఉన్న అలికిడి వచ్చింది.గడ్డి కుప్ప కదులుతుండడంతో అది కచ్చితంగా అడవి పంది అని భావించి వలలను సిద్ధం చేశారు. కర్రలతో, గునపాలతో చుట్టుముట్టారు. కానీ తీరా చూస్తే గడ్డివాములో నుంచి ఒక మనిషి బయటకు రావడంతో దొంగగా అనుమానించారు.ఆయన మాటల్లో మరో ఇద్దరు ఉన్నారని, వారు వస్తారని చెప్పడంతో దొంగల ముఠాగా పరిగణించి చెట్టుకు కట్టేసి దేహశుద్ధి చేశారు. అంతేకాదు విషయాన్ని పోలీసులకు తెలిపారు. సెల్‌ఫోన్‌లో ఆయన ఫొటో తీసి వాట్సాప్‌లో వారికి పంపించారు.దాన్ని చూసిన పోలీసులు తనో మానసిక వికలాంగుడని, రెండు రోజుల క్రితం మండల కేంద్రంలో కనిపించడంతో స్టేషన్‌కు పిలిపించి విచారణ చేపట్టామన్నారు. కంగారులో దొంగగా అనుమానించి ఆయనకు దేహశుద్ధి చేయడంతో రైతులు విచారం వ్యక్తం చేశారు.



చనిపోయిన కోళ్లను చూపిస్తున్న ప్రియ తల్లిదండ్రులు



మృతి చెందిన చిన్నారి మోదప్రియ

అయ్యో 'పాప'ం..!

- హుకుంపేటలో దారుణం
- పంటలకు వినియోగించే డీఏపీ తిన్న ఇద్దరు చిన్నారులు
- చికిత్స పొందుతూ ఒకరి మృతి
- మరొకరి పరిస్థితి విషమం
- తమ నివాసంలో ఎరువు లేదంటున్న తల్లిదండ్రులు
- చిన్నారుల మృతిపై అనుమానం

హుకుంపేట : మండలంలోని పాతపేట పంచాయతీలో దారుణం జరిగింది. రైతులు పంటలకు వినియోగించే డీఏపీ ఎరువు తిన్న ఇద్దరు చిన్నారుల్లో ఒకరు మృతి చెందగా..మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు..పాతకోట పంచాయతీ పరిధిలోని పి.చింతలవీధి గ్రామానికి బెట్కెరి భీమన్న, భాస్కరరావు అన్నదమ్ములు. భీమన్న, సారధి దంపతుల కుమార్తె మోదప్రియ (3). భాస్కరరావు, పుణ్యవతి దంపతుల కుమార్తె సాయి మోదపల్లి (4). ఇద్దరికీ ఒక్కొక్కరే సంతానం. మంగళవారం ఉదయం వారు వ్యవసాయ పనులకు వెళ్లిపోయారు. ఆ సమయంలో ఇంటి ఆవరణలో ఆడుకుంటున్న చిన్నారులు అక్కడ పంట ఎరువుకని ఉంచిన డీఏపీ తిన్నారు. దీంతో తీవ్ర అవస్థతకు గురయ్యారు. వెంటనే పక్కనున్న నివాసితులు విషయాన్ని గమనించి, తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. వారు తక్షణమే పిల్లలను పాడేరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మోదప్రియ మృతి చెందింది. మరో చిన్నారి సాయిమోదపల్లి మృత్యువుతో పోరాటం చేస్తోంది. ఒకే కుటుంబానికి చెందిన ఓ చిన్నారి మృతి చెందడం, మరో చిన్నారి పరిస్థితి విషమంగా ఉండడంతో గ్రామస్థులు శోక సంద్రంలో మునిగిపోయారు.తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కాగా డీఏపీ తిన్న చిన్నారులు అస్వస్థతకు గురై వాంతులు చేరుకున్నారు. దాన్ని తిన్న కోళ్లు కూడా మృతి చెందాయి.

చాక్లెట్లు తినడం వల్లే...

చిన్నారుల మృతిపై తల్లిదండ్రులు, బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలు బయటకు వెళ్లి చాక్లెట్లు తినడం వల్లే ఇంట్లో వాంతులు చేసుకున్నారని ఆరోపిస్తున్నారు. తమ ఇంట్లో ఎటువంటి డీఏపీ లేదని వారు చెబుతున్నారు.



నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

59 కిలోల గంజాయి పట్టివేత

బుచ్చెయ్యపేట : వడ్డాది జంక్షన్‌లో మంగళవారం అర్ధరాత్రి కారులో తరలిస్తున్న 59 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ కృష్ణారావు తన సిబ్బందితో వడ్డాది జంక్షన్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో గంజాయి పట్టుబడింది. ఈ మేరకు జి.మాడుగుల మండలం కుళ్లపాడు గ్రామానికి చెందిన వాలంగి నాగరాజుతో పాటు కారు ముందు రూట్ క్లీనర్‌గా వ్యవరిస్తున్న జి. మాడుగులకి చెందిన మహ్మద్ ఇర్ఫాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. గంజాయితో పాటు కారు, బైక్ స్వాధీనం చేసుకున్నారు.

విద్యార్థిని ఆత్మహత్య



అనకాపల్లిటౌన్ : పట్టణంలోని నరసింగరావుపేట చవితిన వీధిలో మంగళవారం రాత్రి ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. పట్టణ ఎస్‌ఐ మధుసూదనరావు తెలిపిన వివరాల మేరకు..చవితిన వీధిలో నివాసం ఉంటున్న ఆకుల నానాజీ, నాగరత్నం దంపతులకు ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె గతంలోనే మృతి చెందింది. పెద్ద కుమార్తె రూపాసాంబవి (18) పట్టణంలోని ఒక ప్రైవేటు కళాశాలలో పాలిటెక్నిక్ రెండో సంవత్సరం చదువుతోంది. రోజు మాదిరిగా మంగళవారం కూడా కళాశాలకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చింది.తండ్రి నానాజీ ఫార్మాసిటీలో పని చేస్తుండడంతో రాత్రి ఏడున్నర గంటలకు డ్యూటీకి వెళ్లిపోయారు. తల్లి నాగరత్నం పాడి పశువులకు పాలు తీయడానికి వెళ్లింది. దీంతో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఆమె దేవుని గదిలోని ఇనుప రాడ్డుకు చున్నితో ఉరి పోసుకొని మృతి చెందింది. ఎనిమిదిన్నర గంటల సమయంలో ఇంటికి వచ్చిన తల్లి విషయాన్ని గమనించి, స్థానికుల సహాయంతో ఆమెను ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందింది. నానాజీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు. ఆత్మహత్యకు కారణాలు తెలియలేదు.

వేధింపుల కేసులో యువకుడికి జైలు

నర్సీపట్నం టౌన్ : ప్రేమించకపోతే యాసిడ్ పోసి చంపేస్తానని బెదిరించిన యువకుడికి నర్సీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గోపాలకృష్ణ రెండేళ్ల జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.2014లో పట్టణానికి చెందిన మార్తి కమలాశ్రావ్యను కుంచా మణికిషోర్ ప్రేమిస్తున్నానని వెంటపడుతూ వేధించేవాడు. తనను ప్రేమించకపోతే యాసిడ్ పోసి చంపేస్తానని బెదిరించేవాడు. దీనిపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి ఎస్‌ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి, ఆయన్ను అరెస్టు చేశారు. ఈ కేసు బుధవారం విచారణకు రావడంతో జడ్జి పైవిధంగా తీర్పు చెప్పారు.

పోలీస్ యాప్‌తో మరింత భద్రత

ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు
ప్రచారానికి వలంటీర్లు ముందుకురావాలి
నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్య రస్తోగి




మాట్లాడుతున్న నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్య రస్తోగి

రావికమతం : పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టమ్ యాప్‌పై ప్రచారానికి స్వచ్ఛంద సేవా కార్యకర్తలు ముందుకు రావాలని నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్య రస్తోగి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన రావికమతం, కొత్తకోట పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాళం వేసిన ఇళ్లలో చోరీల నివారణకు పోలీస్ శాఖ ప్రవేశపెట్టిన ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను డివిజన్ పరిధిలో ఇప్పటికే వెయ్యిమంది డౌన్‌లోడ్ చేసుకున్నారన్నారు. ఈ సంఖ్య మరింత పెరగాల్సి ఉందన్నారు. దీనికి సేవా కార్యకర్తలు సహకరించాలన్నారు. ప్రస్తుతం తాళం వేసి ఉన్న ఇళ్ల కోసం 20 కెమెరాలు తమ వద్ద సిద్ధంగా ఉన్నాయని,డిమాండ్ మేరకు వచ్చే వేసవి నాటికి డివిజన్‌లో పూర్తిస్థాయిలో వీటిని అందుబాటులో ఉంచుతామన్నారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులపై చర్యలకు ప్రత్యేక తనిఖీ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.ఒక్క నర్సీపట్నంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీలో 550 కేసులు నమోదు చేశామన్నారు. ఆయనతో పాటు సీఐ కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

చింతపల్లిలో దొంగల బీభత్సం

- ఐటీడీఏ క్వార్టర్స్‌లో చోరీ
- గుమస్తా ఇంట్లోని వస్తువులు అపహరణ
- అనంతరం ఫర్నీచర్‌కి నిప్పు

చింతపల్లి : చింతపల్లిలోని ఐటీడీఏ క్వార్టర్స్‌లో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. ఈ సంఘటనలో దొంగలు పలు వస్తువులు అపహరించడంతో పాటు ఫర్నీచర్ దగ్ధం చేశారు. ఐటీడీఏ నివాస గృహాల్లో గూడెంకొత్తవీధి టీడబ్ల్యూ గురుకుల బాలికల కళాశాలలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ శృంగవరపు కోటిలింగం పదేళ్లగా కుటుంబంతో సహా నివాసం ఉంటున్నారు. అయితే కొన్నాళ్లగా ఆయనకు ఆరోగ్యం బాగాలేకపోవడంతో అందరూ తన బావమర్థి ఇంట్లో ఉంటున్నారు. నెల రోజులుగా ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించిన దొంగలు బుధవారం తెల్లవారుజామున మూడు ప్రాంతంలో తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న టీవీ, రెండు గ్యాస్ సిలెండర్లు, కొన్ని కంచు బిందెలు, బీరువాలో ఉన్న దుస్తులు అపహరించారు. అంతేకాదు ఇంట్లో ఉన్న చెక్క దివానకాట్, డబుల్‌కాట్, సోఫాలకు నిప్పుపెట్టారు. పది గంటల సమయంలో ఇంటి నుంచి పొగ రావడంతో సమీపంలో ఉన్న వారు గమనించి, మంటలను అదుపుచేశారు. అప్పటికే ఫర్నీచర్, బీరువాలు పూర్తిగా కాలిపోయాయి. కోటిలింగం, ఆయన కుటుంబీకుల విద్యార్హత పత్రాలు, భూ పట్టాలు కూడా దగ్ధమయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఉమామహేశ్వరరావు తెలిపారు.



దగ్ధమైన మంచం, బీరువా


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు


సభకు హాజరైన రజకులు

బీసీలకు త్వరలో ఆదరణ

- రజకులను ఎస్సీలుగా గుర్తించేందుకు కృషి
- చోడవరంలో వారి కోసం మండప నిర్మాణం
- జిల్లా రజక మహాసభలో ఎమ్మెల్యే రాజు

చోడవరం: రాష్ట్రంలో బీసీలను ఆదుకునేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ఆదరణ పథకాన్ని తిరిగి అమలు చేయడంతోపాటు, రజకులకు ఇచ్చిన హామీ మేరకు వారిని ఎస్సీ జాబితాలో చేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు తెలిపారు. మంగళవారం స్థానిక కళాసీ కల్యాణ మండపంలో జరిగిన జిల్లా రజక మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రజకుల సంక్షేమానికి రూ.2 కోట్ల రుణాలు మంజూరు చేయించడం ద్వారా రాష్ట్రంలో చోడవరం నియోజకవర్గాన్ని నంబర్‌వన్‌గా నిలిపామన్నారు. చోడవరంలో వారి కోసం కల్యాణమండపం నిర్మించడంతోపాటు, ఇళ్లు, పింఛన్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. మరో ముఖ్య అతిథి, డీసీసీబీ చైర్మన్ పి.సుకుమార వర్మ మాట్లాడుతూ, చోడవరం ప్రాంతంలో రజకులకు ఇచ్చినట్టుగానే జిల్లాలో కూడా రజకులందరికీ రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.అంజిబాబు మాట్లాడుతూ, 18 రాష్ట్రాలలో రజకులు ఎస్సీలుగా ఉన్నారని, ఏపీలో కూడా వారిని అదే సామాజికవర్గంగా గుర్తించాలని విజప్తి చేశారు. రాజకీయపరంగా గుర్తింపు ఇవ్వాలని, చట్టసభల్లో అవకాశాలు కల్పించాలని కోరారు. రజకులను అన్ని విధాలగా ఆదుకోవడంతో చంద్రబాబు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజు ముందుండడం ఆనందంగా ఉందన్నారు. ఐక్యకులాల వేదిక నాయకులు దువ్వారపు రామారావు తదితరులు మాట్లాడారు. సభకు అధ్యక్షత వహించిన రజక సంఘం జిల్లా అధ్యక్షుడు రామ కోటేశ్వరరావ రజకులకు సకల సదుపాయాలతో దోబీఘాట్‌లు నిర్మించాలని, జీవో నెంబరు 343, 892ల ప్రకారం వారికి చెరువలను కేటాయించాని, 50 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. జిల్లా రజక సంఘం నాయకుడు జొన్నాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ, రజకులకు ఉచిత బీమా సౌకర్యం అమలు చేయాలని, ప్రతి పంచాయతీలో ఇంటి స్థలంతో పాటు, ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఒకటి నుంచి పీజీ వరకూ రజకులకు ఉచిత విద్యా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తిచేశారు. సమావేశంలో గోవాడ షుగర్స్ చైర్మన్ మల్లునాయుడు, మాజీ ఎంపీపీ పెదబాబు, సర్పంచ్ దొమ్మేసి అప్పలనర్సగిరి, స్థానిక సంఘాల నాయకులు పాలొన్నారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ సుకుమార వర్మ, ఎమ్మెల్యే రాజులను రజకులు ఘనంగా సత్కరించారు.

ఐటీ మందగమనం

- జెయింట్ కంపెనీలు వస్తేనే నగరంలో ఐటీ రంగం అభివృద్ధి
- ప్రభుత్వం ఆ దిశగా యత్నిస్తున్నా కనిపించని ఫలితాలు
- నేడు మంత్రి లోకేశ్ రాక
- టెక్ మహీంద్రా ప్రాంగణంలో టెక్ హబ్ ప్రారంభం

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ఐటీ హబ్‌గా విశాఖపట్నాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నిస్తున్నా పెద్దగా ఫలితాలు కనిపించడం లేదు. జెయింట్ కంపెనీలు వస్తే...పరిశ్రమ మొత్తం ఇక్కడికే వస్తుందనేది స్థానిక పారిశ్రామికవేత్తల ఆశ. ప్రభుత్వం ఆ దిశగా ఎన్ని యత్నాలు చేసినా పెద్ద కంపెనీలు విశాఖ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇక దేశీయ కంపెనీలు విలువైన భూములు తీసుకొని ఏళ్లు గడుస్తున్నా కార్యకలాపాలు ప్రారంభించకుండా మీనమేషాలు లెక్కిస్తున్నాయి.

రాష్ట్రంలో ఐటీని ఎలాగైనా అభివృద్ధి చేయాలని మంత్రి లోకేశ్ భావిస్తున్నారు. అందుకనుగుణంగా ఆసక్తి చూపుతున్న చిన్న కంపెనీలను ప్రోత్సహిస్తున్నారు. వారికి రాయితీ ధరలపై ప్లగ్ అండ్ ప్లే సౌకర్యం సమకూర్చి, ఇన్సెంటివ్‌లు ప్రకటించి ఉపాధి అవకాశాలు లభించేలా చేస్తున్నారు. అందులో భాగంగానే గత ఏడాది సీతమ్మధారలోని వుడా వాణిజ్య సముదాయంలో ఎనిమిది ఐటీ కంపెనీలను ప్రారంభించి 600 మందికి ఉపాధి కల్పించారు. మళ్లీ ఎనిమిది నెలల తరువాత ఇప్పుడు మరో భవనం అద్దెకు తీసుకొని అందులో ఇంకో ఎనిమిది కంపెనీలకు అవకాశం కల్పించారు. వాస్తవానికి ఈ కంపెనీలన్నీ జూన్‌లోనే టెక్ మహీంద్రా భవనంలో కార్యకలాపాలు ప్రారంభించేశాయి. అప్పట్లోనే వీటిని ప్రారంభించాలనుకున్న ఐటీ మంత్రి అనివార్య కారణాలతో వాయిదా వేశారు. ఇప్పుడు వాటికి ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఈ భవనానికి తాజాగా "టెక్ హబ్"గా నామకరణం చేశారు. లక్షకు పైగా చ.అ. విస్తీర్ణం కలిగిన ఈ భవనంలో వెయ్యి సీటింగ్ సామర్థ్యం సమకూర్చారు. రెండు షిఫ్టుల్లో పనిచేస్తే రెండు వేల మంది విధులు నిర్వహించవచ్చు. ఏడు అంతస్థులను ఇందులో ఉపయోగించుకుంటున్నారు. ఏ ఫ్లోర్‌కు ఆ ఫ్లోర్‌లో సమావేశ మందిరాలు, కేఫ్‌టేరియాలు, రిలాక్స్ లాంజ్ ఏర్పాటుచేశారు. ఆగస్టు 20వ తేదీ నాటికి ఇక్కడ ఎనిమిది కంపెనీలకు 771 సీట్లు కేటాయించారు. ఆ కంపెనీలు 790 మందికి ఉపాధి కల్పించాయి. వీరంతా ఈ ప్రాంతానికి చెందినవారే. రెండు నెలలుగా ఇక్కడే పనిచేస్తున్నారు. ఇవే కంపెనీలు ఈ ఆర్థిక సంవ్సతరం ముగిసేనాటికి మరో 700 మందికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చాయి.


టెక్‌హబ్

విప్రో సంగతేంటి?

విప్రో కంపెనీ ఇదే టెక్ మహీంద్ర ఎదురుగా 7.5 ఎకరాలు తీసుకొని పదేళ్లు దాటింది. కేవలం 200 మందికి బీపీఓ ఉద్యోగాలు తప్ప ఎటువంటి అభివృద్ధి చేయలేదు. భారీ భవంతి నిర్మించి ఖాళీగా వుంచుకుంది. భూమిని వెనక్కి తీసుకుంటామని భయపెడితే నాలుగు ఎకరాల్లో ఐటీ ఆర్థిక మండలి ఏర్పాటు చేస్తామనే ప్రతిపాదన మూడేళ్ల క్రితం తెరపైకి తెచ్చింది. అది ఇప్పటివరకూ కార్యరూపం దాల్చలేదు. ఇదే విప్రోతో సమానంగా భూమి తీసుకున్న సత్యం భవనం నిర్మించి రెండు వేల మందికి ఉపాధి కల్పించింది. ఆ తరువాత యాజమాన్యం టెక్ మహీంద్రా చేతికి రావడంతో మరో భవనం నిర్మించింది. ఇప్పుడు అదే భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వానికే అద్దెకు ఇచ్చింది. విప్రోను కూడా భవనం అద్దెకు ఇవ్వాలని ఐటీ అధికారులు కోరారు. యాజమాన్యం తిరస్కరించింది. తమకు అవసరమని, కార్యకలాపాలు విస్తరిస్తామని పేర్కొంది. విశాఖలో ఐటీని విస్తరించడానికి విప్రో ఎందుకు వెనకడుగు వేస్తున్నదో కారణాలు తెలుసుకోవాలి. పెద్ద కంపెనీలను తీసుకొచ్చే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. విశాఖలో ఐటీ అభివృద్ధికి దోహదం చేసే వాతావరణం వుంది. మానవ వనరులు వున్నాయి. మౌలిక వసతులే ముఖ్యం. రుషికొండ ఐటీ పార్క్‌కి ఇప్పటికీ పూర్తిస్థాయిలో వసతులు లేవు. కాపులుప్పాడలో ఐటీ లేఅవుట్ వేస్తామని ప్రకటించి ఆరు నెలలైంది. దీనిపై జిల్లాస్థాయిలో సమీక్షించే నాధుడే లేడు. రుషికొండలో మిలీనియం టవర్ నిర్మాణం పనులు వేగంగా సాగడం లేదు. ఐటీ కంపెనీలకు ఇస్తామన్న ఇన్సెంటివ్‌లు ఏళ్లు గడుస్తున్నా మంజూరుచేయడం లేదు. హుద్‌హుద్ సమయంలో ప్రకటించిన రాయితీలను సైతం ఇవ్వడం లేదు. కొత్త కంపెనీలకు ఎలా రెడ్ కార్పెట్ వేస్తున్నారో, ప్రస్తుతం వున్న కంపెనీలను నిలుపుకోవడం కూడా అంతే ముఖ్యం.

టెక్ హబ్ కంపెనీలు

కంపెనీ పేరు	ఇచ్చిన సీట్లు	కల్పించిన ఉపాధి	మొత్తం ఇచ్చే ఉద్యోగాలు
ఎపెక్స్ కంటెంట్ సొల్యూషన్స్	90	163	366
వెంచర్ ఆఫ్‌షోర్ ఇన్ఫోమేట్రిక్స్	58	60	150
ఐడీఏ ఆటోమేషన్	148	94	150
జీవా డిజిటల్ సర్వీసెస్	85	10	120
అవ్య ఇన్వెంట్రాక్స్	62	33	60
వర్చువల్ గార్డ్ సర్వీసెస్	164	343	498
అమ్‌జూర్ ఇన్ఫోటెక్	134	80	150
విస్మయ	0	7	30
మొత్తం	771	790	1524

కౌమార దశ చాలా కీలకం

- సీనియర్ జర్నలిస్టు షీలా బర్సే
- పిల్లల్ని స్వతంత్రంగా ఎదగనివ్వాలి
- మీడియా ప్రతినిధులు కళ్లతో చూసిందే రాయాలి



కౌమార దశలో ఆరోగ్యంపై పుస్తకాన్ని విడుదల చేస్తున్న షీలా బర్సే

విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మానవ జీవితంలో కౌమార దశ (9 నుంచి 19 ఏళ్లు) చాలా కీలకమైనదని, ఆ దశలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను మీడియా సహృదయంతో అర్థం చేసుకొని వెలుగులోకి తేవాలని సీనియర్ జర్నలిస్టు షీలా బర్సే సూచించారు. కౌమార దశలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిపై మీడియాలో వస్తున్న కథనాలు, పాలకులు దృష్టి సారించాల్సిన అంశాలపై యునిసెఫ్‌తో కలిసి ఆంధ్రవిశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం చేపట్టిన రీసెర్చ్ ప్రాజెక్టులో భాగంగా బుధవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన షీలా బర్సే మాట్లాడుతూ, పిల్లలను వారికి నచ్చినట్టు స్వతంత్రంగా ఎదగనివ్వాలని, వారిపై ఆంక్షలు పెట్టకూడదని, బందీలను చేయకూడదని, పెద్దల అభిప్రాయాలు వారిపై రుద్దకూడదని సూచించారు. పిల్లలు వారికి నచ్చినట్టు తల దువ్వుకునే స్వేచ్ఛ కూడా చాలామంది తల్లిదండ్రులు ఇవ్వడం లేదని, ఇది చాలా దారుణమని ఆరోపించారు. విద్యాలయంలో ఉపాధ్యాయులు కొడితే...అది తప్పు అని ప్రశ్నించగలిగే పిల్లలే స్వేచ్ఛగా ఎదుగుతున్నట్టు అర్థం చేసుకోవాలన్నారు. మీడియా ప్రతినిధులు బాధితులతో మాట్లాడి, కళ్లతో చూసినదే పత్రికల్లో రాయాలని, అప్పుడే వాస్తవాలు ప్రపంచానికి తెలుస్తాయన్నారు. కౌమార దశలో పిల్లలపై అనేక ప్రభావాలు వుంటున్నాయని, వాటి వెనుక నేపథ్యాలు కూడా వెలుగులోకి తేవాలన్నారు. లైంగిక దాడులు, బానిసత్వం, చిన్నతనంలోనే వివాహాలు, నేరాలకు అలవాటు చేయడం, మత్తుమందులకు బానిసలుగా మార్చడం, వ్యభిచారంలోకి దింపడం వంటి అంశాలపై లోతైన పరిశోధనాత్మక, మానవీయ కథనాలు ప్రచురిస్తే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. కౌమారం చాలా కీలకమైన దశ అని, దాన్ని పిల్లలు ఆస్వాదించే విధంగా సమాజం దోహదపడాలన్నారు. నిర్భయ అని పిలవవద్దని, తన బిడ్డ పేరు జ్యోతిసింగ్ అని ఆమె తల్లి గొంతెత్తి చెబుతున్నా...మీడియా, పాలకులు నిర్భయగానే వ్యవహరించడం తగదని షీలా బర్సే అభిప్రాయపడ్డారు.

తొమ్మిది నెలలు అధ్యయనం: ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి

కౌమార దశ పిల్లలపై ఇంగ్లీష్, తెలుగు పత్రికల్లో వస్తున్న వార్తలను అంశాల వారీగా విభజించి, వాటిపై అధ్యయనం చేస్తున్నామని ఆంధ్ర విశ్వవిద్యాలయం జర్నలిజం ప్రొఫెసర్, ప్రాజెక్ట్ భాగస్వామి ప్రొఫెసర్ డీవీ ఆర్ మూర్తి వివరించారు. మూడు నెలలకు ఒక నివేదిక చొప్పున తొమ్మిది నెలల్లో పూర్తి వివరాలు సేకరించనున్నామని పేర్కొన్నారు. కౌమార దశపై మీడియా ప్రతినిధులు రాయాల్సిన అంశాలపై గురు, శుక్రవారాల్లో రెండు రోజులు అవగాహన సదస్సు కూడా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వారికి ఉపయోగపడే విధంగా 'కౌమార దశలో ఆరోగ్యం, పౌష్టికాహారం...మీడియాకు సూచనలు" అనే పేరుతో పుస్తకం కూడా రూపొందించామన్నారు.

విశాఖపట్నంలో పైలట్ ప్రాజెక్టు
ప్రొసూన్ సేన్, యునిసెఫ్ ప్రతినిధి

కౌమార దశ, సమస్యలపై యునిసెఫ్ భారతదేశం, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లలో అధ్యయనం చేస్తోందని యునిసెఫ్ ప్రతినిధి ప్రొసూన్ సేన్ వివరించారు. భారతదేశంలో నాలుగు రాష్ట్రాల్లో, రాష్ట్రానికి ఒక జిల్లాకు చొప్పున పైలట్ ప్రాజెక్ట్ చేపట్టామని, అందులో ఏపీలో విశాఖపట్నం తీసుకున్నామని పేర్కొన్నారు. 2015 నుంచి 2019 వరకు ఈ ప్రాజెక్టు వుంటుందన్నారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు, ఆత్మహత్యలు, బాల్య వివాహాలు తదితర అంశాలపై అధ్యయనం చేస్తున్నామన్నారు. భారతదేశంలో సైబర్ క్రైమ్ బాగా పెరుగుతోందని, అందులో పిల్లలు ఎక్కువగా వుంటున్నారని, అయితే చట్టాలు మాత్రం చాలా బలహీనంగా వున్నాయని ప్రొసూన్ సేన్ అభిప్రాయపడ్డారు.

'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ఠ సేవలందించినందుకు 'మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్జిమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. 'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగల్స్ విజేత?
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వోనిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017'కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జే(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. 'నికోలాయ్ కుద్‌షెవ్' ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సొహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మివిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రిమీయర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. 'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. ఇటీవల విడుదలైన 'ఇండియా ఎట్ 70; స్నాఫ్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్' పుస్తక రచయిత?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 'నమో యువ రోజ్‌గార్ కేంద్ర' ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ 'ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్' ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. 'ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సెల్' 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. స్కూల్ టీచర్ల కోసం 'మేఘశాల' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యాన

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ధక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. 2017కిగాను 'ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న'కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝూరియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. దేవేంద్రతోపాటు 2017కిగాను 'ఖేల్‌రత్న' పొందిన మరో క్రీడాకారుడు?
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. 2017కిగాను 'ధ్యాన్‌చంద్' అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. 2017కిగాను 'ద్రోణాచార్య' అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. 2017కిగాను 'అర్జున' అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజరా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి	19) ఎ	27) ఎ	35) సి
2) ఎ	8) డి	14) ఎ	20) సి	28) బి	36) బి
3) డి	9) బి	15) బి	21) డి	29) బి	37) డి
4) ఎ	10) ఎ	16) బి	22) ఎ	30) ఎ	38) సి
5) సి	11) ఎ	17) ఎ	23) సి	31) బి	39) బి
6) బి	12) ఎ	18) బి	24) బి	32) సి	40) ఎ
			25) డి	33) డి	41) డి
			26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్‌ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్‌ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్ఎల్‌బి/ ఎల్ఎల్ఎం / బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏఐ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: www.bcplonline.co.in

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్) 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్‌ఆర్ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: www.nbccindia.com

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్

2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్

3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్

4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922

5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ

6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్

7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం

8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం

9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్

10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి

11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ


ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో

13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942

15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా

16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్

17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు

18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి

19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా

20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు

21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్

22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్

24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి

25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా

26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు

27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు

28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం

29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి

30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946

31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌడక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు

32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌడక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ

33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ

34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18

35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షానవాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ

36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి	16) సి	23) ఎ	30) బి
2) డి	7) సి	12) ఎ	17) బి	24) డి	31) ఎ
3) బి	8) బి	13) సి	18) బి	25) సి	32) డి
4) ఎ	9) ఎ	14) సి	19) సి	26) సి	33) డి
5) బి	10) డి	15) ఎ	20) ఎ	27) సి	34) డి
			21) డి	28) ఎ	35) సి
			22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
వయసు: 21 ఏళ్లు
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 23
పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్‌ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్‌ఐసిఇడి

కోల్కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్‌ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 19

మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.

సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి

సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.

ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి

డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.

అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5
వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010
వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.
వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000
ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29
వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016
వెబ్‌సైట్: www.ncert.nic.in




జెడ్సీ సోమన్నారాయణ నుంచి వివరాలు సేకరిస్తున్న డీఎస్పీ... నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

'అవినీతి అంతస్థులు'పై ఏసీబీ దృష్టి

అక్రమ నిర్మాణాలను పరిశీలించిన డీఎస్పీ

భవన యజమానులు, కాంట్రాక్టర్లు, సిబ్బంది వాంగ్మూలాలు నమోదు

నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్టు వెల్లడి

గాజువాకలో కలకలం రేపిన 'ఆంధ్రజ్యోతి' కథనాలు

(ఆంధ్రజ్యోతి-గాజువాక)

మహా విశాఖ నగర పాలక సంస్థ ఐదో జోన్ పరిధి గాజువాకలో అక్రమ నిర్మాణాల వెనుక వున్న అధికారుల జాతకాలు వెలికి తీసేందుకు అవినీతి నిరోధక శాఖ రంగంలోకి దిగింది. బుధవారం పలు అక్రమ నిర్మాణాలను ఏసీబీ డీఎస్పీ రామకృష్ణప్రసాద్ నేతృత్వంలో సిబ్బంది పరిశీలించారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి స్టేట్‌మెంట్లు రికార్డు చేశారు. ఇక్కడి నిర్మాణాలపై రెండు రోజులపాటు 'ఆంధ్రజ్యోతి'లో వెలువడిన కథనాలకు స్పందించిన ఏసీబీ అధికారులు జీవీఎంసీ సిబ్బంది పాత్రపై విచారణ ప్రారంభించారు. ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ఇక్కడకు చేరుకున్న అధికారులు ముందుగా జోనల్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడి నుంచి అక్రమంగా నిర్మించిన భవనాల వద్దకు చేరుకున్నారు. ఆయా నిర్మాణాలకు సంబంధించిన స్థలాల పరిశీలనకు స్థానిక ఇన్‌చార్జి తహసీల్దార్ వేణుగోపాల్‌ను పిలిపించారు. రికార్డులు పరిశీలించారు. అదేవిధంగా వుడా సర్వే విభాగానికి సంబంధించిన అధికారులను పిలిపించి ఆయా స్థలాలు సర్వే చేశారు. 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించిన భవనాలు నాలుగింటిని చూసి పత్రాలు తనిఖీ చేశారు. భవన యజమానులు, కాంట్రాక్టర్ల నుంచి వివరాలు సేకరించారు. ప్లాన్లకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఫ్లోర్లకు దరఖాస్తు చేశారు? టౌన్‌ప్లానింగ్ అధికారులు ఏ అభ్యంతరాలు చెప్పారు? ప్లాన్లు లేకుండా నిర్మిస్తున్నా..చర్యలు తీసుకోనందుకు ఎంత లంచంగా డిమాండ్ చేశారు? తదితర వివరాలు అడిగి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. గతంలో ఇక్కడ టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఎవరు పనిచేసిందీ జెడ్సీ సోమన్నారాయణ, ఏసీపీ నాయుడు తదితరులను అడిగి తెలుసుకున్నారు. బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్, చైన్‌మన్ తదితరుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ రెండు రోజులు 'ఆంధ్రజ్యోతి'లో 'అవినీతి అంతస్థులు'పై కథనాలు ప్రచురితమైన నేపథ్యంలో అధికారుల పాత్రపై విచారించేందుకు వచ్చినట్టు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొన్ని భవనాలను పరిశీలించి అందరి నుంచి స్టేట్‌మెంట్లు రికార్డు చేసినట్టు చెప్పారు. గతంలోనే ప్రారంభమైన నిర్మాణాల్లో అప్పుడు పనిచేసిన టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాత్రపైనా విచారిస్తామన్నారు. ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్నారు. ఏసీబీ దాడులతో 'ఆంధ్రజ్యోతి' కథనాలపై విస్తృత చర్చ జరిగింది. స్థానికంగా కలకలం రేపింది.

నేడు మంత్రి లోకేష్ రాక

... మొదటి పేజీ తరువాయి

బయలుదేరి 8.25 గంటలకు నోవాటెల్ హోటల్‌కు వస్తారు. పది గంటల వరకు టైమ్స్ ఆఫ్ ఇండియా రీలాంచింగ్ ప్రోగ్రామ్‌లో పాల్గొంటారు. పది గంటలకు బయలుదేరి టెక్ మహీంద్ర సర్వీసెస్ లిమిటెడ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సైబర్ టవర్‌కు చేరుకుంటారు. 10.15 నుంచి 12.45 గంటల వరకు పలు ఐటీ కంపెనీలను ప్రారంభిస్తారు. 12.45 గంటలకు సైబర్ టవర్ నుంచి పోర్టు గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. ఒంటిగంట నుంచి రెండు గంటల వరకు భోజన విరామం. అనంతరం రెండు నుంచి మూడు గంటల వరకు ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌తో చర్చిస్తారు. మూడు నుంచి నాలుగు గంటల వరకు రియల్ ఎస్టేట్ డెవలపర్స్‌తో సమావేశమవుతారు. ఏపీ ఈఐటీఏ సీఈవో తిరుమలరావు ఆధ్వర్యంలో నాలుగు నుంచి ఐదు గంటల వరకు రియల్ ఎస్టేట్ డెవలపర్స్‌తో చర్చిస్తారు. ఐదు నుంచి ఏడు గంటల వరకు పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులతో సమావేశమవుతారు. అనంతరం పోర్టు గెస్ట్ హౌస్‌కు చేరుకుని 7.45 గంటలకు గెస్ట్‌హౌస్ బయలుదేరి 8.10 గంటలకు విమానాశ్రయానికి చేరుకుంటారు. 8.40 గంటలకు హైదరాబాద్ బయలుదేరతారు.

శాస్త్రవేత్తలకు బదిలీలు

అనకాపల్లి అగ్రికల్చర్: అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో పని చేస్తున్న పలువురు శాస్త్రవేత్తలకు బదిలీలు జరిగాయి. నలుగురు సీనియర్ శాస్త్రవేత్తలకు ప్రధాన శాస్త్రవేత్తలుగా పదోన్నతి లభించింది. సేద్య విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కేవీ.రమణమూర్తి శ్రీకాకుళం జిల్లా రాగోలు వ్యవసాయ పరిశోధనా స్థానానికి బదిలీ అయ్యారు. ప్లాంట్ పాథాలజీ విభాగం శాస్త్రవేత్త ఎన్.రాజ్‌కుమార్ ఆముదాలవలస కృషి విజ్ఞాన కేంద్రానికి బదిలీ అయ్యారు. అలాగే డాక్టర్ ఆర్.సరిత ఎలమంచిలి వ్యవసాయ పరిశోధనా స్థానానికి, డాక్టర్ గౌరీదేవి పశ్చిమగోదావరి జిల్లా విజయరాయ మొక్కజొన్న పరిశోధనా స్థానానికి, డాక్టర్ సురేష్ శ్రీకాకుళం జిల్లా నైరా వ్యవసాయ కళాశాలకు బదిలీ అయ్యారు. సీనియర్ శాస్త్రవేత్తలుగా పని చేస్తున్న ఆదిలక్ష్మి, చారుమతి, భవాని, విశాలాక్షిలకు ప్రధాన శాస్త్రవేత్తలుగా పదోన్నతి లభించింది. వీరిలో ఆదిలక్ష్మిని పదోన్నతిపై రాగోలు పరిశోధనా స్థానానికి బదిలీ చేశారు. మిగతా ముగ్గురు అనకాపల్లిలోనే కొనసాగుతారు. ఈ నెలాఖరుకు ఏడీఆర్‌లు, అసోసియేట్ డీన్‌ల బదిలీలు జరుగుతాయని సమాచారం.



కాలుకు గాయంతో ఎమ్మెల్యే ఈశ్వరి

ఎమ్మెల్యే ఈశ్వరికి గాయాలు

పాడేరు: స్థానిక ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మెట్లపై నుంచి జారిపడటంతో కాలుకు తీవ్ర గాయమైంది. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారం అనంతరం, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం నిర్వహించడంలో భాగంగా ఆమె కాకినాడలో ఉన్నారు. మంగళవారం ఉదయం కాకినాడలో ఆమె ఉన్న భవనంలోని మెట్లు దిగుతుండగా అకస్మాత్తుగా కాలు జారి పడిపోయారు. దీంతో ఆమె ఎడమ కాలుకు తీవ్ర గాయమైంది. కాలు లోపల ఎముక విరిగిపోవడంతో చికిత్సలు చేయించుకున్నారు. విశ్రాంతి పొందేందుకు మంగళవారం రాత్రి పాడేరు చేరుకున్నారు.

అనకాపల్లి మార్కెట్ ధరలు

కూరగాయలు (కిలో)



ఉల్లిపాయలు	రూ.35
బంగాళదుంపలు	రూ.15
టొమేటో	రూ.60
వంకాయలు(తెల్లవి)	రూ.30
వంకాయలు(నల్లవి)	రూ.30
బీరకాయలు	రూ.30
బెండకాయలు	రూ.30
దొండకాయలు	రూ.30
క్యారెట్	రూ.40
క్యాబేజీ	రూ.25
బీన్స్	రూ.70
కొబ్బరి కాయ(చిన్నది)	రూ.13
కొబ్బరికాయ(పెద్దది)	రూ.18
బీట్‌రూట్	రూ.40
మిర్చి	రూ.50
చిక్కుడు	రూ.--
గోరుచిక్కుడు	రూ.30
బరబాటీ	రూ.40
అల్లం	రూ.60
చేమదుంపలు	రూ.40
దోసకాయ	రూ.30
కాకరకాయలు	రూ.40
ఆనపకాయ(చిన్నది)	రూ.10
ఆనపకాయ(పెద్దది)	రూ.15
అరటికాయలు (మూడు)	రూ.20


పప్పు దినుసులు (కిలో)

కందిపప్పు	రూ.65
పెసరపప్పు	రూ.65
మినపపప్పు	రూ.70
శనగ పప్పు	రూ.75
పంచదార	రూ.44
ఇడ్లీనూక	రూ.30
గోధుమ రవ్వ	రూ.34
చింతపండు	రూ.100
మైదా	రూ.28

నూనె ధరలు (లీటర్)

పామోలిన్	రూ.62
సన్‌ఫ్లవర్	రూ.82
వేరుశనగ	రూ.120
కొబ్బరి	రూ.120
డాల్డా (కిలో)	రూ.70

కోడి గుడ్లు(నెక్)



వంద గుడ్లు రూ.లలో

విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	బ్యాగ్
లైవ్ ధర	93.00	90.00
విత్ స్కిన్	130.00	150.00
స్కిన్ లెస్	153.00	160.00

బెల్లం ధరలు(రూ.లలో)

	కనిష్ఠ	గరిష్ఠ
మొదటి రకం	3710	4320
రెండో రకం	3150	3885
మూడో రకం	2990	3350

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సూక్తి

సేవను మించిన ఆనందం లేదు
సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?

బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!

టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..



ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.

ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.



చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ▸ ....
2. HAET ▸ ....
3. THBA ▸ ....
4. RSHU ▸ ....

చెప్పగలరా?

నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను
జూలులో ఉన్నా కానీ జూన్‌లో లేను
గుడిలో ఉన్నా కానీ బడిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?


దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH
చెప్పగలరా? : నాలుక

ఆంధ్రజ్యోతి
16
విశాఖపట్నం
గురువారం 24 ఆగస్టు 2017



తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500 : అక్టోబరు 23 నుంచి డిసెంబరు 22 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబరు 23 నుంచి డిసెంబరు 22 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబరు 23 నుంచి డిసెంబరు 22 వరకు ఉన్నాయి
రూ.300 దర్శనం: సెప్టెంబరు 6 నుంచి నవంబరు 30 వరకు ఉన్నాయి (మధ్యలో సెప్టెంబరు 19,23,27,28, 29,30, అక్టోబరు1,7,14 తప్ప)
ఆర్జిత సేవలు : అక్టోబరు 24 వ తేదీ ఉన్నాయి

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు,
ఇతర సమాచారం కోసం... 139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182
అనకాపల్లి ఆర్పీఎఫ్ పోస్ట్ ఫోన్... 08924-226965


ఆర్టీసీ సమాచారం



APSRTC

అనకాపల్లి ఎంక్వైరీ	77300 37027
నర్సీపట్నం ఎంక్వైరీ	94932 11969
పాడేరు ఎంక్వైరీ (డీఎం)	73829 06333







త్రికాల శోభితం

అందాల అరకులోయలో ఒకే రోజు మూడు కాలాలు దర్శనమిచ్చాయి. ఈ సుందర దృశ్యాలను వీక్షించిన పర్యాటకులు, స్థానికులు పులకించిపోయారు. బుధవారం వేకువజాము నుంచి దట్టమైన పొగమంచు కురిసింది. అనంతరం ఉదయం ఏడు గంటల నుంచి భానుడు భగభగమన్నాడు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సుమారు రెండు గంటల పాటు కుండపోత వాన కురిసింది. దీంతో ఒకే రోజు మూడు కాలాలను గుర్తు చేసినట్టైంది.
- అరకు రూరల్



ఆకాశంలో అద్భుతం

చింతపల్లిలో సాయంత్రం ఆకాశంలో ఆవిష్కృతమైన దృశ్యం

చింతపల్లిలో శీతాకాల వాతావరణం కనిపిస్తోంది. రెండు రోజులుగా ఉదయంపూట దట్టంగా మంచు పొగ కురుస్తోంది. సాధారణంగా ఇటువంటి పరిస్థితులు నవంబర్, డిసెంబర్, జనవరి నెలల్లో ఇక్కడ దర్శనమిచ్చేవి. అటువంటిది వర్షా కాలంలో కనిపించే ఈ దృశ్యాలు ఇటు పర్యాటకులతో పాటు స్థానికులను కూడా ఆశ్చర్యపరుస్తున్నాయి. దీనికి తోడు సాయంత్రం ఆకాశం సువర్ణ శోభితంగా మారుతుండడం మరింత ముచ్చట గొలుపుతోంది. **- చింతపల్లి**

పక్కాగా ప్రభుత్వ పథకాలు

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశం
- వివిధ శాఖల పని తీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- జిల్లాలో అభివృద్ధి పనుల ప్రగతిపై కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వివరణ



వీడియో కన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఉన్నతాధికారులు

విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు చేయాలని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి గృహ నిర్మాణ, అటవీ, పర్యావరణ, రహదారులు, భవనాలు, పరిశ్రమలు, మైన్స్, జియాలజీ, ప్రొహిబిషన్, ఎక్సైజ్, ప్లానింగ్, వైద్య, ఆరోగ్యశాఖల పనితీరును కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో, అంగన్ వాడీ సెంటర్లలో సెప్టెంబరు 8వ తేదీ వరకు అమలు చేయాలన్నారు. ఫారం పాండ్‌లు, స్వచ్ఛభారత్, ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు, తాగు నీరు, మరుగుదొడ్ల పనులపై కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అన్ని పనులు పూర్తి చేసేందుకు గడువు నిర్ధేశించుకోవాలన్నారు. మహాత్మాగాంధీ కన్వర్జెన్సీ పనులు సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తట్టు రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 50 శాతం, గిరిజన ప్రాంతంలో 70 శాతం పూర్తయినట్టు చెప్పారు. అంగన్ వాడీ భవనాల నిర్మాణాలు, సీసీ రోడ్ల పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ కళ్యాణచక్రవర్తి, హౌసింగ్ పీడీ ప్రసాద్, సీపీవో రామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్

అతిథి భవనంలో ఆర్డీవో కార్యాలయం

- ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని పక్కా భవనం
- నిధులు మంజూరైనా స్పందించని ఉన్నతాధికారులు
- విలువైన భూముల రికార్డుల భద్రతపై పలువురు ఆందోళన

అనకాపల్లి : అనకాపల్లి రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి సొంత భవనం సమకూరడం లేదు. పంచాయతీరాజ్ అతిథి గృహంలోనే కార్యాలయం ఏర్పాటు చేసి కాలం వెళ్లదీస్తున్నారు. ఇందుకు అవసరమైన నిధులు మంజూరై ఏళ్లు గడుస్తున్నా భవనం నిర్మాణం జరగకపోవడం విశేషం. విశాఖ గ్రామీణ జిల్లాకు ప్రధాన కేంద్రమైన అనకాపల్లికి మంత్రి గంటా శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో ఆర్డీవో కార్యాలయాన్ని మంజూరు చేయించారు. అయితే కార్యాలయానికి భవన సదుపాయం లేకపోవడంతో పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఏర్పాటైంది.

12 మండలాల భూముల రికార్డుల నిర్వహణ ఇక్కడే!

ఈ కార్యాలయం పరిధిలో 12 మండలాలు ఉన్నాయి. వీటికి చెందిన భూముల రికార్డుల నిర్వహణ, రెవెన్యూ లావాదేవీలు ఇక్కడి నుంచే జరుగుతుంటాయి. ఇంతటి ప్రాధాన్యం ఉన్న కార్యాలయానికి ఇప్పటి వరకు సొంత భవనం లేకపోయింది. పంచాయతీ రాజ్ అతిథి గృహంలో కార్యాలయం తాత్కాలికంగా నిర్వహిస్తున్నప్పటికీ రక్షణ లేకుండా పోయింది.


ఇటీవల దొంగల హడావుడి

విలువైన రికార్డులు ఉండే ఈ కార్యాలయంలోనికి ఇటీవల దొంగలు చొరబడే ప్రయత్నం చేశారు. ప్రధాన ద్వారం గ్లాసులు పగులగొట్టారు. వాచ్‌మెన్ కాపలా ఉండడంతో వారి ప్రయత్నం విఫలమైంది. ఒక దశలో వాచ్‌మెన్ తలుపు తెరిస్తే అతనిపై దాడి చేసే ప్రయత్నాలు కూడా జరిగాయని, అతడు ఆ సమయంలో గట్టిగా అరవడంతో దొంగలు పారిపోయారని సమాచారం. ఎంతో ప్రాధాన్యం ఉన్న ఈ కార్యాలయ భవన నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలకు పైగా నిధులు ఐదేళ్ల క్రితం మంజూరయ్యాయి. అయినప్పటికీ ఉన్నతాధికారులు భవన నిర్మాణంపై దృష్టి సారించకపోవడం విశేషం.



పంచాయతీరాజ్ అతిథి గృహంలో కొనసాగుతున్న ఆర్డీవో కార్యాలయం

కొత్తూరు పంచాయతీ కార్యాలయం వెనుక స్థల పరిశీలన



ఆర్డీవో కార్యాలయ భవన నిర్మాణానికి ఇటీవలే కొత్తూరు పంచాయతీ కార్యాలయం వెనుక స్థలాన్ని పరిశీలించాం. నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న భవనంలోనికి దొంగలు చొరబడబోయిన విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశాం. కొత్త భవనం నిర్మాణం కాగానే అక్కడికి కార్యాలయాన్ని తరలిస్తాం.

- సత్యనారాయణ, ఏవో

సెప్టెంబర్‌లో ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ పరీక్షలు

పాడేరు రూరల్: ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ పరీక్షలను సెప్టెంబర్ 20వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్టు సీపీహెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ఫీజు చెల్లించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వచ్చే నెల 16వ తేదీ నుంచి హాల్ టిక్కెట్లను అందిస్తామని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించాలన్నారు. పూర్తి వివరాల కోసం పాఠశాలను సంప్రదించాలని ఆయన సూచించారు.

మురికి కూపంగా రేవళ్లు

● గ్రామంలో లోపించిన పరిశుభ్రత ● డంపింగ్ యార్డులా పరిసరాలు ● వర్షాలకు రహదారులు చిత్తడి



వర్షాలకు అస్తవ్యస్తంగా తయారైన ప్రధాన రహదారి

కొయ్యూరు: మండలంలోని రేవళ్ల గ్రామం మురికి కూపంగా మారిపోయింది. ఎక్కడికక్కడ చెత్త కుప్పలు పేరుకుపోవడం.. పరిసరాలు డంపింగ్ యార్డును తలపిస్తుండడంతో భరించలేని దుర్గంధం వెదజల్లుతోంది. వీధుల్లో మార్గాలు బురదమయమయ్యాయి. ఈ దుస్థితిలోనే వాహన రాకపోకలు సాగడంతో రహదారుల్లో గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురిసిన వర్షాలకు వాటిలో నీరు చేరి చెరువుల్లా కనిపిస్తున్నాయి. అలాగే గ్రామాన్ని ఆనుకుని పశువుల పేడ కుప్పలు ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. తాగునీటి వనరుల వద్ద కాలువలు ఏర్పాటు చేయకపోవటంతో వాడుకనీరు మురికినీరుగా మారుతున్నది. దీంతో వ్యాధుల భయం వెంటాడుతున్నదని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా గ్రామంలోని సగానికిపైగా వ్యవసాయ భూములు ఉన్న ప్రాంతానికి వెళ్లే రహదారి మోకాలు లోతు బురద ఉండడంతో రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, పాలకులు స్పందించి గ్రామంలో పారిశుధ్య పరిరక్షణ తక్షణమే తగిన చర్యలకు చర్యలు చేపట్టాలని వారు వేడుకుంటున్నారు.



డంపింగ్ యార్డును తలపిస్తున్న గ్రామ పరిసరాలు

రెన్యువల్ చేసుకోని కళాశాలలకు జరిమానా

పాడేరు: ప్రభుత్వ గుర్తింపునకు సంబంధించిన వ్యవహారాలను తాజా రెన్యువల్ చేసుకోని కారణంగా విజేత జూనియర్ కళాశాలకు ఇంటర్ బోర్డు అధికారులు రూ.50 వేలు జరిమానా విధించారు. ప్రైవేటు కళాశాలకు సంబంధించి ప్రభుత్వ గుర్తింపు, తదితర వ్యవహారాలను ప్రతి విద్యా సంవత్సరంలో రెన్యువల్ చేయించుకోవాల్సి ఉంటుంది. కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఇంటర్ బోర్డు అధికారులతో కుమ్మక్కై రెన్యువల్ కాకుండానే కళాశాలను నిర్వహిస్తుంటారు. అదే తరహాలో స్థానికంగా ఉన్న విజేత జూనియర్ కళాశాల యాజమాన్యం కూడా ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి రెన్యువల్ చేసుకోలేదు.

దీనిపై ఇంటర్ బోర్డు అధికారులకు ఫిర్యాదులు రావడంతో విజేత కళాశాలకు రూ.50 వేలు జరిమానా విధించారు.

మరుగుదొడ్లు, కాఫీ బకాయిలు చెల్లించాలి

చింతపల్లి: మరుగుదొడ్లు, కాఫీ బిల్లు బకాయిలు తక్షణమే చెల్లించాలని గిరిజన సంఘం జిల్లా నాయకుడు పాంగి ధనుంజై డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ర్యాలీ చేసి ఎంపీడీవో కె. భాగ్యారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండేళ్ల క్రితం కాఫీ, మరుగుదొడ్ల బిల్లులు ఇప్పటికీ అందలేదన్నారు. దీంతో లబ్ధిదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీనిపై ఎంపీడీవో స్పందిస్తూ, ఈ బిల్లులను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని, 15 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకుడు చిరంజీవి పాల్గొన్నారు.



ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జి.మాడుగుల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకులుగా పని చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ కె.సింహాచలంనాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో 2017-2018 సంవత్సరానికి సంబంధించి గణితశాస్త్రం, భౌతికశాస్త్రంలో అధ్యాపకులు అవసరమన్నారు. ఆయా పాఠ్యాంశాల్లో 50 శాతం పైబడి మార్కులను పొంది, పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు ఇందుకు అర్హులుగా పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

పెదగొందిలో పాఠశాల ఏర్పాటుచేయాలి

పాడేరు రూరల్: పెదబయలు మండలం పెదకోడాపల్లి పంచాయతీ పెదగొంది గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాంగి ప్రసాద్ కోరారు. గ్రామంలో సుమారు 30 మంది విద్యార్థులు పాఠశాల లేక చదువుకు దూరమవుతున్నారన్నారు. గతంలో గ్రామంలో ప్రత్యామ్నాయ పాఠశాల నిర్వహించేవారని, దాన్ని ప్రస్తుతం ఎత్తి వేశారని తెలిపారు. దీంతో గ్రామంలోని చిన్నారులు ప్రాథమిక విద్యకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

అంగన్‌వాడీ భవనాలు పూర్తిచేయండి

ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి

పాడేరు: ఏజెన్సీలోని అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి ఆదేశించారు. ఈ భవనాల నిర్మాణాలపై బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్, పంచాయతీరాజ్ ఇంజనీర్లు ఆయా భవనాల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. అలాగే ఆయా నిర్మాణాలు జరగకపోవడానికి, జాప్యానికి గల కారణాలను తెలపాలన్నారు. భవనాలు మంజూరై స్థలాలు లేని వాటిపైనా దృష్టిసారించి, వెంటనే స్థలాలను సమకూర్చి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ, పంచాయతీరాజ్ ఇంజనీర్లు, ఐసీడీఎస్ పీవోలు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లొద్దు

సీఐ ఉదయ్‌కుమార్

కొయ్యూరు: విద్యార్థులు చదువుపైనే దృష్టిసారించాలని, అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్లకూడదని సీఐ ఉదయ్‌కుమార్ సూచించారు. కాకరపాడు గురుకుల కళాశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పలువురు నేరగాళ్లు విద్యార్థులను పావులుగా వాడుకుంటున్నారని చెప్పారు. అందువల్ల అపరిచితులతో స్నేహం చేయకూడదని, వారు చూపించే ప్రలోభాలను లోనుకాకూడదని సూచించారు. అలాగే సెల్‌ఫోన్ల వినియోగం పెరిగిన నేపథ్యంలో అసభ్యకర మెసేజ్‌లు పెట్టడం, ఆడవారిని కించేపరిచేలా ఫొటోలు తీయడం వంటి పనులు చేయకూడదని చెప్పారు. డ్రైవింగ్ లైసెన్సు పొంది తర్వాత ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపాలన్నారు. చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని, తద్వారా తల్లితండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ రుక్మాంగదరావు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

జోరుగా వరి నాట్లు



నాట్లు వేసేందుకు నారు తీస్తున్న గిరిజన మహిళలు



వరి నాట్ల కోసం రేవళ్లు-కొయ్యూరు గ్రామాల మధ్య సిద్ధం చేసిన పొలం

● భారీ వర్షాలతో పెరుగుతున్న విస్తీర్ణం
● నారుకు అగ్గి తెగులుతో రైతుల ఆందోళన

కొయ్యూరు: మండలంలో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వ్యవసాయ పనుల్లో రైతులు బిజీ అయిపోయారు. ఓ వైపు గిరిజన మహిళలు నారు తీస్తుండగా, మరోవైపు రైతులు వరి నాట్ల కోసం పొలాలను సిద్ధం చేస్తున్నారు. మండలంలో వరి విస్తీర్ణం నాలుగు వేల ఎకరాలు కాగా, కొన్ని రోజులుగా వరుణుడు ముఖం చాటేయడంతో విస్తీర్ణం తగ్గుతుందేమోనని రైతుల్లో ఆందోళన ఏర్పడింది. అయితే వారం రోజులుగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తుండడంతో వారికి ఊపిరి వచ్చింది. ఇదే అదనుగా వరి నాట్లు వేసే కార్యక్రమం ముమ్మరం చేశారు. అలాగే మండలంలో లుబుర్తి, గింజర్తి, తోకకుల గెడ్డ, కించవానిపాలెం, చీడిపాలెం, మల్లికార్జునస్వామి, బూదరాళ్ల తదితర చెక్‌డ్యామ్‌లు, చెరువులు, నీటి కుంటల్లో నీరు పుష్కలంగా చేరింది. దీంతో సాగునీటి బెంగ తీరినట్టేనని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. పల్లపు ప్రాంతాల్లో వరి నాట్లకు వీలుగా రైతులు దమ్ములు చేసే పనిలో నిమగ్నమైనారు. అలాగే ప్రకృతి అనుకూలించడంతో పత్తి, బర్లీ పొగాకు, ఇతరత్రా అపరాలను కూడా సాగు చేసేందుకు రైతులు సమాయత్తమయ్యారు.

వరి నారుకు అగ్గి తెగులు



నాట్లు వేస్తున్న సమయానికి వరినారుకు అగ్గి తెగులు సోకడం రైతులకు రుచించడం లేదు. సకాలంలో వర్షాలు కురవని కారణంగా వరి నాట్లు వేయడంలో ఆలస్యం జరిగింది. దీంతో వరి నారును రైతులు పట్టించుకోవడం మానేశారు. ఈ క్రమంలో నారుకు అగ్గి తెగులు సోకింది. దీని నివారణ చర్యలపై రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఈ తెగులు నివారణ చర్యలపై వ్యవసాయశాఖ అధికారులు తగిన సలహా సూచనలు అందించి పైరును కాపాడాలని వారు కోరుతున్నారు.

శిథిలావస్థలో ఎం.కోడూరు వంతెన



మాడుగుల రూరల్ : మండలంలోని ఎం.కోడూరులో తాచేరు ఏటిప్రవాహంపై నిర్మించిన వంతెన గోతులు పడి శిథిలావస్థకు చేరుకుంది. చాన్నాళ్ల కిందట నిర్మించిన వంతెన కావడంతో ఇరువైపులా రక్షణ కమ్ములు విరిగిపోయి ప్రమాదకరంగా మారింది. కొద్దిపాటి వర్షాలు కురిసినా వర్షపు నీరు వంతెనపై ఏర్పడిన గోతుల్లో చేరడంతో రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎం.కోడూరు గ్రామస్థులతో పాటు కాశీపురం, తాటిపర్తి, శంకరం తదితర గిరిజన గ్రామాల వారికి ఈ వంతెనే ప్రధాన మార్గం. ఆయా గ్రామాల వారు పనుల నిమిత్తం మండల కేంద్రమైన మాడుగులకు వస్తుంటారు. ప్రతి సోమ, గురువారాల్లో మాడుగులలో జరిగే వారపు సంతకు ఆయా గ్రామాల రైతులు పండించిన కాయగూరలు, ఆకుకూరలను సైకిళ్ల, ద్విచక్రవాహనాలపై తీసుకు వస్తుంటారు.

గోతులతో శిథిలమైన వంతెనపై రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెనకు మరమ్మతు చేపట్టాలని కోరుతున్నారు

ఘనంగా టంగుటూరి ప్రకాశం జయంతి

మాడుగుల: ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి సేవలు మరువలేనివని స్థానిక తహసీల్దార్ పి.శేషశైలజ అన్నారు. ప్రకాశం పంతులు 145వ జయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి శేషశైలజ తదితరులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

చీడికాడలో....

చీడికాడ: నీతి నిజాయితీకి మారుపేరు టంగుటూరి ప్రకాశంపంతులు అని జైత వరం చైతన్యశ్రీ విద్యాలయం కరస్పాండెంట్ ఎస్.రమణబాబు అన్నారు. ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేటి యువవత ప్రకాశంపంతులేను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాయుడు, రత్నం, జ్యోతి, దేవి తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరనున్న వెయ్యి చేతుల గణనాథుడు

ధరణి రక్షతి రక్షితః పేరుతో గణేష్ ఉత్సవాల నిర్వహణ



దేవరాపల్లి: వినాయక చవితికి వెయ్యి చేతుల గణనాథుడు రూపు దిద్దు కుంటున్నాడు. ధరణి రక్షతి రక్షితః పేరుతో భూతాపాన్ని తగ్గించే ప్రక్రియలో భాగంగా దేవరాపల్లికి చెందిన ఈర్నె రాకేష్ వినూత్న కార్యక్రమాన్ని చేపడుతున్నారు. అందులో భాగంగా ఈ నెల 29న రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకూ ప్రతి ఇంటిలో స్వచ్ఛందంగా విద్యుత్ సరఫరా నిలిపివేయాలని ఆయన కోరుతున్నారు. ఇదే నినాదంతో స్థానిక జూనియర్ కళాశాల పక్కన ఉన్న ఖాళీ స్థలంలో 30 అడుగుల వెయ్యి చేతుల భారీ మట్టి గణనాథుడు కొలువుదీరనున్నాడు. ఈ విగ్రహం తయారీ తుది దశకు చేరుకుంది. కోల్‌కతాకు చెందిన కోకన్ డిండా అనే శిల్పి దీన్ని రూపొందిస్తున్నారు. విగ్రహ తయారీలో 60శాతం వరకూ ఎండుగడ్డిని వినియోగించారు. దీంతోపాటు మట్టి, గోగునార, సరుగుడు కర్రలు, పురికొస వినియోగిస్తున్నారు. ఉత్సవాలను 15రోజులపాటు నిర్వహించనున్నట్లు రాకేష్ తెలిపారు.

ఘాట్‌రోడ్డు జంక్షన్‌లో చురుగ్గా రోడ్డు మరమ్మతు పనులు

మాడుగుల రూరల్ : ఇటు మండలానికి అటు ఏజెన్సీ ప్రాంతాలకు ముఖద్వారమైన ఘాట్‌రోడ్డు జంక్షన్‌లో ప్రస్తుతం రోడ్డు మరమ్మతు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. రూ.60 లక్షల ఆర్ అండ్ బీ నిధులతో మరమ్మతు పనులు ప్రారంభించారు. జంక్షన్ నుంచి పాడేరు వైపు వెళ్లే రోడ్డు పూర్తిగా గోతులు పడింది. కాలువలు పూడుకుపోవడం, కల్వర్టు శిథిలమైపోవడంతో కాలువల్లో మురుగు నిలిచిపోయింది. దీంతో ఇళ్లలోని వాడుకనీరు, వర్షపునీరు రోడ్డుపైనే నిలిచి రోడ్డు పూర్తిగా గోతులు పడింది. జంక్షన్‌లో మాడుగుల, కోటపాడు, వాడపాడు వైపు వెళ్లే మార్గాలు కూడా గోతులు పడటంతో కొంతమేర తొలగించి ఎత్తు పెంచి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఆర్ అండ్ బీ అధికారులు తెలిపారు. జంక్షన్‌లో కేవలం పాడేరు వైపు వెళ్లే రోడ్డుమార్గంలో మాత్రమే మురుగునీటి కాలువలు ఉన్నాయని, మిగిలిన మాడుగుల, కోటపాడు, వాడపాడు రోడ్డు మార్గాల్లో కూడా కాలువలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.



మరమ్మతు పనులు జరుగుతున్న దృశ్యం

6 నుంచి చెత్త నుంచి సంపద తయారీపై శిక్షణ

చీడికాడ: చెత్త నుంచి సంపద తయారీపై ఐదు మండలాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యదర్శులకు స్థానిక రాష్ట్ర రిసోర్సు కేంద్రంలో వచ్చే నెల 6 నుంచి 16 వరకూ శిక్షణ ఉంటుందని ప్రోగ్రాం డీఆర్పీ వి.ప్రసాద్ తెలిపారు.

బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, చీడికాడ, దేవరాపల్లి, చోడవరం, మాడుగుల, బుచ్చెయ్యపేట మండలాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని అన్నారు. స్వచ్ఛభారత్‌లో ప్రజాప్రతినిధులు, కార్యదర్శుల పాత్రపై చర్చిస్తామన్నారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



మాడుగుల: పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ వినాయక ఉత్సవాల్లో మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని తహసీల్దార్ పి.శేషశైలజ అన్నారు.

భారత నిర్మాణ సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధి భమిడిపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి మాట్లాడుతూ జిల్లేడు వినాయకుడిని కూడా పూజించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ దేముడునాయుడు, పంచాయతీ కార్యదర్శి దేముడునాయుడు, కళాశాల ఛైర్మన్ దేవరాపల్లి శ్రీను, సమరసత సేవాసంఘం కార్యదర్శి సన్యాసిశెట్టి, గౌరీపట్నపు మహేష్ కుమార్, చక్రధరమహంతి మధు తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరోజు సహకరించండి : ఎంపీపీ భాస్కరరావు

దేవరాపల్లి: మండల కేంద్రంతో పాటు మిగతా గ్రామాల్లో భూతాపాన్ని తగ్గించడంలో భాగంగా ఈ నెల 29న విద్యుత్ సరఫరాను గంటసేపు స్వచ్ఛందంగా నిలుపుదల చేయాలని ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు కోరారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. విచ్చలవిడిగా విద్యుత్ వాడకం పెరగడంతో స్థానిక రాజరాజేశ్వరి కేబుల్ నెట్ వర్క్‌కు చెందిన ఈర్నె రాకేష్ ధరణి రక్షతి రక్షితః పేరుతో భూతాపాన్ని తగ్గించడానికి చేపట్టిన కార్యక్రమానికి మద్దతు తెలుపుతున్నామన్నారు. పూడి సత్యారావు, సోమిరెడ్డి గోవింద, చల్లా తాతయ్యలు పాల్గొన్నారు.

కౌలు రైతుల గ్రూపులకు రుణాలు

రోలుగుంట : మండలంలోని కౌలు రైతులు గ్రూప లుగా ఏర్పడితే ఆయా గ్రూపులకు రుణాలందజేస్తామని నర్సీపట్నం డివిజన్ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వి.మోహన్‌రావు అన్నారు. బుధవారం ఆయన స్థానిక వ్యసాయ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. పలు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 126 మంది కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు ఇచ్చామని, ప్రస్తుతం మూడు గ్రుపులకు సంబంధించిన 15 మంది కౌలు రైతులకు రూ.1.5 లక్షల వంతున రుణంగా ఇచ్చామన్నారు. డివిజన్‌లో 80 శాతం వరి నాట్లు పూర్తయ్యాయని, రోలుగుంట మండలానికి సంబంధించి 1018 ఎకరాల్లో పూర్తయ్యాయన్నారు. అలాగే డివిజన్ వ్యాప్తంగా 7213 హెక్టార్లలో ఈ క్రాప్ నమోదైందని, రోలుగుంట మండలంలో శతశాతం పూర్తయిందన్నారు.

చంద్రన్న వైద్య శిబిరాలకు విశేష స్పందన

చీడికాడ: మండలంలోని మంచాల, శిరిజాం గ్రామాల్లో బుధవారం జరిగిన చంద్రన్న వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించింది. 104 ద్వారా జరిగిన ఈ శిబిరంలో మంచాలలో 45మందికి, శిరిజాంలో 52 మందికి తనిఖీలు చేశారు. వీరిలో అత్యధికంగా బీపీ, షుగర్ పేషెంట్లు అత్యధికంగా ఉన్నారని వైద్యాధికారి సంతోష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ నాగరాజు, ఎల్‌టీ రాజాబాబు, స్టాఫ్‌నర్సు సంతోషికుమారి, ఆశ వర్కర్లు సేవలందించారు.



కోనాంలో పశువైద్య శిబిరానికి స్పందన

చీడికాడ: మండలంలోని కోనాంలో బుధవారం పశువైద్య శిబిరం జరిగింది. జిల్లా పశుగణాభి వృద్ధి సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో ఖండివరం పశువైద్యాధికారి బోకం ప్రసన్న స్వామి పశువులకు పరీక్షలు జరిపారు. ఎనిమిది పశువులకు గర్భకోశ వ్యాధులకు వైద్య పరీక్షలు చేయగా, ఏడింటికి చూడి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పెయ్యిలకు నట్టల నివారణ మందులు వేశారు. డీఎల్‌డీఏ ఏరియా మేనేజర్ కె.త్రినాథ్, కోనాం గోపాలమిత్ర వంటాకు నరసింహానాయుడు, రైతులు పాల్గొన్నారు.

చోడవరం ఫోన్ నెంబర్లు

పోలీస్‌స్టేషన్	08934-245033
ఎంపీడీఓ	9959550097
తహసీల్దార్	8500632088

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	జయ జానకి నాయక
శ్రీసాయిలక్ష్మి	నేనే రాజు.. నేనే మంత్రి
సాయిలక్ష్మి(ఏసీ) లై	
పూర్ణ	వివేకం

చెత్త నుంచి సంపద తయారీలో అధికారుల పాత్ర కీలకం

వర్మీకంపోస్ట్ తయారీ పోగ్రాం డీఆర్‌పీ వరప్రసాద్

చీడికాడ: చెత్త నుంచి సంపద తయారీలో మండల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారుల పాత్ర కీలకమని ప్రోగ్రాం జిల్లా రిసోరు స్పర్సన్ వి.వరప్రసాద్ అన్నారు. మండల కేంద్రం చీడికాడలో చెత్త నుంచి సంపద తయారీ రాష్ట్ర రిసోర్సు కేంద్రంలో బుధవారం చోడవరం, మాడుగుల మండల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులకు ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలను చెత్తరహిత కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు సంయుక్తంగా కృషి చేయాలన్నారు. దీనిపై గ్రామాల్లో ప్రతి ఒక్కరినీ చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.మాడుగుల ఎంపీపీ ఓంద్రు గంగమ్మ మాట్లాడుతూ, చెత్తసంపద తయారీతో ప్రంచాయతీలకు ఆదాయం సమకూరుతుందన్నారు. మాడుగుల మండలంలో ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయాన్ని వివరించి చీడికాడను స్పూర్తిగా తీసుకుని కేంద్రాల నిర్మాణాలకు కృషి చేస్తామన్నారు. అంతకు ముందు గ్రామంలో తడి, పొడి చెత్తలను వేరుచేసి చెత్తబండిలో వేసే విధానం, వర్మీకంపోస్టు తయారీ, ప్లాస్టిక్, గాజుపెంకులను తయారు చేసే విధానాలను పరిశీలించారు. చోడవరం, మాడుగుల ఎంపీడీవోలు జీవీ చిట్టిరాజు, డేవిడ్‌రాజు, ఫీల్డ్ టెక్నికల్ కోఆర్డినేటర్ అర్జున, ఉపసర్పంచ్ యర్రా అప్పారావు, చీడికాడ, చోడవరం, మాడుగుల ఈవోపీఆర్‌డీలు బి.చైతన్య, ఆంజనేయులు, కొంకి అప్పారావు, ఎంఈవో అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.



వర్మీకం పోస్టును పరిశీలిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవోలు

- శిథిలమైన పాఠశాల భవనాలు
- ఆందోళన చెందుతున్న ఉపాధ్యాయులు
- తొలగించాలని కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు



ఎప్పటికైనా ప్రమాదమే..!

చోడవరం రూరల్: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో పాత భవనాలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారాయి. దీంతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ శిథిల భవనాల వైపు విద్యార్థులు ఆడుకొనేందుకు వెళుతున్నారని, దీంతో భోజన విరామ సమయాల్లో వారిని కాపలా కాయాల్సి వస్తుందని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ఏ క్షణంలో ఏ భవనం కూలిపోతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఆవరణలో పాడుబడిన భవనాలను తొలగించాలని కోరుతున్నారు. మండలంలో సుమారు 33 పాఠశాలల్లో ప్రమాదకరంగా భవనాలు ఉండగా, వాటిలో 11 శిథిల భవనాలను ఇప్పటి వరకూ తొలగించారు. మరో 22 భవనాలను తొలగించాల్సి ఉంది. దీనిపై మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా సంబంధిత శాఖల వద్ద ప్రత్యేక నిధులు లేకపోవడంతో సమస్య పరిష్కారం కావడం లేదని ఎంఈవో పి.అచ్యుతరావు, పూర్వపు ఎంఈవో జీజే.సుందర్‌సింగ్ తెలిపారు. పాఠశాలల ఆవరణలో శిథిల భవనాల వల్ల ప్రమాదాలకు ఆస్కారమే కాకుండా స్థల సమస్య వల్ల కొత్త భవనాల నిర్మాణాలకు అవకాశం ఉండటం లేదని, శిథిలమై నిరుపయోగంగా ఉన్న భవనాల వల్ల విద్యార్థులకు అవసరమైన ఆటస్థలం లేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు ఉపాధ్యాయులంటున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి శిథిల భవనాల కూల్చివేతకు చర్యలు తీసుకోవాలని గజపతినగరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏఎస్ఎస్ గోపాలాచార్యులు, లక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కె.రమణబాబుసహా పలు పాఠశాలల ఉపాధ్యాయులు కోరుతున్నారు.



గజపతినగరం, లక్కవరంలలో శిథిలమైన ప్రాథమిక, ఉన్నత పాఠశాలల భవనాలు

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి : ఎంఈవో

చోడవరం: మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టేలా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని ఎంఈవో అచ్యుతరావు సూచించారు. మండలంలోని గౌరీపట్నం స్కూల్‌ను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం తీరును పరిశీలించారు. అనంతరం 7వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల పాఠాన్ని బోధించారు. ప్రాథమిక పాఠశాలకు వెళ్లి అక్కడ నాలుగో తరగతి విద్యార్థులను పలు పాఠ్యాంశాలపై ప్రశ్నించారు. అనంతరం స్థానిక సర్పంచ్ పల్లేల వరహాలబాబును కలిసి గ్రామంలోని పాఠశాలల్లో మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం గౌరీపట్నం స్కూల్ అప్‌గ్రేడ్‌కు సంబంధించి ప్రతిపాదన పంపించాలని పాఠశాల హెచ్‌ఎంను ఎంఈవో ఆదేశించారు.

వడ్డిపలో తాగునీటి కోసం ఇక్కట్లు

రోలుగుంట : మండలంలోని వడ్డిపలో రక్షిత నీటి పథకానికి నీటి సరఫరా లేక ఐదు రోజులుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పైపులైన్లు మరమ్మతుకు గురి కావడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. పంచాయతీ అధికారులు స్పందించి తక్షణమే మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. చేయించి పునరుద్దరించాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

రహదారుల వెంబడి మొక్కల పెంపకం

చోడవరం: మండలంలో 11 కిలోమీటర్ల మేర రహదారుల పక్కన మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించినట్టు వెలుగు ఏపీఎం ఆదినారాయణ తెలిపారు. బుధవారం గజపతినగరం గ్రామంలో రహదారి పక్కన స్థానిక సర్పంచ్ కనిశెట్టి సత్యవతి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు మజ్జి దేవానంద్, శేషు తదితరులు పాల్గొన్నారు.



గజపతినగరంలో మొక్క నాటుతున్న సర్పంచ్ సత్యవతి

కాలువలో ఇరుక్కుపోయిన ఆవు

ఎక్కవేటర్ సహాయంతో రక్షించిన అగ్నిమాపక సిబ్బంది

చోడవరం: ప్రమాదవశాత్తూ కాలువలో ఇరుక్కుపోయి బయటకు రాలేకపోయిన ఓ ఆవును బుధవారం సాయంత్రం స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది కలిసి రక్షించారు. పట్టణంలోని కో ఆపరేటివ్ కాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయ ఎదురుగా ఉన్న మార్గంలో రహదారి పక్కన ఉన్న కాలువలో బుధవారం సాయంత్రం ఓ ఆవు పడిపోయింది. కాలువ ఇరుకుగా ఉండడంతో బయటకు రాలేక నానా అవస్థలూ పడుతుండడాన్ని గమనించిన స్థానికులు ఆవును కాలువ నుంచి బయటకు తెచ్చేందుకు ప్రయత్నించారు. ఈలోగా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి తాళ్లతో దానిని బయటకు లాగేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఆవు అవస్థను చూసి చలించిపోయిన కొందరు ఎక్స్‌కవేటర్‌ను రప్పించడంతో ఎక్స్‌కవేటర్‌తో కాలువను వెడల్పు చేసి ఆవును బయటకు తీశారు.



తాళ్లతో రక్షించేందుకు చేస్తున్న ప్రయత్నం

కోరమాండల్ ఫెర్టిలైజర్స్‌లో ఉద్యోగాలకు నేడు ఎంపిక

చోడవరం: గాజువాక ప్రాంతంలోని కోరమాండల్ ఫెర్టిలైజర్ కంపెనీలో ఉద్యోగాల కోసం గురువారం స్థానిక ఫోర్ ఎస్ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు కళాశాల చైర్మన్ నాగిరెడ్డి స్వామినాయుడు తెలిపారు. అభ్యర్థులు 2017 నాటికి బీఎస్సీ ఎంపీసీలో 50 నుంచి 60శాతం మార్కులతో పాసై ఉండాలని, సూచించారు. అర్హత కలిగిన అభ్యర్థులు గురువారం నేరుగా కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. ఇతర వివరాల కోసం 9885114433, 9000728808 నెంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

ఏడమ్స్ విద్యార్థుల పర్యావరణ బాట

మట్టి వినాయకుడినే పూజిస్తామని ప్రతిన

చోడవరం: పట్టణానికి చెందిన ఏడమ్స్ పాఠశాల విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారు చేశారు. పర్యావరణానికి హానికలిగించే రంగుల విగ్రహాల వాడకం వల్ల అనర్థాలు కలిగే అవకాశం ఉన్నందున అందరూ మట్టి విగ్రహాలను వినియోగించాలని పాఠశాల డైరెక్టర్ బద్రిమహంతి వెంకటరావు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో నాలుగు అడుగుల మట్టి విగ్రహాన్ని తయారు చేయించారు. ప్రిన్సిపాల్ సిరికి రవిసంతోష్, హెచ్‌ఎం వీవీ సుబ్బారావు



మట్టి విగ్రహాలనే ఉపయోగిస్తామంటూ ప్రతిన చేస్తున్న ఏడమ్స్ విద్యార్థులు

ఉచితంగా మొక్కల పంపిణీ

చోడవరం: పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు తెలిపారు. పట్టణ శివారు పీఎస్‌పేటలో బుధవారం షణ్ముఖసాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానికులకు ఉచితంగా మొక్కలను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన విశాఖ డెయిరీ ఉద్యోగి పాచిల సతీష్ సంస్మరణ సభ ఈసందర్భంగా స్వచ్ఛంద సంస్థ ఈ విధమైన కార్యక్రమం ఏర్పాటు చేయడాన్ని ఎమ్మెల్యే అభినందించారు. గోవాడ షుగర్స్ చైర్మన్ గూనూరు మల్లునాయుడు, సంస్థ నిర్వాహకుడు పాచిల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

రోలుగుంట : వినాయక ఉత్సవాల నిర్వహణకు అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని ఎస్ఐ హరికృష్ణ తెలిపారు. నవరాత్రులను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు. మండపాల్లో మైక్ ఏర్పాటు కోసం నర్సీపట్నం ఏఎస్పీ కార్యాలయంలో అనుమతులు తీసుకోవాలన్నారు. దానికి సంబంధించి రూ.100 చలానా జమ చేయాలన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఉత్సవాలు నిర్వహించినా, అశ్లీల నృత్యాలు ప్రదర్శించినా అటువంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మరుగుదొడ్ల వివరాలను సేకరించాలి

బుచ్చెయ్యపేట : మండలంలో అనుమతులున్న నిర్మాణాలతో పాటు అనుమతులు మంజూరు కాకపోయినా నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్ల వివరాలను సేకరించాలని వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు పంచాయతీ కార్యదర్శులను కోరారు. ఆయన బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలో నిర్మించిన నూతన ఐఎస్ఎల్‌లకు బిల్లులను చెల్లించేందుకు జిల్లా అధికారులు సుముఖత వ్యక్తం చేసినందున ఆన్‌లైన్‌లో నమోదైన నిర్మాణాలతో పాటు ఆన్‌లైన్‌లో పేర్లు లేకుండా నిర్మించిన మరుగుదొడ్ల వివరాలను సేకరించాలన్నారు. ఎంపీడీవో టి.కొండలరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ సుబ్బలక్ష్మి, మండల ఇంజనీర్ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోల ఫోన్ నంబర్లు

నర్సీపట్నం	9849900151
గొలుగొండ	9000013921
నాతవరం	9000013925
మాకవరపాలెం	9000013920

శ్రీకన్య - ఫిదా
కన్య - దర్శకుడు
కన్యమినీ - వశం
సాయిశ్రీకన్య - ఇదేమి! దెయ్యం
రాజుమూవీమ్యాక్స్ - నక్షత్రం
బంగార్రాజు - గౌతమ్‌నందా

టీడీపీ అభివృద్ధికి గ్రామ కమిటీలే కీలకం

గొలుగొండ: టీడీపీ అభివృద్ధికి గ్రామ కమిటీలే కీలకమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. విజయనగరం జిల్లాలో టీడీపీ గ్రామ, మండల కమిటీలు బుధవారానికి మూడు రోజుల శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఫోన్‌లో టీడీపీ మండల అధ్యక్షుడు అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి కమిటీలు సైనికుల్లా పనిచేయాలన్నారు.

ఖరీఫ్‌పై రైతులకు అవగాహన అవసరం

గొలుగొండ: ఖరీఫ్‌పై రైతులు అవగాహన చేసుకోవాలని వ్యవసాయాధికారి మధుసూదనరావు అన్నారు. బుధవారం మండలంలోని రావణాపల్లి గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ సాగుపై అవగాహనతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించవచ్చునన్నారు.

చవితి వేడుకల నిర్వహణకు అనుమతి తప్పనిసరి

కేడీపేట ఎస్‌ఐ ఎస్.రమేష్


విలేకర్లతో మాట్లాడుతున్న కేడీపేట ఎస్‌ఐ రమేష్

కృష్ణాదేవిపేట: వినాయక చవితి వేడుకలు నిర్వహించడానికి ఒక్క రోజు ముందు విధిగా అనుమతులు తీసుకోవాలని కృష్ణాదేవిపేట ఎస్‌ఐ ఎస్.రమేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పోలీసుల అనుమతులు లేకుండా ప్రతిమలను ఏర్పాటు చేయకూడదన్నారు. వినాయక మండపాల వద్ద వినియోగించే మైకులకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులను పొందాలన్నారు. ప్రజల నుంచి బలవంతపు చందాలను వసూలు చేసినట్టయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

వ్యాయామాలతో పోలీసులకు విధి నిర్వహణలో గుర్తింపు

కొయ్యూరు సీఐ ఉదయ్‌కుమార్


ఎస్‌ఐలు, సిబ్బందితో వ్యాయామాలు నిర్వహిస్తున్న సీఐ

కృష్ణాదేవిపేట: వ్యాయామాలతో పోలీసులు విధి నిర్వహణలో గుర్తింపు పొందగలరని కొయ్యూరు సీఐ పి.వి.ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం కొయ్యూరు సర్కిల్ ఉన్న ఎస్‌ఐలు, సిబ్బందితో వ్యాయామాలను నిర్వహించారు. తొలుత రన్నింగ్ శిక్షణలో నేర్చుకున్న వ్యాయామాలు ఇక్కడ మళ్లీ చేశారు.ఎస్‌ఐలు రమేష్, శ్రీనివాసరావు, రుక్మంధరరావు, ఏఎస్‌ఐలు రమణ, రాజారావు,అప్పారావు, పడాల్ పాల్గొన్నారు.

జోరుగా వినాయక ప్రతిమల అమ్మకాలు

కృష్ణాదేవిపేట: వినాయక ప్రతిమల అమ్మకాలు జోరందుకున్నాయి. స్థానికంగా చేసిన విగ్రహాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన విగ్రహాలను అమ్మేందుకు సిద్ధం చేశారు. ఇప్పటికే పాతకృష్ణాదేవిపేట, చోద్యం, నాగాపురం, మల్లంపేట, గొలుగొండ, జోగంపేట, శరభన్నపాలెం, కొయ్యూరు తదితర గ్రామాల ప్రజలు భారీ విగ్రహాలకు అడ్వాన్స్‌లు ఇచ్చి విగ్రహాలను బుక్ చేసుకోగా కొంతమంది విగ్రహాలను పట్టుకొనిపోతున్నారు.

అధ్వానంగా నాడప్ కంపోస్టు యార్డులు

- రైతులకు అవగాహన లేక నిరుపయోగం
- నిధులు వృథా అయినా పట్టించుకోని అధికారులు


మునిసిడిపాలెంలో కర్రలతో ఉన్న నాడప్ కంపోస్టుయార్డు


జి.కోడూరులో తాటి కమ్మలతో ఉన్న నాడప్ కంపోస్టుయార్డు

మాకవరపాలెం: మండలంలో సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవడానికి ప్రభుత్వం నిర్మించిన నాడప్ కంపోస్టు యార్డులు అధ్వానంగా తయారయ్యాయి. మండలంలో సుమారు 700 నాడప్ కంపోస్టులు నిర్మించారు. గ్రామాల్లో చోటా నాయకులు కాంట్రాక్టరుగా తయారై నాడప్ కంపోస్టులను ఇష్టారాజ్యంగా నిర్మించారు. జి.కోడూరు,రామన్నపాలెం, పెద్దిపాలెం, బూరుగుపాలెం, లచ్చన్నపాలెం, పాపయ్యపాలెం, ముసిడిపాలెం గ్రామాల్లో ఈ కంపోస్టులను నిర్మించారు. వీటిపై ఇప్పటికి రైతులకు అవగాహన కల్పించకపోవడంతో రైతులు వాటిని పూర్తిగా వదిలివేశారు.దీనికి తోడు వాటిని ఎరువులకు కాకుండా వాటికి భిన్నంగా రైతులు వాడుతున్నారు.మండలంలో నిర్మించిన 700 నిర్మాణాల్లో ఇప్పటివరకు 100 కంపోస్టులు మాత్రమే పనిచేస్తు న్నాయి.

మిగిలినవి అన్నీ వృథాగానే ఉన్నాయి. బూరుగుపాలెంలో అప్పడే కొన్ని చోట్ల బీటలు వారుతున్నాయి,కోడూరు,ముసిడిపాలెం గ్రామాల్లో కర్రలు వేసేందుకుగాను కంపోస్టులు ఉపయోగపడుతున్నాయి. ఒకో నాడప్ కంపోస్టు తొమ్మిది వేల రూపాయలతో నిర్మించి చివరకు వాటిని పూర్తిగా నిరుపయోగంగా వదలి వేయడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉపాధి హామీ పథకం అధికారులు రైతులకు సూచనలు ఇచ్చి నాడప్ కంపోస్టులను అచరణ లోకి వచ్చేలా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

చెత్త నుంచి సంపద తయారీపై అవగాహన

గొలుగొండ: చెత్త నుంచి సంపద తయారీపై అధికారులు అవగాహన చేసుకోవాలని జిల్లా మానవ వనరుల రిసోర్స్ పర్సన్ నాగలక్ష్మి అన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద బుధవారం గూడెంకొత్తవీధి, రావికమతం మండలాలకు చెందిన అన్ని శాఖల అధికారులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, గ్రామ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్మాణానికి జనాభా ప్రాతిపదికన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులు మంజూరుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గ్రామాల్లో తడి, పొడి చెత్తను సేకరించి తద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూరేవిధంగా చర్యలు చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనా. దికారి రవికుమార్, ఈవోపీఆర్‌డీ త్రిమూర్తులు పాల్గొన్నారు.


అధికారులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారులు

తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి


పోస్టాఫీస్ ఎదుట ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

నర్సీపట్నం టౌన్: తపాలాశాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని శారదానగర్‌లో గల తపాలాశాఖ ఉద్యోగులు బుధవారం కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ నర్సీపట్నంశాఖ కార్యదర్శి ఎన్.రవిచంద్ర మాట్లాడుతూ తపాలాశాఖ ఉద్యోగుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందన్నారు. కమలేష్ చంద్ర కమిటీ రిపోర్ట్‌ను వెంటనే అమలుపర్చాలని డిమాండ్‌చేశారు. తపాలాశాఖలో అన్ని విభాగాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తపాలాశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా 'టంగుటూరి' జయంతి

నర్సీపట్నం రూరల్: మండలంలోని ధర్మసాగరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణారావు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. సహ ఉపాధ్యాయులు పి.త్రినాథ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.


టంగుటూరికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మున్సిపల్ కార్యాలయ పనులు వేగవంతం చేయాలి

నర్సీపట్నం టౌన్: మున్సిపల్ కార్యాలయ ఆధునికీకరణ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. బుధవారం కార్యాలయంలో జరుగుతున్న పనులను కమిషనర్ జె.సురేంద్రతో కలసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ కార్యాలయ ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే అధికారుల గదులకు సంబంధించి కిటీకీలు, తలుపులు కొత్తవి అమర్చారన్నారు. కమిషనర్ విధులు నిర్వర్తించే గదిని సైతం తీర్చిదిద్దారన్నారు. ఆవరణలో గచ్చులు, కార్యాలయంలో లోపల టైల్స్‌తో వేసే గచ్చులు ప్రక్రియ జరుగుతోందన్నారు. పౌరుల సౌకర్యార్థం షెడ్‌ను నిర్మించి కుర్చీలను అమర్చామన్నారు.

ఇండియన్ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మరిన్ని సేవలు

నర్సీపట్నం: పట్టణంలోని ఇండియన్ బ్యాంకులో వినియోగదారుల దినోత్సవం బుధవారం అట్టహాసంగా జరిగింది. బ్రాంచి మేనేజర్ ఆర్.ఆనంద్ మాట్లాడుతూ బ్యాంకు ఇప్పటివరకు సాధించిన విజయాలను ఖాతాదారులకు వివరించారు. పెద్దనోట్లు రద్దు తరువాత ఖాతాదారులకు సిబ్బంది అందించిన సేవలు ఎనలేనివని విశాఖడెయిరీ డైరెక్టర్ సూర్యనారాయణ, ఛార్టర్డ్ అకౌంటెంట్ జె.వి.ఎన్.జోగారావులు కొనియాడారు.

ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించాలి

నర్సీపట్నం టౌన్: ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించాలని మండల విద్యాశాఖాధికారిణి జి.సాయిశైలజ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో ఉండాల్సిన అన్ని సదుపాయాలు ఉండాలన్నారు. అనంతరం పాఠశాలలకు సంబంధించిన గుర్తింపు పత్రాలను పరిశీలించారు.

సినిమా గైడ్

గౌతమ్ : లై
సూర్యమహల్ : జయ జానకి నాయక
సాయిమహల్ : నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీ (ఏసీ) : ఫిదా

గణపతి మట్టి విగ్రహాలు సిద్ధం


మట్టి విగ్రహాలు తయారు చేస్తున్న దృశ్యం


మార్కెట్‌కు తరలిస్తున్న విగ్రహాలు



పాయకరావుపేట : పాయకరావుపేట పరిసర ప్రాంతాల్లో వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలు సిద్ధమయ్యాయి. ప్రజల స్తోమతను బట్టి కొనుగోలు చేసుకునే వీలుగా స్థానిక మంగవరం రోడ్డులోని కుమ్మరివీధిలో సుమారు 50 కుటుంబాలు చిన్న సైజు నుంచి పది అడుగుల వరకు మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నాయి. మట్టితో చేసే విగ్రహాలు మాత్రం నాలుగు అంగుళాల నుంచి రెండున్నర అడుగుల వరకు మాత్రమే తయారు చేస్తున్నారు. ప్రజలను ఆకర్షించేందుకు కొత్త కొత్త రూపాల్లో వినాయక విగ్రహాలను మట్టితో తయారు చేయడం ఇక్కడివారికి వెన్నతో పెట్టిన విద్య. పాయకరావుపేట పట్టణంలో గత నెల రోజులుగా విగ్రహాలు తయారీలో నిమగ్నమైన తయారీదారులు వినాయక చవితి దగ్గర పడుతుండడంతో తయారైన విగ్రహాలను ఆర్డర్లు ఇచ్చిన వారికి డెలివరీ చేస్తున్నారు. పట్టణానికి చెందిన కొంతమంది కుమ్మర్లతోపాటు రాజస్థాన్ నుంచి పట్టణానికి వచ్చిన కొన్ని కుటుంబాలు గత కొన్నేళ్లుగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో రెండు నుంచి పది అడుగుల వరకు భారీ సంఖ్యలో వినాయక విగ్రహాలు తయారుచేసి అమ్మకాలు సాగిస్తున్నారు. ఈ విగ్రహాలు పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగిస్తున్నాయని తెలిసినా పట్టించుకున్నవారు లేకపోవడం విశేషం.

మట్టి బొమ్మలకే గిరాకీ



మేము ప్రతి ఏటా మట్టి గణేశుడి విగ్రహాలనే తయారు చేస్తున్నాం. అత్యధికులు మట్టి విగ్రహాలనే కొనుగోలు చేస్తున్నారు. అయితే ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు కూడా అమ్మడం వల్ల మాకు కొత్త నష్టం జరుగుతుంది. **అనకాపల్లి నూకరాజు, పాయకరావుపేట**

మట్టి విగ్రహాలనే తయారు చేస్తున్నాం



లాభం తక్కువైనా మట్టి విగ్రహాలనే తయారు చేస్తున్నాం. ఈ ఏడాది మట్టి రేట్లు పెరగడం వల్ల ఇంట్లో అందరు కష్టపడితే కూలి మాత్రమే వస్తోంది. అయినా మొదటి నుంచి అలవాటు వల్ల వీటిని తయారు చేసి విక్రయిస్తున్నాం. **కొప్పాక అప్పారావు, పాయకరావుపేట**

నేడు సత్తెమ్మతల్లి పండుగ

నక్కపల్లి : ఉపమాక, నక్కపల్లి పరిసర గ్రామాల ప్రజలకు ఇలవేల్పుగా ఉన్న ఉపమాక సత్తెమ్మతల్లి అమ్మవారి జాతర గురువారం జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు. ఏటా ఆగస్టు 23న ఆలయ వార్షికోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా అమ్మవారి పండుగ జరుగుతుంది. జడ్పీ కోఆప్షన్ సభ్యుడు కొప్పిశెట్టి కొండబాబు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయ ముఖద్వారాన్ని గురువారం ఉదయం ప్రారంభిస్తారని టీడీపీ నాయకుడు కొప్పిశెట్టి బుజ్జి, ఎంపీటీసీ సభ్యుడు హరిబాబు చెప్పారు.

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అనిత


టీడీపీ శ్రేణులతో మాట్లాడుతున్న అనిత

పాయకరావుపేట : కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత ప్రచారం నిర్వహించారు. బుధవారం కాకినాడ కార్పొరేషన్‌లో 26, 27 వార్డుల పార్టీ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని పార్టీ శ్రేణులతో చర్చించారు. ప్రచారంలో పాయకరావుపేట మండల టీడీపీ అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు తదితరులున్నారు.

టంగుటూరికి ఘన నివాళులు

నక్కపల్లి : నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఎంపీపీ లావణ్య, ఎంపీడీవో పిడుగు ఉమామహేశ్వరరావు, ఈవోఆర్‌డీ పీఎస్ కుమార్, మండల పరిషత్ చీఫ్ అడ్వయిజర్ కళ్లేపల్లి బాబ్జీరాజు తదితరులు టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కొప్పిశెట్టి హరిబాబు, బుజ్జి, దేవవరపు శివ, దార్ల కృష్ణ, వెదుళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెదదొడ్డిగల్లులో 'పొలం పిలుస్తోంది'

నక్కపల్లి : మండలంలోని పెదదొడ్డిగల్లు గ్రామంలో బుధవారం వ్యవసాయాధికారి పి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా అనకాపల్లి ఏరువాక కేంద్రం సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ భవానీ, విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ పి.బి.ప్రదీప్‌కుమార్ రైతులకు పలు సూచనలు చేశారు. వరి సాగుకు సంబంధించి చివరి దమ్ములో డీఏపీ 5 కిలోల, యూరియా 25 కిలోలు, పొటాష్ 15 కిలోలు వేయాలని సూచించారు. వరి దుబ్బుకట్టే సమయంలో 25 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్ వేయాలన్నారు. వరిలో ఆకుముడత నివారణకు మోనో క్రోటోఫాస్ 1.6 ఎంఎల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో పీ తాతాజీ రైతులు పాల్గొన్నారు.

26న పంచాయతీల్లో ప్రతిజ్ఞ

పాయకరావుపేట : క్విట్ ఇండియా ఉద్యమం చేపట్టి 75 ఏళ్లు కావస్తున్నందున మండలంలోని ప్రతి పంచాయతీలోని ఈ నెల 26వ తేదీన ప్రతిజ్ఞ కార్యక్రమం చేపడుతున్నట్టు ఈఓపీఆర్డీ పి.వెంకటనారాయణ తెలిపారు. భారతదేశం స్వాతంత్ర్యం కోసం చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమం చేపట్టి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నెల 26వ తేదీ వరకు రాష్ట్రంలో అన్ని పంచాయతీల్లో వివిధ కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గురు, శనివారాల్లో పాయకరావుపేట మండలంలోని 24 పంచాయతీల్లో సమావేశాలు నిర్వహించి క్విట్ ఇండియాపై ప్రసంగాలు, ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుందని తెలిపారు.

ఘనంగా కాశీనాయుడు జన్మదిన వేడుకలు


కాశీనాయుడుకి కేక్ తినిపిస్తున్న టీడీపీ శ్రేణులు

కోటవురట్ల: తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లాలం కాశీనాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం కోటవురట్ల జల్లూరు కాశీనాయుడు గెస్ట్‌హౌస్‌లో కార్యకర్తలు, నాయకులు ఆయనకు శుభాకంక్షాలు తెలిపారు. వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆయన కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు జీరెడ్డి నానిబాబు, వేచలపు భాస్కరరావు, తెలుగు యువత అధ్యక్షుడు సుంకర్‌బాబ్జి, మేకల గోవింద, కోటవురట్ల సర్పంచ్ గవ్వా గోవిందరావు, కాళ్ల శ్రీనివాసరావు, చౌడువాడ చిట్టిబాబు, సుంకపూర్ భాస్కరావు, యండపల్లి చంటి బోడపాలెం సత్యనారాయణ పాల్గొన్నారు.

రుణాల ఇంటర్వ్యూల షెడ్యూల్ మార్పు

పాయకరావుపేట : సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూల నిర్వహణకు ప్రకటించిన షెడ్యూల్‌ను మార్పు చేసినట్టు ఎంపీడీఓ ఎ.ఎ.సాంబశివరావు తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పాయకరావుపేటలోని ఎస్‌బీఐ, ఎస్‌బీఐ-2 పరిధిలో బీసీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఐఓబీ, ఏపీజీవీబీ(పాయకరావుపేట), ఏపీజీవీబీ(సత్యవరం) పరిధిలో ఎస్సీ, బీసీ రుణాలకు, ఏపీజీవీబీ(రాజుగారిబీడు)పరిధిలో ఎస్సీ, బీసీ, కాపు రుణాలకు ఆయా బ్యాంకుల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస. 28 ఉదయం 11 గంటలకు ఎస్‌బీఐ, ఎస్‌బీఐ-2 పరిధిలో కాపు సబ్సిడీ రుణాలకు మండల పరిషత్ కార్యాలయంలో, ఏపీజీవీబీ (పాయకరావుపేట), ఏపీజీవీబీ(సత్యవరం), ఐఓబీ పరిధిలోని కాపు రుణాలకు, అదేవిధంగా పాయకరావుపేట డీసీసీబీ పరిధిలోని ఎస్సీ, బీసీ, కాపు సబ్సిడీ రుణాలకు ఆయా బ్యాంకుల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

వర్షాకాలంలో నీటి కాలుష్యం నివారించాలి

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మానస


కిట్లు పంపిణీ చేస్తున్న ఏఈ మానస

నక్కపల్లి : వర్షకాలంలో నీటి కాలుష్యం నివారించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విరీతా మానస అన్నారు. బుధవారం స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కార్యాలయంలో పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాలకు చెందిన పంపు ఆపరేటర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో గ్రామాల్లో నీటి కాలుష్యం జరగకుండా, నీటి సరఫరా సక్రమంగా జరిగేలా ఆపరేటర్లు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా క్లోరోస్కోప్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.రాయవరం, నక్కపల్లి ఏఈలు కె.శ్రీనివాస్, జి.విరీతా మానస మాట్లాడుతూ పంప్ ఆపరేటర్లు విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు లేకుండా నీటి సరఫరా చేయాలని సూచించారు. సమావేశంలో డీఆర్‌పీ అనంతలక్ష్మి, పంపు ఆపరేటర్లు, బోరు మెకానిక్‌లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మూడు ఫిర్యాదులపై సిట్ విచారణ ప్రారంభం

పాయకరావుపేట : సిట్‌కి మండలం నుంచి వచ్చిన 19 ఫిర్యాదుల్లో మూడింటిపై రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. వీటిలో మండలంలోని పి.ఎల్.పురంలో సర్వే నం.171లోని 540 ఎకరాలు, రాజవరం రెవెన్యూలోని సర్వే నం.146, 126ల్లోని సుమారు 150 ఎకరాల భూములతోపాటు మండలంలోని గోపాలపట్నం ఆవ కాలువ ఆక్రమణలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై సిట్ విచారణ చేపట్టినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. పి.ఎల్.పురం భూములపై విచారణాధికారిగా నియమించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బరాజు ఆధ్వర్యంలో సర్వే, అటవీశాఖల అధికారుల భూములను పరిశీలించారని చెప్పారు. మిగిలిన రెండు ఫిర్యాదుల విచారణకు నియమించిన అధికారులు త్వరలో పాయకరావుపేట రానున్నారన్నారు. మిగిలిన 16 ఫిర్యాదులు స్థానికంగా పరిష్కరించే అవకాశముందని అధికారులు తెలిపారు.

నేడు ఒమ్మవరంలో మహాలక్ష్మి అమ్మవారి పండగ

ఎస్.రాయవరం : మండలంలోని ఒమ్మవరం గ్రామంలో గురువారం ఆ గ్రామ దేవత మహాలక్ష్మి అమ్మవారి పండగ ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం నుంచి రాత్రి వరకూ గ్రామంలో జాతర జరుగుతుంది. అమ్మవారికి కుంకుమపూజలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు చెప్పారు. జాతర సందర్భంగా గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. గ్రామంలో భారీ ఎత్తున అమ్మవారి ఊరేగింపు ఇతర కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.



సినిమా గైడ్

సీతాచిత్రమందిర్ - లై
తులసీ చిత్రమందిర్ - నేనే రాజు నేనే మంత్రి
పరమేశ్వరి - జయ జానకి నాయక

వట్టి మాటలు కట్టిపెట్టి

మట్టి మేలు తలపెడదాం!

- ఎలమంచిలి పట్టణంలో మట్టి విగ్రహాల పంపిణీ
- పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థలు

ఎలమంచిలి : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి పిలుపునిచ్చారు. బుధవారం ఆమె పట్టణంలోని పలు ప్రాంతాల్లో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహజ సిద్ధంగా తయారు చేసిన మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణం దెబ్బతినదని చెప్పారు. మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న దాతలు, స్వచ్ఛంద సంస్థలను అభినందించారు. స్థానిక వేద పాఠశాల, గాయత్రి సేవా సంఘం ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ సత్యనారాయణ, టీడీపీ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి పిట్లా శ్రీనివాసరావు, కౌన్సిలర్ మళ్ల శైలజ, బీసీ సంఘం జిల్లా నేత మళ్ల కొండబాబు, గాయత్రి సేవా సంఘం ప్రతినిధులు పెద్దింటి సూర్యానారాయణమూర్తి, సోమేశ్వరరావు, ఆదిబాబు, తదితరులు పాల్గొన్నారు.

నేడు రెండు వేల విగ్రహాల పంపిణీ

ఎలమంచిలి పట్టణంలో గురువారం రెండు వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నారు. టీడీపీ నేత సుందరపు విజయ్‌కుమార్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనున్నట్టు పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు అన్నం బాబ్జీ, సర్పంచ్ లవుడు లోవరాజు తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్లుగా విజయ్‌కుమార్ తన సొంత డబ్బులతో వేలాది వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ఏర్పాటు చేసే ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.



వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ రమాకుమారి



వాహనచోదకులతో మాట్లాడుతున్న ఎస్ఐ నారాయణరావు

నిబంధనలు పాటించాల్సిందే

ఎలమంచిలి : పట్టణంలోని పోలీసులు రెండు రోజులుగా వాహన తనిఖీలు చేపడుతున్నారు. బుధవారం కూడా పలు జంక్షన్‌లలో వాహనాలను తనిఖీ చేశారు. నిబంధనలు పాటించని వాహనచోదకులపై కేసులు నమోదు చేశారు. కొందరికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ నారాయణరావు మాట్లాడుతూద్విచక్ర వాహనచోదకులు విధిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఉంచుకోవాలని చెప్పారు. రెండు రోజుల్లో 200లకు పైగా కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు.

కొండకర్లలో 'పొలం పిలుస్తోంది'



రైతులకు సూచనలు ఇస్తున్న ఏఓ రంగాచారి

అచ్యుతాపురం రూరల్ : రైతులు వరినాట్లు వేసేటప్పుడు మెళకువలు పాటించడం వల్ల అధిక దిగుబడి సాధించవచ్చునని వ్యవసాయాధికారి రంగాచారి అన్నారు.బుధవారం ఆయన కొండకర్ల, యర్రవరం గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలోమాట్లాడారు.నాట్లు వేయడానికి 15 రోజుల ముందు నుంచే దమ్ము పడుతూ ఉండాలన్నారు. సమానంగా చెక్కతో చదును చేయాలని సూచించారు.దిగుబడి పెరగాలంటే కనీసం నాలుగు నుంచి ఆరు ఆకులున్న నారు మాత్రమే వేసుకోవాలని, ముదురు ఆకులు నాటితే దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు సూర్యనారాయణ, మూర్తి, అపర్ణ, జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు.



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శిరీష

62 మంది రోగులకు వైద్య పరీక్షలు

ఎలమంచిలి : మున్సిపాలిటీ పరిధిలోని కొక్కిరాపల్లి వార్డులో బుధవారం ఆయుర్వేద వైద్య శిబిరం జరిగింది. ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ శిరీష 62 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.

మంత్రి ఆదిపై చర్యలు తీసుకోవాలి

ఎలమంచిలి:దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖా మంత్రి ఆదినారాయణరెడ్డిని ప్రభుత్వం తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జేవీ ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ...డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ మేరకు పట్టణంలోని దిమిలి రోడ్డు జంక్షన్ వద్ద ఉన్న బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళిలర్పించారు. అనంతరం జేవీ ప్రభాకర్ మాట్లాడుతూ దళితులపై అనుచితవ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి వర్గం నుంచి తొలగించడంతో పాటు అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. రాజ్యాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం గౌరవం ఉన్నా...మంత్రి వర్గం నుంచి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు వి. శివప్రకాష్, గొంపాన అప్పారావు, మండే సత్యనారాయణ, జి. రాంబాబు, సూరిబాబు, చంటి, సుబ్బలక్ష్మి, జోగారావు, సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న డీహెచ్‌పీఎస్ ప్రతినిధులు

దోసూరు పాఠశాలకు బల్లలు వితరణ



విద్యార్థులతో ఉపాధ్యాయులు

అచ్యుతాపురం : సాధారణంగా పాఠశాలల్లో విద్యార్థులకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఫర్నిచర్, పుస్తకాలు, పెన్నులు ఇతర సామగ్రి వితరణ చేస్తుంటారు. కానీ పాఠశాల ఉపాధ్యాయులే విద్యార్థుల అభ్యున్నతికి బెంచీలు వితరణ చేసిన సంఘటన దోసూరు ప్రాథమిక పాఠశాలలో జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. గంగాధర్, సహ ఉపాధ్యాయిని రొంపి లక్ష్మి ఐదు వేల రూపాయల విలువ గల రెండు బల్లలను సర్పంచ్ జాగారపు కృష్ణవేణి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సంతోషి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా పర్యటన విజయవంతం చేయండి

మునగపాక:విజయవాడలో ఈనెల 28వ తేదీన జరిగే బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా సభను పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొడ్డి వెంకట సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మునగపాక పీఏసీఎస్ సమావేశ మందిరంలో జరిగిన పార్టీ ఓబీసీ మోర్చా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓబీసీ సమస్యలపై కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకోవడానికి అధిక సమయం కేటాయిస్తారన్నారు.

నేడు బైక్‌లు వేలం

అచ్యుతాపురం : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో చాలా ఏళ్లుగా ఉన్న రెండు బైక్‌లను గురువారం వేలం వేయనున్నట్టు ఎస్ఐ డి. దీనబంధు తెలిపారు. బుధవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. చాలా కాలంగా రెండు ద్విచక్రవాహనాలు స్టేషన్‌లో ఉండిపోయాయని, వాటిని తహసీల్దార్ రవికుమార్ సమక్షంలో వేలం వేస్తామని తెలిపారు. పాటదారులు ఉదయం 8 గంటలకు స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.



మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు సత్యనారాయణమూర్తి

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణమూర్తి

ఎలమంచిలి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి అన్నారు. బుధవారం ఆయన ఇక్కడి ఎన్‌జీఓ హోమ్‌లో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జేవీ ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జిల్లా సమితి సమావేశంలో మాట్లాడారు. పాలకులు ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యమివ్వడం లేదన్నారు.జిల్లా కార్యదర్శి స్టాలిన్ మాట్లాడుతూ ప్రభుత్వం జీవీఎంసీ ఎన్నికలను తక్షణమే జరిపించి, స్థానిక పరిపాలనను పునరుద్ధరించాలన్నారు. అలాగే వంట గ్యాస్ రాయితీని కొనసాగించాలన్నారు. పార్టీ జిల్లా మహాసభలు డిసెంబర్ నెలాఖరులో పాడేరులో జరుగుతాయని తెలిపారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

మునగపాక : గ్రామాల్లో చెత్త తొలగించి, పరిశుభ్రంగా చేయడమే చెత్తశుద్ధి కేంద్రాల లక్ష్యమని కశింకోట ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు. నాగులాపల్లి చెత్తశుద్ధి కేంద్రంలో సర్పంచ్ యల్లపు వెంకట భాస్కరరావు అధ్యక్షతన జరుగుతున్న శిక్షణ బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో డి. శాంతలక్ష్మి, కో-ఆర్డినేటర్ జయమాధవి, టెక్నికల్ కో-ఆర్డినేటర్ దేముడుబాబు పాల్గొన్నారు.

హరిపాలెంలో పారిశుధ్య పనుల పరిశీలన

అచ్యుతాపురం రూరల్ : మండలంలోని హరిపాలెంలో జరుగుతున్న పారిశుధ్యం పనులను ఎంపీడీఓ బలరాం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుధ్య లోపం తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వీధులు, కాలువలను శుభ్రం చేయాలన్నారు. ఆయనతో పాటు సర్పంచ్ సూర్యనారాయణ, తదితరులు ఉన్నారు.

ఘనంగా ఇందేశమ్మ జాతర



ఎలమంచిలి రూరల్ : ఏటికొప్పాకలోని ఇందేశమ్మ అమ్మవారి జాతర మంగళవారం ఘనంగా జరిగింది. మాజీ సర్పంచ్ అన్నం బాబూజీ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు. ఉదయం ఆరు గంటల నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మధ్యాహ్నం నుంచి ఆలయం వద్ద అన్న సమారాధన జరిగింది.

జమాదులపాలెంలో కృష్ణుని విగ్రహం అనుపోత్సవం

కశింకోట రూరల్ : మండలంలోని జమాదులపాలెం గ్రామంలో బుధవారం శ్రీకృష్ణుని విగ్రహం అనుపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నసమారాధన ఏర్పాటైంది. సర్పంచ్ కరక లోవ తల్లి, గ్రామపెద్దలు కరక కోటేశ్వరరావు, ఒమ్మి గంగు నాయుడు, కరక రాజు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర- గౌతమ్‌నంద
శ్రీసత్య - లై
రాజా - జయ జానకి నాయక
షిర్డీసాయి - ఆనందో బ్రహ్మ
పర్తిసాయి- ఫిదా
రామచంద్ర : నేనే రాజు నేనే మంత్రి
శ్రీసత్యనారాయణ : ప్రతిక్షణం

బాల్య వివాహాల నియంత్రణ అందరి బాధ్యత

తహసీల్దార్ సత్యనారాయణ

అనకాపల్లి రూరల్ : బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని తహసీల్దార్ బి.సత్యనారాయణ కోరారు. గ్రామ స్వరాజ్య సమితి పాయకరావుపేట, ప్లాన్ ఇండియా, మహిత సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఇక్కడ బాల్య వివాహాలు-బాలల అక్రమ రవాణా అంశంపై వీఆర్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లకు ఏర్పాటైన అవగాహన సదస్సులో మాట్లాడారు. బాల్య వివాహాలు అరికట్టాలంటే వాటి వల్ల జరిగే పరిణామాలను అందరికీ వివరించాల్సిన బాధ్యత అందరిపై



సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ సత్యనారాయణ

ఉందన్నారు. అలాగే బాల్య వివాహాలు అరికట్టేందుకు పిల్లల తల్లిదండ్రులు సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. ఎక్కడ బాల్య వివాహాలు జరిగినా తక్షణమే ఆయా గ్రామాల్లోని వారు ప్రభుత్వ ప్రతినిధులకు సమాచారం అందించాలని కోరారు. అనకాపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల గంగాధర్ తిలక్ మాట్లాడుతూ బాల్య వివాహాలపై ప్రభుత్వం 2006లోనే చట్టం రూపొందించిందన్నారు. అయితే ఈ చట్టం ద్వారా కేసులు నమోదు చేయకపోవడంతో దీనిపై ప్రజలకు భయంలేకుండా పోయిందన్నారు. ఎక్కడైతే బాల్య వివాహాలు చేస్తున్నారో వారిపై చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటే చాలా వరకు వీటిని అరికట్టే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీవీ రమణ, ఐసీడీఎస్ సీడీపీవో రమణికుమారి, ఈవోపీఆర్‌డీ జి.అప్పలరాజు, అడ్వకేట్ లక్ష్మి, గర్ల్స్ అడ్వకసీ ప్రోగ్రామ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గోడే ప్రసాద్, సమితి ప్రతినిధులు శ్రీనివాసరావు, నరేష్, లలిత పాల్గొన్నారు.

సమస్యలపై తపాలా ఉద్యోగుల సమ్మె

అనకాపల్లి టౌన్ : సమస్యల పరిష్కారానికి తపాలా ఉద్యోగులు బుధవారం ఒక రోజు సమ్మె చేపట్టారు. గ్రామీణ తపాల ఉద్యోగులను డిపార్టుమెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, కమలేష్ చంద్ర ఇచ్చిన కమిటీ నివేదికలోని సానుకూల అంశాలను వెంటనే అమలు చేయాలని, అన్ని కేడర్‌లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, న్యూపెన్షన్ స్కీమ్ ఎత్తివేయాలని, సంస్థను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చేయరాదని, ఉద్యోగులకు లక్ష్యాలు విధించరాదని వంటి డిమాండ్లతో ఉద్యోగులు నినాదాలు చేశారు. రాష్ట్ర నాయకులు ఎం.నాగేశ్వరరావు, కె.మనోహర్, డివిజన్ నాయకులు డి.రామునాయుడు, డి.దారకొండ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి

కశింకోట రూరల్ : తాళ్లపాలెం శివారు బంగారయ్యపేటలో బుధవారం పిడుగుపాటుకు గేదె మృతి చెందింది. ఎం.నూకునాయుడుకు చెందిన గేదెను కట్టి ఉంచడంతో సాయంత్ర పెను గాలులు, ఉరుములు రావడంతో పిడుగు పడింది. దీంతో అక్కడున్న గేదె మృతి చెందింది.

హైస్కూల్స్ పాధ్యాయులకు బోధనలో శిక్షణ

నెహ్రూచౌక్ : పట్టణంలోని హైస్కూల్స్ ఉపాధ్యాయులకు జీవీఎంసీ బాలుర హైస్కూల్‌లో బుధవారం అధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ అధికారులు విద్యాబోధనపై సూచనలు చేశారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభతరంగా ఎలా బోధించాలి, ఆయా సబ్జెక్టులు విద్యార్థులకు భవిష్యత్తులో ఎలా ఉపయోగపడాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

ఎయిడ్స్‌పై గ్రామాల్లో అవగాహన

కొత్తూరు : మండలంలోని కుంచంగి, సీతానగరం గ్రామాల్లో బుధవారం ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొబెల్ ఐసీటీసీ కౌన్సిలర్ రామకృష్ణ మాట్లాడుతూ హెచ్‌ఐవీ స్థితిని తెలుసుకునేందుకు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం హెచ్‌ఐవీ/ఎయిడ్స్‌కు సంబంధించిన పలు డాక్యుమెంటరీను ప్రదర్శించారు. లింక్‌వర్క్ చైల్డ్ ఫండ్ స్కీం సూపర్‌వైజర్ యుగంధర్, శ్రీను, పితాంబర్ పాల్గొన్నారు.

కృష్ణ మందిరం వార్షికోత్సవం

కొత్తూరు : సత్యనారాయణపురం పంచాయతీ శివారు మూలపేటలోని శ్రీకృష్ణ మందిరం పదో వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి స్వామి వారికి విశేష పూజలు చేపట్టారు. అనంతరం ఆలయం వద్ద మధ్యాహ్నం శ్రీకృష్ణ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిపారు. గ్రామ నాయకులు పలకా సత్తిబాబు, భర్నికాన తాతబాబు, అర్జునరావు, ముత్యాలనాయుడు, శంకర్, నరసింగరావు, ఈగల గంగ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కొలతలు

అనకాపల్లి టౌన్ : నూకాంబిక ఆలయ ఆధునికీకరణలో భాగంగా సింహాచలం దేవస్థానం స్తపతి అమన్ రాజా బుధవారం ఆలయానికి విచ్చేశారు. అమ్మవారి ఆలయాన్ని విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం మాదిరిగా ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో సిబ్బందితో కొలతలు తీయించారు. అభివృద్ధి పనులపై ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్రలతో చర్చించారు.

ఘనంగా టంగుటూరి జయంతి

అనకాపల్లిటౌన్ : స్థానిక దాసరిగెడ్డ రోడ్డులోని డాక్టర్ హిమశేఖర్ స్కూల్‌లో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని నిర్వహించారు. సంస్థ అధినేత కె.జనార్ధన్, ప్రిన్సిపాల్ పి.సురేష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, తేజోవాహిని, కనకమహలక్ష్మి, గీత తదితరులు పాల్గొన్నారు.

క్వారీలు, క్రషర్లను నివారించకుంటే ఆందోళన ఉధృతం

అనకాపల్లి టౌన్ : అనకాపల్లి నియోజకవర్గంలో క్వారీలు, క్రషర్లను నివారించాలని సీపీఎం డివిజన్ కన్వీనర్ ఎ.బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. క్వారీలు, క్రషర్ల నుంచి విపరీతంగా దుమ్ము, ధూళి వెదజల్లుతోందన్నారు. ఈ కారణంగా ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నట్టు చెప్పారు. అనకాపల్లి మండలంలోని మామిడిపాలెం, మార్టూరు, వేటజంగాలపాలెం, కుంచంగి, కూండ్రం, బవులవాడ తదితర గ్రామాల్లో క్వారీలు, క్రషర్లు భారీగా పెరిగి ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్నాయన్నారు. కాలుష్యం కారణంగా తాగునీరు కలుషితమై గ్రామస్థులు కిడ్నీవ్యాధి బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య వివిధ రూపాల్లో ఆందోళనలు చేసినా అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. ఇప్పటికైనా స్పందించకుంటే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాలకృష్ణ

ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మామిడిపాలెం గ్రామస్థులు మాకవరపు సత్యనారాయణ, కోటేశ్వరరావు, కరణం రమణ, పూడి కొండలరావు, ఉప్పలూరి శ్రీనివాసరావు, సీపీఎం నాయకులు బుద్ధ శ్రీను, గంటా శ్రీరామ్ పాల్గొన్నారు.

శారదాలో విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు

అనకాపల్లి : వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వినాయక ఉత్సవ సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి జోనల్ కమిషనర్ సుభానీకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే శారదానది ఘాట్‌ను పరిశీలించారు. జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో మట్టిదిబ్బలు, తుప్పలు తొలగించారు. ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు ట్రావెల్ శ్రీకాంత్, ఎన్నంశెట్టి సత్యనారాయణ, భీమవరపు నూకేశ్వరరావు, పలకా రవి పాల్గొన్నారు.

స్వయం ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోండి

అనకాపల్లి రూరల్ : స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో నిరుద్యోగులు శిక్షణ పొంది తద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎస్‌బీఐ గ్రామీణ జిల్లా జనరల్ మేనేజర్ వై.ఎన్.సుకుమార్ సూచించారు. ఇక్కడి సంస్థ కార్యాలయంలో బ్యూటీ పార్లర్ నిర్వహణ, ఉమెన్స్ టైలరింగ్‌లలో గ్రామీణ మహిళలకు ఏర్పాటైన శిబిరం బుధవారం ముగిసిన సందర్భంగా మాట్లాడారు. గ్రామీణ ప్రాంత యువతీ, యువకులకు స్వయం ఉపాధి కల్పించేందుకే పలుఅంశాలపై ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. శిక్షణ పొందిన వారికి బ్యాంకుల ద్వారా రుణాలు కూడా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ వీవీ వీరేష్‌బాబు, వెంకట్, లక్ష్మి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ శిబిరం ముగింపోత్సవంలో మాట్లాడుతున్న సుకుమార్

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో శరణ్య ప్రతిభ

అనకాపలి టౌన్ : కేరళ రాష్ట్రంలోని అలెప్పీలో ఇటీవల జరిగిన దక్షిణ భారత పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అనకాపల్లి ఎస్‌ఎస్‌ఎస్ జిమ్ విద్యార్థిని బి.శరణ్య ద్వితీయ బహుమతి సాధించింది. 47 కిలోల విభాగంలో ఆమె 295 కిలోల బరువు ఎత్తి ఈ బహుమతి దక్కించుకున్నట్టు జిమ్ కోచ్ బద్రీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

26న షిర్డీసాయి ఆలయ వార్షికోత్సవం

కశింకోట రూరల్ : మండలంలోని సోమవరం గ్రామంలో ఈ నెల 26న షిర్డీసాయిబాబా ఆలయ వార్షికోత్సవం జరగనుంది. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం ఆలయ ధర్మకర్త, చైర్మన్ గొంతిన శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ వేడుకలకు ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావులు హాజరుకానున్నట్టు చెప్పారు. పెద్దసంఖ్యలో పరిసర గ్రామాల ప్రజలు పాల్గొనాల్సిందిగా కోరారు.

వేల్పుల వీధి గైరమ్మ ఆలయ కమిటీ ప్రమాణం

అనకాపల్లి టౌన్ : జిల్లాలోనే ప్రఖ్యాతిగాంచిన స్థానిక వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల నూతన ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారం బుధవారం ఆలయ ఆవరణలో ఘనంగా జరిగింది. ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా వాకాడ శంకరరావు, ఉపాధ్యక్షులుగా మద్దాల అచ్యుతరామయ్య, కార్యదర్శిగా మద్దాల ఆర్‌వీ చలపతి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా గోల్డ్ చిన్న, కోశాధికారిగా వాకాడ కృష్ణమోహన్‌లు ప్రమాణం చేశారు. రెండేళ్ల పాటు వీరు ఈ పదవుల్లో కొనసాగుతారు. ఈ కార్యక్రమంలో గౌరీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ముత్తా ఈశ్వరరావు, గరికి వెంకటరావు, మద్దాల కూర్మారావు, దామరౌతు రామారావు, నల్లల దేముళ్ళు, పతివాడ పూర్ణేశ్వరరావు, కర్రి అప్పారావు, బొద్దపు ప్రసాద్, శ్రీనివాసరావు, వాకాడ కోటి, గుమ్మాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

పొలం గట్లపై కంది విత్తనాలు వేయండి

కొత్తూరు : పొలాల గట్లపై రైతులు కందుల విత్తనాలు వేయాలని బహుళార్థక వ్యవసాయ విస్తరణాధికారులు సూచించారు. మెట్టపాలెం, జగన్నాథపురం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పొలాలను సందర్శించి పొలాల గట్లపై కందులు వేసుకోవడానికి మండల వ్యవసాయ కేంద్రంలో శతశాతం సబ్సిడీపై విత్తనాలు అందిస్తున్నట్టు చెప్పారు. కౌలు రైతులంతా సాగు ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు, రుణాలు తీసుకోవడానికి ఈ పత్రాలు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు వి.మాధవి, బి.శ్యామల, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

5

పాడేరు

విశాఖపట్నం ● గురువారం 24 ఆగస్టు 2017

పాడేరు । చింతపల్లి । గూడెంకొత్తవీధి । కొయ్యూరు । జి.మాడుగుల



కార్యక్రమంలో మాట్లాడుతున్న పీవో రవి పట్టన్‌శెట్టి

ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక టంగుటూరి: ఐటీడీఏ పీవో

పాడేరు: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్రుల ఆత్మ గౌరవానికి ప్రతీకని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి కొనియాడారు. ఐటీడీఏ కార్యాలయంలో టంగుటూరి 146వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం పోరాటాలు, త్యాగాలు చేసిన మహానుభావుల్లో టంగుటూరు ఒకరని, అటువంటి వ్యక్తుల అడుజాడల్లో నడవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా ఆంధ్రులకు విశేష సేవలను అందించారన్నారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వి.అప్పారావు ఆధ్వర్యంలో ప్రకాశం పంతులు జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మణికుమారి, టీడీపీ సీనియర్ నేత బొర్రా నాగరాజు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, ఆర్డీవో వేణుగోపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దేవతామూర్తుల విగ్రహాలు ధ్వంసం

ప్రజలు అసహనం.. పోలీసులకు ఫిర్యాదు



ధ్వంసమైన అమ్మవారి విగ్రహం చేయి

కొయ్యూరు: మండలంలోని పలు దేవాలయాల్లో విగ్రహాలు ధ్వంసం కావడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బట్టపణుకుల పంచాయతీ శివారు కాట్రగెడ్డ గ్రామంలో నెల రోజుల క్రితం వినాయకుని విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఇది ఆకతాయిల పనిగా భావించిన స్థానికులు విగ్రహాన్ని మరమ్మతు చేసి శాంతి పూజలతో మరలా ఆలయంలో ప్రతిష్ఠించారు. 15 రోజుల క్రితం కత్తిరాలలొద్ది గ్రామంలో పోతురాజుబాబు విగ్రహాన్ని ధ్వంసం చేశారు. తాజాగా మంగళవారం రాత్రి రామరాజుపపాలెం, పి.మాకవరం గ్రామాల మధ్య మోదకొండమ్మతల్లి విగ్రహాన్ని ధ్వంసం చేయడం మండలంలో కలకలం సష్టించింది. దేవతా మూర్తుల విగ్రహాలను వరుసగా ధ్వంసం చేస్తుండడంతో ఎవరో కావాలనే చేస్తున్న పనిగా స్థానికులు మండి పడుతున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం మోదమాంబ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. దీనిపై ధర్మ జాగరణ జిల్లా ప్రముఖ్ ప్రసాద్‌తో పాటు ఆయా పంచాయతీల ప్రజలు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

సీలేరు: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తహసీల్దార్ అంబేడ్కర్ సూచించారు. ధారకొండ ఆశ్రమ పాఠశాలలో మంగళవారం రాత్రి బస చేశారు. బుధవారం ఉదయం విద్యార్థులతో సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. కాస్మొటిక్స్ అందిస్తున్నారా? లేదా అని ఆరా తీశారు. పాఠశాలకు ఇచ్చిన ఇన్వర్టర్ పనిచేయడం లేదని, ఇక్కడ తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, ఇన్వర్టర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థులు కోరారు.

విద్యాలయాల్లో సమస్యలు పరిష్కరించండి

సీలేరు: ప్రభుత్వ ఐటీఐ, జూనియర్ కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు కారే శ్రీనివాస్, మల్లుదొర, రాంబాబు డిమాండ్ చేశారు. ఆయా విద్యాలయాల్లో సరిపడా బోధకులను నియమించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు.

మంచు పలకరింత.. మన్యం పులకింత!



పాడేరు మెయిన్ రోడ్డులో కమ్ముకున్న పొగ మంచు



పొగ మంచులో కట్టెలు మోస్తున్న గిరి మహిళలు

ఉదయం పొగ మంచు

మధ్యాహ్నం భారీ వర్షం

పాడేరులో పొగ మంచు దట్టంగా కమ్ముకుంది. పరిసర ప్రాంతాల్లో మంచు సోయగం శీతాకాలాన్ని తలపించింది. ముసురు వాతావరణం తరుణంలో తాజాగా బుధవారం దర్శనమిచ్చిన పొగ మంచు ప్రకృతి అందాలు గుర్తు చేసింది. పాడేరు పట్టణం, అంబేడ్కర్ కూడలి, పాడేరు-చింతపల్లి ప్రధాన రహదారిలో మంచు కమ్మేయడంతో వాహనాలు సైతం లైట్లు వేసుకుని రాకపోకలు సాగించాల్సి వచ్చింది. కాగా, మధ్యాహ్నం ఒక్కసారిగా భారీ వర్షం కురియడంతో పాడేరులో భిన్న వాతావరణం కనిపించింది.

-పాడేరు



మంచు ముసుగులో పాడేరు అంబేడ్కర్ కూడలి



మధ్యాహ్నం కురిసిన వర్షానికి తడిచి ముద్దయిన అంబేడ్కర్ కూడలి

ఉపాధి పథకాన్ని సమర్థంగా అమలుచేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో పీవో రవి పట్టన్‌శెట్టి

పాడేరు: గిరిజన ప్రాంతంలో ఉపాధి హామీ పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి ఆదేశించారు. ఉపాధి పథకం ద్వారా అమలయ్యే పలు కార్యక్రమాలపై బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు పలు సూచనలు చేశారు. ఏజెన్సీ వ్యాప్తంగా ఈ ఏడాది లక్ష్యం మేరకు కాఫీ, నీడనిచ్చే మొక్కల పెంపకంపై కాఫీ విభాగం సిబ్బంది, ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. అలాగే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, వచ్చే నెలాఖరు నాటికి లక్ష్యంలో 20 వేలు మరుగుదొడ్లు పూర్తికావాలని స్పష్టం చేశారు. అలాగే ప్రతి మండలంలో 1250 పంట సంజీవని కుంటలను నిర్మించాలని, నిర్మాణాలు చేపట్టకపోతే కారణాలను లిఖిత పూర్వకంగా తెలపాలని పీవో పేర్కొన్నారు. అలాగే ఉద్యాన పంట కోసం గుంతల తవ్వకాలను వేగవంతం చేయాలని, ఏజెన్సీ వ్యాప్తంగా 800 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకానికి చర్యలు వేగవంతం చేయాలని వెలుగు



అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న పీవో

అధికారులకు ఆదేశించారు. అలాగే రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భవనాలు, రోడ్లు వంటి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు పీవో సూచించారు. అటవీ హక్కుల చట్టంలో అర్హులైన గిరిజనులకు హక్కు పత్రాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో కుమార్, కాఫీ ఏడీ రాధాకృష్ణ పాల్గొన్నారు.



సీలేరు రామాలయంలో సేదదీరుతున్న రామ భక్తులు

భద్రాచలానికి శ్రీకాకుళం వాసుల పాదయాత్ర

సీలేరు: శ్రీకాకుళం జిల్లాకు చెందిన పది మంది భక్తులు భద్రాచలానికి పాదయాత్ర చేపట్టారు. శ్రీరాముని దర్శనార్థం ఈ నెల 12న శ్రీకాకుళం జిల్లా నందిగాంలోని రామాపురంలో బయలుదేరారు. అక్కడి నుంచి టెక్కలి, నరసన్నపేట, శ్రీకాకుళం, తగరపువలస, నర్సీపట్నం, చింతపల్లి మీదుగా బుధవారం సీలేరు చేరుకున్నారు. రోజుకు 35 నుంచి 40 కిలోమీటర్లు నడుస్తూ అనువైన ప్రాంతంలో దేవాలయం చూసుకుని రామ భజనలు చేస్తున్నామని ఈ సందర్భంగా భక్తులు చెప్పారు. మరలా మరుసటి రోజున యాత్ర కొనసాగిస్తున్నామని తెలిపారు.

ఆశ్రమాలను సందర్శించిన అధికారులు

పాడేరు రూరల్: పట్టణంలోని పలు ఆశ్రమ పాఠశాలలను బుధవారం రాత్రి అధికారులు సందర్శించారు. తహసీల్దార్ రవీంద్రనాథ్ లోచలిపుట్టు బాలుర పాఠశాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. విద్యా బోధన, మెనూ తదితర అంశాలపై ఆరా తీశారు. అలాగే ఎంపీడీవో మధుమోహన్‌కుమార్ శ్రీకృష్ణాపురం బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. తొలుత రికార్డులను పరిశీలించారు. అనంతరం బోధన, మెనూ తదితర విషయాలపై ఆరా తీశారు. అలాగే పాఠశాల ఆవరణలో పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం యూఆర్.కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



లోచలిపుట్టులో విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడి

జి.మాడుగుల: ఆధునిక పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారులు జి.పద్మజ, వసంత కుమారి చెప్పారు. కె.కోడాపల్లి పంచాయతీ బందవీధి, నిట్టామామిడి, జన్నేరు రైతులకు ఆధునిక వ్యవసాయంపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విత్తన దశ నుంచి ప్రత్యేక పద్ధతులు పాటించాలన్నారు. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం ప్రయోజనకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు బీవీ.పద్మశోభ, కె.ధనలక్ష్మీ, ఏఈవో బాబూజీ పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిభావంతులైతేనే సంతోషం: ఎంఈవో ప్రసాద్

చింతపల్లి: విద్యార్థులు ప్రతిభావంతులైనప్పుడే ఉపాధ్యాయులకు సంతోషకం కలుగుతుందని ఎంఈవో పి.ప్రసాద్ అన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఈశ్వర్‌ప్రసాద్, రామలక్ష్మి, రాంబాబు, కోటేశ్వరరావు, దిలీప్‌కుమార్, జయరావు, సుభద్రమ్మ, సూరిబాబు, ఈశ్వరరావు, కళ్యాణం, గణపత్మలకు బుధవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను ప్రజలు, విద్యార్థులు మరువలేరన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు యూవీ గిరి, జి.మోహన్, రామ్మూర్తి, చిట్టినాయుడు, శశికుమార్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైకార్ రుణాల ఇంటర్వ్యూలు పారదర్శకంగా నిర్వహించాలి

గూడెంకొత్తవీధి: ట్రైకార్ రుణాల ఇంటర్వ్యూలు పారదర్శకంగా నిర్వహించాలని టీడీపీ నేత ఎన్.తిరుమలరావు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి అర్హులకు అన్యాయం చేయరాదన్నారు. ఈ విషయంలో బ్యాంకర్లు, అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.

వేపనూనె ద్వారా ద్వారా తెగుళ్లు నివారణ



రైతులకు సూచనలిస్తున్న ఏవో రాంప్రసాద్

కె.కోటపాడు: రైతులు వరినాట్లు వేసిన తరువాత పంటకు వేపనూనె పిచికారీ చేయడం ద్వారా తెగుళ్ల నివారించవచ్చునని ఏవో కేవీ రాంప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని ఎ.కోడూరు, వారాడ గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. వరిపంటకు ఐదు మిల్లీలీటర్ల వేపనూనె ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయడం ద్వారా పురుగులు, ఆకుముడతల ఉధృతిని తగ్గించవచ్చునన్నారు.

జాజులపాలెంలో వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

చీడికాడ: కోనాం శివారు జాజులపాలెం గిరిజన గ్రామంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆంధ్రజ్యోతిలో 'జ్వరాలతో మగ్గుతున్న గిరిజనులు' అనే వార్తకు స్పందించిన పీహెచ్‌సీ సిబ్బంది వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జ్వరపీడితులకు వైద్య పరీక్షలు జరిపారు. 45 మందికి తనిఖీలు చేసి, 12మందికి రక్తపరీక్షలు చేశారు. రక్తవిరోచనాలతో బాధపడుతున్న నలుగురికి మందులు పంపిణీ చేశారు. పీహెచ్‌ఎన్ రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ జగన్, ఏఎన్‌ఎంలు భవానీ, గణపతి, సుగుణ, హెచ్‌వి.అచ్చియ్యమ్మ, ఆశ వర్కర్లు సేవలందించారు. కాగా వైద్య సిబ్బంది మాత్రలతో సరిపెట్టారు తప్ప ఇంజక్షన్లు ఇవ్వలేదని పలువురు గిరిజనులు ఆరోపించారు.

టంగుటూరికి ఘన నివాళి



ప్రకాశం పంతులుకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

మాడుగుల రూరల్ : మండలంలోని పలు పాఠశాలల్లో బుధవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 144వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెంటయ్యపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం గొట్టేటి రవి, ఎం.కోటపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం సీహెచ్ వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..

విద్యార్థులకు యూనీఫారాల పంపిణీ

చీడికాడ: మండలంలోని తురువోలు హైస్కూల్ విద్యార్థులకు బుధవారం యూనీఫారాలను అందజేశారు. 6 నుంచి 8వ తరగతి వరకూ గల విద్యార్థులకు రెండేసి జతలు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ గూడెపు కామరాజు, ఇన్‌చార్జి హెచ్‌ఎం కె.ప్రసాద్, సీఆర్పీ టి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల జోరు...ప్రజల బేజారు

- పట్టించుకోని పంచాయతీ అధికారులు
- సీహెచ్‌సీకి పెరుగుతున్న కుక్కకాటు బాధితుల తాకిడి
- ఈ నెలలో 9 మంది వరకూ ఆస్పత్రిలో చేరిక



మాడుగులలో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు

మాడుగుల: ఒంటరిగా కనిపిస్తే చాలు మీదపడి గాయపరుస్తున్నాయి వీధి కుక్కలు. మాడుగుల కేంద్రంలో ఏ వీధిలో చూసినా విచ్చలవిడిగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతుకలు గురి చేస్తున్నాయి. వీటి ఆగడాలను అరికట్టాల్సిన పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ స్థానికులు విమర్శిస్తున్నారు. మాడ గులలో పదిమంది తిరుగాడే నడిరోడ్లపై, జన సంచారం ఉన్నచోట కుక్కలు స్వైర విహారం చేస్తూ అటుగా వెళ్లే వారిపై దాడికి పాల్పడుతున్నాయి. గుంపులు గుంపులుగా తిరుగుతూ మోటర్ బైక్‌లపై వెళ్లేవారిని వెంటాడుతున్నాయి. మండలంలోని కోడూరు, ఘాటీరోడ్డు, కోటపాడు, కింతలి తదితర గ్రామాల నుంచి మాడుగులలోని పాఠశాలలకు, కళాశాలలకు సైకిళ్లపై వచ్చే విద్యార్థుల వెంటపడి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. మండల కేంద్రంలో మాంసం వ్యాపారులు వ్యర్థాలను దుకాణాలకు సమీపంలోనే పారవేస్తుండడంతో వాటికి అలవాటు పడిన కుక్కలు అక్కడే సంచరిస్తూ ఆ దారంట పోయే వారిపై దాడి చేస్తున్నాయి. గత నెలలో మోదమాంబ కాలనీ శివారు మామిడివారి కళ్లాల వద్ద మూడు పెయ్యిలపై దాడిచేసి హతమార్చాయి, గ్రామానికి చెందిన ఓ మహిళ బట్టలు ఉతికేందుకు వెళుతుండగా ఆమెపై కుక్కలు దాడి చేసి గాయపర్చాయి. ఈ నెలలో స్థానిక సీహెచ్‌సీకి కుక్కకాటు బాధితులు మాడుగుల నుంచి నలుగురు, మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఐదుగురు వచ్చి చికిత్స చేయిం చుకున్నారు.

వీధి కుక్కల సంచారంపై పంచాయతీ కార్యదర్శి సీహెచ్‌ఆర్‌ఎం సత్యన్నారాయణను వివరణ కోరగా గత ఏడాది చాల వరకు వీధికుక్కలను నిర్మూలించామని, ఇప్పుడు కూడా అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, వాటి నిర్మూలనకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మట్టి గణపతి ప్రతిమలపై విద్యార్థులకు అవగాహన



మట్టి గణపతి విగ్రహాలతో విద్యార్థులు

చీడికాడ: పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే వినియోగించాలని ఖండివరం హైస్కూల్ హెచ్‌ఎం బీవీ రమణ సూచించారు. మండలంలోని ఖండివరం హైస్కూల్ విద్యార్థులకు బుధవారం మట్టి విగ్రహాల తయారీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంగులతో తయారు చేస్తున్న విగ్రహాలను చెరువుల్లో కలిపిన తరువాత ఆ నీరు కలుషితమవుతోందన్నారు. ఆ నీటిని పశువులు తాగి రోగాల పాలవుతున్నాయని, మత్స్య సంపద నశిస్తుందని అన్నారు. కాబట్టి అందరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలన్నారు. దీనిపై గ్రామాల్లో ప్రచారం నిర్వహించాలన్నారు. విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ఇంటింటికీ పంపిణీ చేశారు.

దళితులపై దాడి తగదు : కేవీపీఎస్

కె.కోటపాడు: మండలంలోని కె.సంతపాలెంలో దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం డివిజన్ కార్యదర్శి గాడి ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కె.సంతపాలెం దళితులకు 1978వ సంవత్సరంలో ప్రభుత్వం బంజరు భూములు మంజూరు చేసిందని తెలిపారు. ఆ భూముల్లో ఈ నెల 22న గ్రామానికి చెందిన దళిత కుటుంబీకులు ఈర్లె సింహాద్రి, భార్య పార్వతి మొక్కలు నాటుతుండగా కేకే అగ్రహారం గ్రామానికి చెందిన అగ్రకులస్థులు కొరుపోలు రాంబాబు దుర్భాషలాడి సింహాద్రిపై దాడిచేయడాన్ని ఖండించారు. రాంబాబుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు నాయుడుబాబు, కేవీపీఎస్ నాయకులు ధర్మదాసు తదితరులు పాల్గొన్నారు.

మండపాలకు అనుమతి తప్పనిసరి

దేవరాపల్లి: వినాయక సంబరాలకు పోలీస్‌శాఖ నిబంధనలు విధిగా పాటించాలని ఎస్‌ఐ డి.ఈశ్వరరావు సూచించారు. బుధవారం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, వినాయక చవితి సంబరాలకు విధిగా మైకు అనుమతులు పొందాలని, లేనిపక్షంలో శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే రోడ్డుపై సంబరాలు నిర్వహించడం విద్యుత్ తీగలు ఆనుకుని వేదికలు చర్యలు తప్పవని హెచ్చరించారు. లోతైన ప్రదేశాల్లో నిమజ్జనం చేయవద్దని సూచించారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిమజ్జనం సమయంలో మద్యం సేవించి గొడవలకు దిగరాదని సూచించారు. రాత్రి 11 గంటల లోపల నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని నిర్వాహకులకు ఎస్‌ఐ ఈశ్వరరావు సూచించారు.

చెత్త నుంచి సంపద తయారీలో అధికారుల పాత్ర కీలకం

ప్రోగ్రాం డీఆర్‌పీ వరప్రసాద్



చెత్తను సేకరించే విధానాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, అధికారులు




వర్మీకం పోస్టుని పరిశీలిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవోలు

చీడికాడ: చెత్త నుంచి సంపద తయారీలో మండల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారుల పాత్ర కీలకమని ప్రోగ్రాం జిల్లా రిసోర్సుపర్సన్ వి.వరప్రసాద్ అన్నారు. మండల కేంద్రం చీడికాడలో చెత్త నుంచి సంపద తయారీ రాష్ట్ర రిసోర్సు కేంద్రంలో బుధవారం చోడవరం, మాడుగుల మండల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులకు ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలను చెత్తరహిత కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు సంయుక్తంగా కృషి చేయాలన్నారు. దీనిపై గ్రామాల్లో ప్రతి ఒక్కరినీ చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ముఖ్యంగా మహిళలను చైతన్యపరిస్తే గ్రామాలు పరిశుభ్రంగా ఉండటానికి అవకాశం ఉంటుందన్నారు. మాడుగుల ఎంపీపీ ఓండ్రు గంగమ్మ మాట్లాడుతూ, చెత్తసంపద తయారీతో గ్రామపంచాయతీలు పరిశుభ్రంతోపాటు పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందన్నారు. మాడుగుల మండలంలో ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయాన్ని వివరించి చీడికాడను స్ఫూర్తిగా తీసుకుని కేంద్రాల నిర్మాణాలకు కృషి చేస్తామన్నారు. అంతకు ముందు గ్రామంలో తడి, పొడి చెత్తలను వేరుచేసి చెత్తబండిలో వేసే విధానం, వర్మీకంపోస్టు తయారీ, ప్లాస్టిక్, గాజుపెంకులను తయారు చేసే విధానాలను స్వయంగా పరిశీలించారు. చోడవరం, మాడుగుల ఎంపీడీవోలు జీవీ చిట్టిరాజు, డేవిడ్‌రాజు, ఫీల్డ్ టెక్నికల్ కోఆర్డినేటర్ అర్జున, ఉపసర్పంచ్ యర్రా అప్పారావు, చీడికాడ, చోడవరం, మాడుగుల ఈవోపీఆర్‌డీలు బి.చైతన్య, ఆంజనేయులు, కొంకి అప్పారావు, ఎంఈవో అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

ఇలా ఉంటే నీళ్లు పట్టుకునేదెలా?

వీధి కుళాయిల వద్ద అపారిశుధ్యం



కుళాయి చుట్టూ పేరుకుపోయిన మురుగునీరు

మాడుగుల రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో రక్షిత నీటి పథకం నుంచి తాగునీరు సరఫరా చేసే మంచి నీటి కుళాయిల వద్ద పారిశుధ్యలోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని ముకుందపురం, జంపెన తదితర గ్రామాల్లో తాగునీటి కుళాయిల వద్ద మురుగునీరు నిలిచిపోతోంది. కొన్ని వీధుల్లో తాగునీటి కుళాయిలు ఉన్న చోట మురుగు కాలువలు లేకపోవడంతో నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. దీనిపై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని పలువురు కోరుతున్నారు.

పలు ప్రాంతాల్లో వర్షం

చోడవరం/రావికమతం/బుచ్చెయ్యపేట: చోడవరం, రావికమతం, బుచ్చెయ్యపేట మండలాల్లోని పలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. చోడవరం మండలం గోవాడ, వెంకన్నపాలెం, గవరవరం లక్కవరం ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి వర్షం కురిసింది. గోవాడలో భారీగా పడింది. చోడవరం పట్టణంలో కూడా సాయంత్రం నుంచి చిరుజల్లులు పడుతూనే ఉన్నాయి.

రావికమతం మండలంలోని పలు గ్రామాల్లో కురిసిన వర్షానికి చెరువులు, వాగుల్లో నీరు చేరింది. బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి 6.30 గంటల వరకూ ఏకధాటిగా వర్షం కురిసింది. ఈ ఏడాదిలో ఈ ఖరీఫ్ సీజన్‌లో అత్యధికంగా ఆరు సెంటీమీటర్ల వర్షపాతం కురిసింది. ఈ వర్షానికి మెరక, పల్లపు ప్రాంతాల్లో దమ్ములు పూర్తవుతాయని రైతులు భావిస్తున్నారు.

బుచ్చెయ్యపేట మండలంలో బుధవారం భారీ వర్షం కురిసింది. సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 7 గంటలు వరకు ఏకధాటిగా కురిసిన వర్షానికి వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. వడ్డాది, బంగారుమెట్ట, లోపూడి, ఎల్.సింగవరం, పొట్టిదొరపాలెం, చినఅప్పన్నపాలెం ఎల్‌బీపీ అగ్రహారం గ్రామాల్లో పల్లపు ప్రాంతాలు నీట మునిగాయి.



రావికమతంలో వర్షం కురుస్తున్న దృశ్యం



బుచ్చెయ్యపేట : బంగారుమెట్ట జంక్షన్‌లో బీఎన్ రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

గొంపలో మట్టి వినాయకుడికే పూజలు

ఏడడుగుల విగ్రహాన్ని తయారు చేస్తున్న నానిబాబు



రావికమతం: గణేష్ నవరాత్రులలో మట్టితో తయారు చేసిన ప్రతిమలనే మండపాల్లో ఏర్పాటు చేయాలని గొంప గ్రామానికి చెందిన యువశిల్పి ఎం.నానిబాబు కోరుతున్నారు. నవరాత్రుల కోసం గ్రామంలో నెలకొల్పేందుకు ఏడడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ఆయన తయారు చేస్తున్నారు. భక్తి పేరుతో వినాయకుని విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులతో తయారు చేయడం వల్ల వాతావరణం పెరిగిపోతోందని, దీనిపై గ్రామస్థును చైతన్యవంతం చేసేందుకు ఇలా మట్టి విగ్రహాన్ని నెలకొల్పుతున్నామని ఆయన చెప్పారు. గ్రామానికి చెందిన 130 మంది యువ కుల భాగస్వామ్యంతో ఏడడుగుల విగ్రహాన్ని తయారు చేసి పూజిస్తామన్నారు. గడచిన నాలుగేళ్లుగా మట్టి వినాయకుని ప్రతిమకే ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామానికి చెందిన 70 మంది ఆర్మీలో పని చేస్తున్నారని, వారు క్షేమంగా ఉండాలని, అలాగే ప్రతియేటా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు విస్తారంగా పండాలని కోరుకుంటూ నవరాత్రులు నిర్వహిస్తామని నానిబాబు పేర్కొన్నారు.

వినాయక ఆలయానికి మైక్‌సెట్ వితరణ

రోలుగుంట: మండలంలోని కొవ్వూరు వినాయక ఆలయానికి బంటు రోహిణేశ్వర్, లోకేశ్వరి మైక్‌సెట్‌ను విరాళంగా అందజేశారు. ఈ మేరకు సర్పంచ్ ఈశ్వరరావుకు అందజేశారు. దివంగత యర్రంశెట్టి పోస్టు అప్పలస్వామి జ్ఞాపకార్థం అతని వారసులు రూ.10వేలు విలువ చేసే మైక్‌సెట్‌ను వితరణ చేశారు. కమిటీ సభ్యులు శానాపతి రామారావు, బలిరెడ్డి అప్పారావు, బంటురాజు పాల్గొన్నారు.

3163 మందికి ఎంఆర్ వ్యాక్సినేషన్

రోలుగుంట : మండలంలోని బుచ్చెంపేట ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని పాఠశాలలు, గ్రామాల్లో ఇప్పటి వరకూ 3163 మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశామని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కుసుమ మౌనిక తెలిపారు. బుచ్చెంపేట వైద్యాధికారి కుసుమ మౌనిక తెలిపారు. ఇంకా గ్రామాల్లో పిల్లలు మిగిలిపోయినా,లేదా బయటి ప్రాంతాల నుంచి వచ్చిన పిల్లల కోసం ఆరోగ్య కేంద్రంలోనే ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశామని, గ్రామస్థులు వినియోగించుకోవాలని కోరారు.

109 సర్వేలో భూముల కొనుగోలుపై విచారణ



భూ కొనుగోలుదారుల నుంచి స్టేట్‌మెంట్ తీసుకుంటున్న హెచ్‌డిటీ సూర్యనారాయణ

బుచ్చెయ్యపేట : లింగభూపాలపుర అగ్రహారం రెవెన్యూ పరిధిలో లేని సర్వే నంబరు 109లో 7.9 ఎకరాల భూములను కొనుగోలు చేసిన రైతులను బుధవారం నేవీ భూ సేకారణ విభాగం హెచ్‌డీటీ సూర్యనారాయణ విచారించారు. 109 సర్వే నంబరు ట్యాంపరింగ్‌ను దర్యాప్తులో గుర్తించిన సిట్ అధికారులు జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేశారు. ఈ మేరకు రైతులపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో తహసీల్దార్ కేవీవీ శివ ఫిర్యాదు చేశారు. ఈ ట్యాంపరింగ్‌లో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాత్రపై విచారణ చేపట్టి నివేదక అందజేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమణను కలెక్టరు ప్రవీణ్‌కుమార్ ఆదేశించిన విషయం తెలిసిందే. డిప్యూటీ కలెక్టరు రమణ తొలి విడత దర్యాప్తులో రెవెన్యూ రికార్డులను తనిఖీ చేశారు. రెండో విడత దర్యాప్తులో ట్యాంపరింగ్ అయిన 109 సర్వే నంబరుగా పేర్కొన్న భూములను పరిశీలించారు. 1970 నుంచి నేటి వరకు 109 సర్వేనంబరులో భూ కొనుగోలు విక్రయదారుల నుంచి ఇప్పుడు హెచ్‌డీటీ సూర్యనారాయణ స్టేట్‌మెంట్‌తీసుకున్నారు.

నీటి యాజమాన్యంతో అధిక దిగుబడులు : ఆత్మ పీడీ

బుచ్చెయ్యపేట : నీటి యాజమాన్యంతో అధిక దిగుబడులను సాధించవచ్చునని ఆత్మపీడీ అప్పలస్వామి తెలిపారు. ప్రధాన మంత్రి కృషి సంచాయి యోజన కింద నీటి యాజమాన్యంపై బుధ వారం రైతులకు ఏర్పాటు చేసిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వరి నాట్లు జరిగిన 40 రోజుల వరకు తక్కువగా, వెన్ను అంకురార్పణ దశ, చిరుపొట్ట దశ, పాలు పోసుకున్నపుడు అధికంగా నీరు అందించాలన్నారు. చెరకు నాటిన నాలుగు నెలల వరకు నీటిని



నీటి యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పిసున్న అప్పలస్వామి

అందించాలన్నారు. నేలలో నీరంతా మొక్కకు చెరదని, నిర్ణీత సమయంలో అందించిన పంట పెరుగుదలకు ఉపయోగపడగలదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు శత శాతం సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీపై స్ప్రింక్లర్లు, డ్రిప్‌లు అందజేస్తున్నా మన్నారు. చోడవరం వ్యవసాయ శాఖ ఏడీ సత్యనారాయణ మాట్లాడుతూ బిందు సేద్యం ద్వారా అధిక దిగుబడుల సాధనపై వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సత్తిబాబు మాట్లాడుతూ, వరి నాట్లు వేసేటప్పుడు నారు చివర్ల తుంచి నాటాలన్నారు. ఏఈ శైలజ, ఏఈవో రూప, ఎంపీఈవో గణేష్ తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్ విద్యార్థికి అస్వస్థత



వడ్డాది పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న రాజు

బుచ్చెయ్యపేట : వడ్డాది కేపీడీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం ప్రార్థన జరుగుతుండగా పదో తరగతి విద్యార్థి బండి రాజు స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే అతడిని హుటాహుటిన వడ్డాది పీహెచ్‌సీకి తరలించారు. రెండు గంటల చికిత్స అనంతరం రాజు స్పృహలోనికి రావడంతో ఉపాధ్యాయులు ఊపిరిపీల్చుకున్నారు. చోడవరం మండలం పీఎస్.పేటకుచెందిన రాజు వడ్డాది ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఉంటున్నాడు.

కొత్తకోట పాఠశాలకు ఫ్యాన్‌లు, కుర్చీలు వితరణ



కుర్చీలు, ఫ్యాన్‌లు అందజేస్తున్న కాశీవిశ్వనాథం మిత్రబృందం

రావికమతం: మండలంలోని కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.20 వేల విలువైన మూడు ఫ్యాన్‌లు, 30 కుర్చీలను సింగర్ల కాశీవిశ్వనాథం జ్ఞాపకార్థం ఆయన మిత్రులు, పాఠశాల పూర్వ విద్యార్థులు బుధవారం వితరణగా అందజేశారు. 1990-1995 బ్యాచ్‌కు చెందిన తాము ఇదే కళాశాలలో విద్యనభ్యసించామని వారన్నారు. అందులో సింగర్ల కాశీ విశ్వనాథ ఒకరని అన్నారు. ఆయన మూడు నెలల క్రితం అకాల మరణం చెందడంతో ఆయన జ్ఞాపకార్థం వీటిని పాఠశాల హెచ్‌ఎం మాధవికి అందజేశారు. పూర్వ విద్యార్థులు తోట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల గ్రూపులకు రుణాలు

వ్యవసాయ శాఖ ఏడీ మోహన్‌రావు

రోలుగుంట : మండలంలోని కౌలు రైతులు గ్రూపలుగా ఏర్పడితే ఆయా గ్రూపులకు రుణాలందజేస్తామని నర్సీపట్నం డివిజన్ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వి.మోహన్‌రావు అన్నారు. బుధవారం ఆయన స్థానిక వ్యసాయ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. పలు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 126 మంది కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు ఇచ్చామని, ప్రస్తుతం మూడు గ్రుపులకు సంబంధించిన 15 మంది కౌలు రైతులకు రూ.1.5 లక్షల వంతున రుణంగా ఇచ్చామన్నారు. డివిజన్‌లో 80 శాతం వరి నాట్లు పూర్తయ్యాయని, రోలుగుంట మండలానికి సంబంధించి 1018 ఎకరాల్లో పూర్తయ్యాయన్నారు. అలాగే డివిజన్ వ్యాప్తంగా 7213 హెకార్లలో ఈ క్రాప్ నమోదైందని, రోలుగుంట మండలంలో శతశాతం పూర్తయిందన్నారు. యాంత్రీకణ విధానంలో జనరల్, బీసీ రైతులకు 50 శాతం రాయితీపై, అలాగే ఎస్సీ, ఎస్టీ రైతులకు 70 శాతం రాయితీపై పవర్ టిల్లర్, దమ్ము, దుక్కు సెట్లు, డిస్క్ పడ్లర్, 2 ఎంబీ ప్లోవ్ తదితర పరికరాలను అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది నుంచి యాంత్రీకరణ పరకరాలను కొనుగోలు చేసే రైతులు మొత్తం సొమ్ము చెల్లించాలన్నారు. రాయితీ సొమ్ము పోను మిగిలింది తర్వాత రైతు ఖాతాలో జమవుతుందన్నారు. ఏవో పి.విజేత, ఏఈఓలు శ్రీహరి, చిరంజీవి, ఎంపీఈఓలు భాగ్యలక్ష్మి, వాణి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న ఏడీ మోహన్‌రావు

నర్సీపట్నంలో వర్షం



నర్సీపట్నం మెయిన్‌రోడ్డులో నిలిచిన వర్షపునీరు

నర్సీపట్నం రూరల్: మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం సాయంత్రం వర్షం కురిసింది. నర్సీపట్నం, వేములపూడి, పెదబొడ్డేపల్లి, చెట్టుపల్లి,ఒ.ఎల్.పురం, గబ్బాడ, దుగ్గాడ, బలిఘట్టం, ఒ.ఎల్.పురం, తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో ప్రధాన రహదారిపై వర్షపునీరు నిలిచిపోయింది. ఈ వర్షం వల్ల ఇటీవల వేసిన వరినాట్లకు ఎంతో మేలుచేకూరుతుందని పలువురు అంటున్నారు. సరుగుడు, చెరకు పంటలకు ఈ వర్షంతో ఉపయోగం ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నిరుపయోగంగా మరుగుదొడ్లు



మండల పరిషత్ వద్ద నిరుపయోగంగా వున్న మరుగుదొడ్లు

మాకవరపాలెం: ఏడాది కాలంగా మరుగుదొడ్ల నిర్మాణం నిలిచిపోయినా అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. మండల పరిషత్ కార్యాలయంలో సమావేశాలు, పనుల కోసం వచ్చే వారికి మరుగుదొడ్లు నిరుప యోగంగా దర్శనమిస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మండల పరిషత్ కార్యాలయంలో మరుగుదొడ్డి నిర్మాణాలు లేక ఉపాధి కార్యాలయం, వెలుగు కార్యాలయాన్ని అశ్రయించాల్సి వస్తోందని పలువురు మహిళా ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్డి నిర్మాణాలపై ప్రచారం చేసే అధికారులు కార్యాలయాల వద్ద మరుగుదొడ్లు లేకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనమని పలువురు నాయకులు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి మండల పరిషత్ వద్ద మరుగుదొడ్డి నిర్మాణాలు పూర్తిచేయాలని పలు శాఖల అధికారులు,నాయకులు కోరుతున్నారు.

నాట్లు దూరంగా వేయాలి



తామరంలో పొలం పిలుస్తోంది నిర్వహిస్తున్న అధికారులు

మాకవరపాలెం:వరి నాట్లు దూరంగా వేస్తే తెగుళ్ల నుంచి బయటపడవచ్చునని వ్యవసాయ అధికారి హేమ తెలిపారు.బుధవారం గిడుతూరు,తామరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.ప్రస్తుతం వరి నాట్లు వేసే రైతులు వ్యవసాయ అధికారులు సూచనలను పాటించాలన్నారు. ముదురు నారు వేసే రైతులు నాట్లను దగ్గరగా వేయాలన్నారు. సకాలంలో వేసే నాట్లు మాత్రం దూరంగా వేయాలని, కాలిబాటలు నిర్వహించాలన్నారు. దీనివల్ల వరికి గాలి వెలుతురు బాగా తగులుతుందన్నారు.

ఏఎల్‌పురం హైస్కూల్‌లో టీచర్ల కొరత

పట్టించుకోని అధికారులు
ఇబ్బందుల్లో విద్యార్థులు



ఏఎల్‌పురం ఉన్నత పాఠశాల

కృష్ణాదేవిపేట: గొలుగొండ మండలం ఏఎల్‌పురంలో 900 మంది విద్యార్థులు వున్న ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఉపాధ్యాయుల్లో నలుగురు బదిలీపై వెళ్లగా మరో ఇద్దరు వెళ్లాల్సి వుంది. బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయుల్లో ఇద్దరు జీవశాస్త్రం, ఇద్దరు, ఫిజిక్స్, ఇంగ్లీష్ బోధిస్తారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న గణిత ఉపాధ్యాయురాలు ఆరు నెలలు మెడికల్ లీవ్ తీసుకున్నారు. గత ఏడాది ఆరుగురు కొరత వున్నప్పటికీ ఉపాధ్యాయులు బోధన కోసం అధిక సమయం వెచ్చించారు. ఈ ఏడాది 900 మంది విద్యార్థులకు 15 సెక్షన్లు వుండగా జీవశాస్త్రం, ఫిజిక్స్‌కు ఒక్కొక్క ఉపాధ్యాయుడు వున్నారు. ఫిజిక్స్ పోస్టులు రెండు కొరత కాగా లెక్కలు, హిందీ, ఇంగ్లీష్, జీవశాస్త్రం పోస్టులు భర్తీచేయాల్సి వుంది. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఘనంగా 'టంగుటూరి' జయంతి



టంగుటూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ సీహెచ్ సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం టౌన్: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నర్సీపట్నంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఎన్టీఆర్ మినీస్టేడియంలో ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, కమిషనర్ జంపా సురేంద్రలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా వైస్‌చైర్మన్ సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ ప్రకాశం పంతులు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు ఎనలేనివన్నారు. ప్రతిఒక్కరూ ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. టీడీపీ నాయకులు రుత్తల చినరమణ, మున్సిపల్ ఏఈలు డి.శ్రీహరి, నారాయణ, ఆర్వో నీలిమ, మేనేజర్ రాఘవాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాకర్స్‌క్లబ్ అధ్యక్షులు ఎ.వరహాలనాయుడు నేతృత్వంలో రిటైర్డ్ ఎంఈవో జె.ఎస్.ఎస్.నాగేశ్వరరావు, వాకర్స్‌క్లబ్ ప్రతినిధులంతా ఎన్టీఆర్ మినీ స్టేడియంలో టంగుటూరి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి

నాతవరం: మండలంలో హౌసింగ్ లబ్ధిదారులు ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని హౌసింగ్ డీ.ఎస్.వి.ఎస్.శ్రీనివాస్ అన్నారు. 2017-18 సంవత్సరానికి సంబంధించి మండలానికి 739 ఎన్టీఆర్ ఇళ్లు మంజూరయ్యాయన్నారు. హౌసింగ్ లబ్ధిదారులు తమ బ్యాంకు ఖాతాలకు ఆధార్‌కార్డు అనుసంధానం చేయాలని కోరారు. స్టేట్‌బ్యాంకులో రూ.2వేలు, గ్రామీణ బ్యాంకులో రూ.500 బ్యాలెన్స్ ఉండేలా చూసుకోవాలన్నారు. 2016-17 సంవత్సరంలో మంజూరైన ఎన్టీఆర్ ఇళ్లను సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తిచేయాలన్నారు. త్వరలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు హౌసింగ్ లబ్ధిదారులకు మంజూరుకానున్నాయని డీఈ తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన కింద ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణ పనులు పూర్తిచేయాలని కోరారు.

వినాయక ప్రతిమల పంపిణీ



అబీద్ జంక్షన్‌లో వినాయక ప్రతిమలు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రామారావు

నర్సీపట్నం రూరల్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈప్రతిమలను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీహెచ్‌టీ రామారావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ డి.రాఘవేంద్రరావు, సభ్యులు కె.ఎన్.మూర్తి, శెట్టి సత్యనారాయణమూర్తి, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ఉపాధ్యాయుడిని నియమించాలి

నాతవరం: మండలంలోని చమ్మచింత హైస్కూల్‌లో తెలుగు సబ్జెక్ట్ బోధించే ఉపాధ్యాయుడిని నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. 2004లో స్కూల్‌ను హైస్కూల్‌గా అప్‌గ్రేడ్‌గా చేశారని, అప్పటి నుంచి తెలుగు బోధించే ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఈ విషయమై జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లినా ఫలితంలేదన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి చమ్మచింత హైస్కూల్‌కు ఉపాధ్యాయుడిని నియమించాలని కోరుతున్నారు.

విద్యార్థుల సౌకర్యాల మెరుగుకు కృషి

నర్సీపట్నం టౌన్: వసతిగృహంలో చదువుతున్న విద్యార్థులకు సౌకర్యాల మెరుగునకు కృషిచేస్తున్నామని ఏఎస్‌డబ్ల్యూవో టి.సత్యనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్సీకాలనీలోగల బాలుర వసతిగృహంలో విద్యార్థులకు పట్టణ ఎస్ఐ జి.ఎన్.అప్పన్న సమక్షంలో హెచ్‌బీ పెన్సిళ్లు, రబ్బర్లు, డ్రాయింగ్ పుస్తకాలు, గ్రాఫ్‌బుక్స్, డ్రాయింగ్ పెన్సిళ్లు, స్కేల్స్, కాంపస్ బాక్సులు అందజేశారు. పదో తరగతి విద్యార్థులకు వాటర్‌బాటిల్స్ 1,060, ఎల్‌ఈడీ బల్బులు, కార్పెట్స్ తదితర సామగ్రిని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులంతా చదువుకోవాలన్నారు. వసతిగృహంలో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వార్డెన్ జె.రామసత్యనారాయణ, డీహెచ్‌పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు పాల్గొన్నారు.

ఆఖరి దమ్ములో జింకుతో తెగుళ్ల నివారణ

నర్సీపట్నం రూరల్: రైతులు వరినాట్లకు సంబంధించి ఆఖరి దమ్ములో ఎకరాకు 20కిలోల జింక్‌ను వేసినట్టయితే తెగుళ్లను నివారించడానికి ఆస్కారం ఉంటుందని మండల వ్యవసాయాధికారిణి ఝూన్సీలక్ష్మి అన్నారు. మండలంలోని బలిఘట్టం, అయ్యన్నపాలెం గ్రామాల్లో వ్యవసాయాధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయాధికారి కె.ఝూన్సీ మాట్లాడుతూ రైతులు వరినాట్లు వేసేటప్పుడు రెండు మూడు కుదుళ్లను దూరం దూరంగా వేయాలన్నారు. అలా వేసినట్టయితే మంచి దుబ్బు చేస్తుందన్నారు. ఎకరా వరిపొలంలో ఆఖరి దమ్ములో భాస్వరం లేకుండా 20 కిలోల జింక్‌ను వేసినట్టయితే మంచి ఫలితాలు కనిపిస్తాయన్నారు. రైతులకు 50శాతం రాయితీపై ఆయిల్ ఇంజన్‌లు అందించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో రైతులు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

బడి రుణం తీర్చుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో అమృత్‌కుమార్

నాతవరం: బడి రుణం తీర్చుకోవడానికి పూర్వ విద్యార్థులు, దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఎంఈవో అమృత్‌కుమార్ కోరారు. బుధవారం నాతవరం ఎంఆర్సీ భవనంలో హెచ్‌ఎంల సమావేశం జరిగింది. ఈసమావేశంలో అమృత్‌కుమార్ మాట్లాడుతూ బడిరుణం కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి పాఠశాలకు రెండు గ్యాస్ సిలిండర్లు, ఒక గ్యాస్ కనెక్షన్ మంజూరు అవుతున్నాయన్నారు. వీటికి 4,700 రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. దాతల సహకారంతో ఈసొమ్ము చెల్లించాలని కోరారు. ఎన్‌ఆర్‌ఐ వెంకటేశ్వరరావు గత ఏడాది నాతవరం మండలంలో 14 పాఠశాలలకు డిజిటల్ పరికరాలను ఇచ్చారని, ఇవి నిరుపయోగంగా లేకుండా సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. ఆనందలహరి అభ్యసనం కార్యక్రమంలో ఆటపాటల ద్వారా విద్యను బోధించాలని కోరారు. గన్నవరం, ములగపూడి పాఠశాలలను ఆనందలహరి కార్యక్రమానికి మొదటిగా ఎంపిక చేశామన్నారు. తాండవ హైస్కూల్ హెచ్‌ఎం కామేశ్వరరావు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

నర్సీపట్నం రూరల్: మండలంలోని తొమ్మిది పంచాయతీల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో రమణబాబు అన్నారు. బుధవారం ఆయన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలసి వేములపూడి, గబ్బాడ గ్రామాల్లో పర్యటించారు. వేములపూడి పంచాయతీలో 2,300 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాల్సి వుండగా ఇప్పటివరకు 1,600 పూర్తిచేశామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ నాగమల్లేశ్వరి, ఐఈటీ జాని, పంచాయతీ కార్యదర్శి బి.ఎ.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గొడిచెర్ల హైస్కూల్‌లో...

800 మందికి రెండే మరుగుదొడ్లు



- బాలికలకు నరకయాతన
- వెంటాడుతున్న తాగునీటి సమస్య
- బాటిళ్లతో నీరు తెచ్చుకుంటున్న విద్యార్థులు
- పాడవుతున్న సైకిళ్లు



పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లు



విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన తాగునీరు

నక్కపల్లి : మండలంలోని గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు ఎనిమిది వందల మంది విద్యార్థులు ఉన్నారు. గొడిచెర్ల, కొత్తూరు, డొంకాడ, జి.జగన్నాథపురం, రేబాక, గుల్లిపాడు, ముకుందరాజుపేట, రమణయ్యపేట, దేవవరం, చిన రాంభద్రపురం, సీతానగరం తదితర గ్రామాలకు చెందిన విద్యార్థులు టెన్త్ చదవాలంటే గొడిచెర్ల హైస్కూల్‌కే రావాలి. ఇక్కడ టెన్త్‌లో ఏటా 96 శాతం నుంచి 100 శాతం ఫలితాలను ఈ పాఠశాల సాధిస్తోంది. కాని సదుపాయాలు మాత్రం లేకపోవడంతో విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. పాఠశాలలో సుమారు నాలుగు వందల వరకు బాలికలు చదువుతున్నారు. బాలబాలికలకు కలిపి రెండు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. మరుగుదొడ్లు లేకపోవడంతో బాలికలు నరకయాతన పడుతున్నారు. బాలికల కోసం అధిక సంఖ్యలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని పలువురు విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థులకు వేధిస్తున్న మరో సమస్య తాగునీరు. విద్యార్థులు తమ వెంట తాగునీరు బాటిళ్లు తెచ్చుకోవాల్సి వస్తుంది. ఒక వేళ బాటిల్ తెచ్చుకోకపోతే తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు విద్యార్థులు తెలిపారు. ట్యాంకును ఏర్పాటు చేసి తాగునీటిని పాఠశాల యాజమాన్యం అందుబాటులో ఉంచుతున్నా పిల్లల దాహార్తిని తీర్చలేకపోతుంది. గ్రామంలో నిర్మించిన రక్షిత నీటి పథకం నుంచి పాఠశాలకు పైప్ లైన్ ద్వారా నీరు సరఫరా చేయాలన్న ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. గ్రామీణ ప్రాంత బాలబాలికలు సైకిళ్లపై రాకపోకలు చేస్తున్నారు. పాఠశాలలో షెల్టర్ లేకపోవడంతో ఎండకు ఎండి, వర్షానికి సైకిళ్లు తడిచి పాడవుతున్నాయి. ఎండలు గట్టిగా ఉన్నప్పుడు సైకిళ్లకు గాలి తగ్గిపోతుంది. ఇలా రోజుకు 30 మంది వరకూ ఇబ్బందులు పడుతున్నారు.

మైదానం అధ్వానం

పాఠశాలకు విశాలమైన మైదానం ఉంది. ఏ మాత్రం చినుకులు పడినా మైదానమంతా చిత్తడిగా తయారవుతుంది. మైదానంలో మరమ్మతులు చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి దాపురించింది. భారీ వర్షాలు కురిస్తే కొన్ని రోజులపాటు వర్షపు నీరు నిలిచిపోతుంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఎత్తుదిగుడులు లేకుండా, మైదానం చదును చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

మరుగుదొడ్లు లేక బాలికలు నరకయాతన



మా పాఠశాలలో మరుగుదొడ్లు లేక బాలికలు నరకయాతన పడుతున్నారు. అత్యవసర పరిస్థితిలో బాలురు బయటకు వెళ్లే అవకాశం ఉంటుంది. కానీ బాలికలు ఎక్కడికి వెళతారు? పాఠశాలలో 20 వరకు మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉంది. .

డి.ఎస్.భవానీ, ప్రధానోపాధ్యాయరాలు

మా బాధ ఎవరికి చెప్పుకోగలం?



పాఠశాలలో వసతి సమస్య లేదు. విద్యా బోధన బాగుంది. కానీ మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉంది. పాఠశాలలో ఒకే మరుగుదొడ్డి ఉంది. దీనివల్ల బాలికలందరూ ఇబ్బందులు పడుతున్నాం. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉంటున్న మేము బాధ ఎవరికి చెప్పుకోగలం?

ఎన్.దీపిక, 9వ తరగతి విద్యార్థిని

తాగునీటికి ఇబ్బందే



మా స్కూల్ హెచ్‌ఎం మినరల్ వాటర్‌ను ఒక ట్యాంకులో ఏర్పాటు చేయిస్తున్నారు. ఒక్కోసారి మినరల్ వాటర్ రాకపోతే తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నాం. ఎనిమిది మందికి ప్రతి రోజూ మినరల్ వాటర్‌ను తెప్పించడం కష్టమే. తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతున్నాం.

ఎన్.దుర్గాదేవి, 9వ తరగతి విద్యార్థిని

నేడు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



పంపిణీకి సిద్ధం చేసిన మట్టి వినాయకుడు, పుస్తకం

పాయకరావుపేట : పాయకరావుపేట పట్టణంలో 'ఆంధ్రజ్యోతి' పత్రిక ఏజెంట్ గ్రంధి శ్రీనివాస్ గురువారం మట్టి వినాయకుడు విగ్రహాలను పంపిణీ చేయనున్నారు. గత ఏడేళ్లుగా పట్టణానికి చెందిన పలువురి దాతల సాయంతో పట్టణ ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీచేస్తున్నారు. అదే విధంగా ఈ ఏడాది 2,000 మట్టి విగ్రహాలతోపాటు వినాయక పూజా పుస్తకాలు, పసుపు కుంకుమ ప్యాకెట్లు పట్టణ ప్రజలకు అందజేసేందుకు ఏర్పాట్లు చేశారు. స్థానిక ఎస్‌బీఐ ఎదుట ఉదయం 10 గంటల నుంచి పంపిణీ చేయనున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

బడి రుణం తీర్చుకున్న పూర్వ విద్యార్థి



విద్యార్థులకు టై, బెల్టు, గుర్తింపు కార్డులు అందజేస్తున్న బాజ్జీ

నక్కపల్లి : మండలంలోని ఉపమాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పూర్తి విద్యార్థి, టీడీపీ నేత కొప్పిశెట్టి బుజ్జి బడి రుణం తీర్చుకున్నారు. తాను చదివిన పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న 120 మంది విద్యార్థులకు రూ.10 వేల విలువ చేసే టై, బెల్టులు, గుర్తింపు కార్డులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ త్వరలో బూట్లు పంపిణీ చేస్తానని చెప్పారు. ప్రతి సంవత్సరం ఈ విధంగా పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నగిరెడ్డి రమణారావు, ఉపమాక ఎంపీటీసీ సభ్యుడు కొప్పిశెట్టి హరి, ఉపాధ్యాయులు కె.లలిత, కుమారి తదితరులు పాల్గొన్నారు.

రుణాల కోసం ఇంటర్వ్యూల ప్రారంభం



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

నక్కపల్లి : ఎస్సీ, బీసీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇచ్చేందుకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి. ఎంపీపీ మునపర్తి లావణ్య అధ్యక్షతన నిర్వహించిన ఇంటర్వ్యూలకు నక్కపల్లి, ఉపమాక, గొడిచెర్ల, రేబాక, రమణయ్యపేట గ్రామాల యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈఓపీఆర్‌డీ పి.ఎస్.కుమార్, మండల పరిషత్ చీఫ్ అడ్వయిజర్ కళ్లేపల్లి బాబ్జీరాజు, ఉపమాక ఎస్‌బీఐ మేనేజర్ బాలాజీ, గొడిచెర్ల, నక్కపల్లి ఏపీజీవీబీ మేనేజర్లు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

పాయకరావుపేట : సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకుని యువత ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలని స్క్రీనింగ్ కమిటీ సభ్యుడు, ఎంపీటీసీ సభ్యుడు బొంది కాశీవిశ్వనాథం అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలు తీసుకున్నవారు యూనిట్లు ఏర్పాటు చేసి ఉపాధి పొందడంతోపాటు బ్యాంకు నుంచి తీసుకున్న రుణం నిర్ణీత సమయంలో తీర్చాలని సూచించారు. అనంతరం పాయకరావుపేటలోని ఎస్‌బీఐ, ఎస్‌బీఐ-1 పరిధిలోని ఎస్సీ సబ్సిడీ రుణాల మంజూరుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.వి.బి.గుర్నాధరావు, ఎంపీడీఓ ఎ.ఎ.సాంబశివరావు, ఎస్‌బీఐ మేనేజరు సౌమిత్రితోపాటు స్క్రీనింగ్ కమిటీ సభ్యులు గణపర్తి రాజబాబు, పల్లా విలియంకేరి తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు అనుమతులు తీసుకోవాలి

ఎస్‌ఐ వి.సత్యనారాయణ



పాయకరావుపేట : గణపతి ఉత్సవాలకు నిర్వాహకులు ముందుగా అనుమతి తీసుకోవాలని ఎస్‌ఐ వి.సత్యనారాయణ తెలిపారు. పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం నిర్వహించే వారు పోలీసు అనుమతులు తీసుకోవాలని సూచించారు. పోలీసుల అనుమతి లేకుండా ఉత్సవాలు నిర్వహించినా, వినాయక చవితి పేరు చెప్పి చందాలు వసూలు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ హెచ్చరించారు.

పారిశుధ్య పనులపై శ్రద్ధ కనబరచాలి

నర్సీపట్నం డీఎల్‌పీఓ శిరీషారాణి



పారిశుధ్యపనులు పరిశీలిస్తున్న శిరీషారాణి

నక్కపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనులపై శ్రద్ధ కనబరచాలని నర్సీపట్నం డీఎల్‌పీఓ శిరీషారాణి అన్నారు. బుధవారం నక్కపల్లి, కాగిత, అమలాపురం గ్రామాలను ఆమె పరిశీలించారు. నక్కపల్లి పంచాయతీలో ఇళ్ల జియోట్యాగింగ్ పనులు సకాలంలో జరగడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగిత, అమలాపురం పంచాయతీల్లో రికార్డులను పరిశీలించారు. కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ అనుమతుల్లేకుండా సిబ్బంది జీత, భత్యాలు చెల్లిస్తే కార్యదర్శులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. బోర్ల వద్ద ఇంకుడు గుంతలు తవ్వించాలని, పంచాయతీల్లో సంపదన తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆమెతోపాటు ఈవోఆర్‌డీ పీఎస్ కుమార్ ఉన్నారు.



మాట్లాడుతున్న సునంద

బాలల హక్కులు, సంరక్షణపై అవగాహన

ఎస్.రాయవరం : జిల్లా కిశోర్ బాలికల వనరుల కేంద్రం, యునిసెఫ్ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ కమిటీ సభ్యులకు బాలల హక్కులు, సంరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో జిల్లా కిశోర్ బాలికల వనరుల కేంద్రం కో-ఆర్డినేటర్ సునంద అవగాహన కల్పించారు. సదస్సులో ఎంపీడీవో స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల ఉప ఎన్నిక ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చ

ఎలమంచిలి : నంద్యాల ఉప ఎన్నికలో వందల కోట్ల రూపాయలు వెచ్చించి గెలవాలని టీడీపీ, వైసీపీ చేసిన ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చేలా ఉన్నాయని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జీవీ సత్యనారాయణ మూర్తి విమర్శించారు. బుధవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. రెండు పార్టీలు నైతిక విలువలు పాటించకుండా డబ్బుకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చాయని ఆరోపించారు. చంద్రబాబు చెబుతున్న అభివృద్ధి పనుల్లో అమరావతి, పోలవరం పనులు ఎక్కడివి అక్కడే ఉన్నాయన్నారు. ఆయనతో పాటు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి స్టాలిన్, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు టెలీ కాన్ఫరెన్స్

రాంబిలి : మండలంలోని లాలంకోడూరు ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులకు బోధనా పద్ధతులు, విషయ పరిజ్ఞానంపై టెలీ కాన్ఫరెన్స్ జరిగింది. 6 నుంచి 8 తరగతులకు బోధించే ఉపాధ్యాయులకు సబ్జెక్టుల వారీగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా హైస్కూల్ హెచ్ఎం దుర్గాభవాని మాట్లాడుతూ విద్యార్థులకు సులువైన రీతిలో బోధన చేసేందుకు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో పీఆర్‌పీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాల్లో నిబంధనలు పాటించండి

రాంలిల్లి : వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు పోలీసుల నిబంధనలు పాటించాలని ఎస్ఐ కుమార్ స్వామి తెలిపారు.బుధవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో వినాయక ఉత్సవాలు నిర్వహించేవారు స్టేజీలకు, మైక్ ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఈ మేరకు గ్రామాల వారీగా ఉత్సవాలు నిర్వహించేవారి వివరాలు సేకరిస్తున్నామన్నారు. ఉత్సవాలు చట్టప్రకారం లేకపోతే చర్యలు తప్పవన్నారు.



అచ్యుతాపురంలో నేతలు, అధికారుల నివాళి



టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న రమాకుమారి

టంగుటూరి బాటలో నడుద్దాం

మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి

ఎలమంచిలి : ఆంధ్ర కేసరి, మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులను యువత ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని తులసీనగర్‌లో జరిగిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సభలో ఆమె మాట్లాడారు. బ్రిటీష్ పాలనలో సైమన్ కమిషన్‌కు వ్యతిరేఖంగా పోరాటం సాగించిన ధీరుడు మన తెలుగు వాడు కావడం గర్వకారణమన్నారు. తెలుగు రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా పని చేసిన ఆయన ఘనత ఎనలేనిదని కొనియాడారు. అంతకుముందు చైర్‌పర్సన్‌తో పాటు కౌన్సిలర్ మళ్ల శైలజ టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నేత మళ్ల కొండబాబు, ఆడారి రమణ, గాయత్రి సేవా ట్రస్ట్ ప్రతినిధి సూర్యనారాయణమూర్తి, సీహెచ్ సోమేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే మర్రిబంద పాఠశాలలోనూ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వినోద్‌కుమార్ టంగుటూరి గురించి విద్యార్థులకు వివరించారు.

ఆదర్శ నేత.. టంగుటూరి : ఎంపీపీ చేకూరి

అచ్యుతాపురం : తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి టంగుటూరి ప్రకాశం పంతులు అని ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన టంగుటూరి జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. బ్రిటీష్ పాలకులను ఎదురించి ఆంధ్ర కేసరిగా పేరు తెచ్చుకోవడమే కాకుండా రాష్ట్రానికి ప్రథమ ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు. తెలుగు జాతి పౌరుషాన్ని, పట్టుదలను అప్పట్లోనే ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి టంగుటూరి అనిని కొనియాడారు. అంతకుముందు పలువురు టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బలరాముడు, ఈఓఆర్డీ కళ్యాణి, పీలా తులసీరామ్, దేశంశెట్టి శంకరరావు, కూనిశెట్టి రమణ, తదితరులు పాల్గొన్నారు.



వయ్యారి భామ గురించి వివరిస్తున్న నైరా విద్యార్థులు

వయ్యారిభామను ఆదిలోనే తొలగించండి

మునగపాక: అరబుపాలెం పంట భూముల్లో వయ్యారిభామ కలుపు మొక్క ప్రభావం ఎక్కువగా ఉందని నైరాకళాశాల విద్యార్థులు తెలిపారు. బుధవారం వారు ఇక్కడి పంట పొలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు వయ్యారిభామ కలుపు మొక్క చేసే చెడు ప్రభావం గురించి వివరించారు.ఆ మొక్క వల్ల పంటలతో పాటు మనుషులకు, జంతువులకు వచ్చే వ్యాధుల గురించి తెలిపారు. దాని వల్ల నేల సారం తగ్గి పంట నాణ్యత తగ్గిపోతుందన్నారు. నివారణకు సమగ్ర కలుపు యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు.

మిషన్ అంత్యోదయకు ఐదు గ్రామాలు ఎంపిక : ఎంపీపీ

అచ్యుతాపురం : మండలంలో ఓడీఎఫ్ గ్రామాలైన మార్టూరు, జగ్గన్నపేట, జంగులూరు, ఇరువాడ, నునపర్తిని మిషన్ అంత్యోదయ పథకానికి ఎంపిక చేశామని ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు తెలిపారు. బుధవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ప్రజల ఆర్థిక స్థోమత పెంచడానికి స్కిల్ డెవలప్‌మెంట్, వ్యవసాయం, స్వయం ఉపాధి వంటి కార్యక్రమాలు అమలు చేయనున్నట్టు తెలిపారు. ఈ మేరకు అక్కడి వనరుల గురించి తెలియజేయాలని సర్పంచులకు సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ బలరాముడు,ఈఓపీఆర్‌డీ కళ్యాణి, సర్పంచులు సతీష్, రెడ్డి సన్యాసినాయుడు, కేవీ రమణ, లాలం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ వర్తింపజేయాలని వినతి

అచ్యుతాపురం : తమకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరుతూ పెదపాడుకి చెందిన రైతులు తహసీల్దార్ రవి కుమార్‌కి బుధవారం వినతిపత్రం అందజేశారు. పెదపాడు పీఏసీఎస్‌లో సేనాపతి సన్యాసమ్మ రూ. 9 వేలు రుణం తీసుకుంది. రుణమాఫీ జరుగుతుందని బకాయి కట్టలేదు. దీంతో వడ్డీ రూ. 10847, ఏఆర్‌బీ అంటూ మరో రూ. 160 కలిపి మొత్తం రూ. 20110 చెల్లించాలంటూ పీఏసీఎస్ అధికారులు ఆమెకు నోటీసులు పంపారు. అలాగే సేనాపతి నూకరాజు అసలు 33307 కాగా వడ్డీతో కలిపి 70050 చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. రొబ్బా సాంబమూర్తి, అమ్మలు పరిస్థితి కూడా ఇంతే. ఈ నేపథ్యంలో వారు మాఫీ వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

ఎలమంచిలి : పట్టణంలోని రాజీవ్ గాంధీ క్రీడా ప్రాంగణంలో ఉన్న కోర్టు సముదాయంలోని న్యాయవాదులు బుధవారం విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఒక సర్క్యులర్‌కు వ్యతిరేకంగా ఈ నిరసన చేపట్టారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీఎస్ఆర్‌సీ పట్నాయక్, సీనియర్ న్యాయవాదులు కెఎల్ఎన్, రమణమూర్తి, పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

ఎలమంచిలి: మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణ, పలు బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

రాంబిల్లి : గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు హామీ ఇచ్చినట్టు గీత కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పిల్లి శ్రీను అన్నారు. బుధవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని నాలుగు సొసైటీల్లో సుమారు 1500 కుటుంబాలు కల్లు గీత ఆధారంగా జీవనం సాగిస్తున్నారన్నారు. వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. అర్హులైన వారు గీత పారిశ్రామిక సహకార సంఘం ద్వారా రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 50 ఏళ్లు దాటిన వారికి పింఛన్లు ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

రాంబిల్లి : వ్యవసాయంలో మంచి దిగుబడి సాధించాలంటే రైతులు అధికారుల సూచనలు పాటించాలని ఏఓ గాయత్రి సూచించారు. బుధవారం దిమిలి, కట్టుబోలు గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో రైతులు వరి నాట్లు వేస్తున్నారన్నారు. నాట్లు వేసే రైతులు నారు చివరులు తుంచి నాటడం వల్ల కాండం తొలుచు పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చునన్నారు. పొలంలో 2 మీటర్లకు 20 సెంటీ మీటర్లు కాలిబాటలు వేసుకోవాలన్నారు. వ్యవసాయాధికారుల సిఫార్సు మేరకు ఎరువులు వాడాలన్నారు. అనంతరం కట్టుబోలులో రైతులకు 60 కిలోల కంది విత్తనాలు ఉచితంగా అందజేశారు.

వివాదాస్పదంగా కాలువ పనులు

అచ్యుతాపురం : భోగాపురం పంచాయతీ కొల్లివాని కొంపలు వద్ద కాలువ పనులు వివాదాస్పదంగా మారాయి. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తప్పనిసరిగా కాలువ తీయాల్సిందేనని తహసీల్దార్ రవికుమార్ ఉత్తర్వులు జారీ చేయడంతో పోలీసుల సహాయంతో రెవెన్యూ సిబ్బంది పనులు చేపట్టారు. మడుతూరు జంక్షన్ నుంచి భోగాపురం పంచాయతీ రెవెన్యూ గ్రామాలైన కొల్లివాని కొంపలు, తట్టవానిపాలెం మీదుగా మడుతూరు ఎర్రచెరువుకి నీరు పోవడానికి గెడ్డ ఉండేది. చీమలాపల్లి పంచాయతీ అప్పన్నపాలెం గ్రామానికి చెందిన వ్యక్తులు గెడ్డలో ఉన్న తాటి చెట్లు నరికి గెడ్డను పూడ్చి వ్యవసాయ భూమిగా మార్చేస్తున్నారు. ఫలితంగా ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీరు ఇళ్లలోకి వెళ్లిపోతుందని కొల్లివానికొంపలు గ్రామస్తులు తహసీల్దార్‌కి ఫిర్యాదు చేశారు. ఆయన సిబ్బందితో విచారణ జరిపించారు. అంతేకాక ఆక్రమణదారులను వెంటనే తొలగించి కాలువ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు స్థానిక ఏఎస్ఐ సీహెచ్ మల్లేశ్వరరావు, ఆర్ఐ సురేష్ సిబ్బందితో వచ్చి బుధవారం కాలువ తీత పనులు ప్రారంభించారు. అయితే ప్రత్యర్థులు దీన్ని అడ్డుకున్నారు. తమ జిరాయితీ భూముల నుంచి కాలువ తీయటానికి వీలులేదని అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. తహసీల్దార్ నిర్ధిష్టమైన ఆదేశాలి చ్చారు కనుక కాలువ పనులు పూర్తి చేయాల్సిందేనని అధికారులు ఎక్సవేటర్ సహాయంతో సాయంత్రానికి పనులు పూర్తి చేశారు.



అధికారులతో ఆక్రమణదారుల వాగ్వదం

నిబంధనలు ప్రకారమే : తహసీల్దార్

నిబందలను ప్రకారమే ఆక్రమణలను తొలగిస్తున్నామని తహసీల్దార్ తెలిపారు. కొల్లివానికొంపలు గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాను మండల సర్వేయర్, ఆర్ఐ, వీఆర్వోలతో విచారణ జరిపించానన్నారు. ఈ మేరకు చర్యలు తీసుకున్నామని చెప్పారు.

'కార్యకర్తలే పార్టీకి ప్రాణం'



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మాధవ్

మునగపాక : కార్యకర్తల బలమే ఏ పార్టీకైనా ముఖ్యమని, అటువంటి కార్యకర్తలు అకాల మరణం పొందితే ఆ కుటుంబాన్ని ఆదుకునే విధంగా కృషి చేస్తుందని ఎమ్మెల్సీ మాధవ్ భరోసా ఇచ్చారు. ఇటీవల మరణించిన బీజేపీ సీనియర్ కార్యకర్త కారు అప్పారావు కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. అనంతరం జరిగిన సంతాప సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తగా, డాక్టర్ బద్దెం అనుచరునిగా గుర్తింపు పొందిన కారు అప్పారావు పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. అప్పారావు కుటుంబాన్ని ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బద్దెం సూర్యనారాయణ, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మట్టి గణపతికి జై

- కొందరి సంకల్పం.. అందరిలో చైతన్యం
- పర్యావరణ పరిరక్షణకు పలువురు కంకణం
- మట్టి వినాయక విగ్రహాలను పూజించడం వల్ల ప్రయోజనాలపై విస్తృత ప్రచారం
- పట్టణవాసుల్లో పెరిగిన అవగాహన





అనకాపల్లి : పర్యావరణ పరి రక్షణకు అనకాపల్లి పట్టణవాసులు నడుం బిగించారు. పదేళ్ల క్రితం నుంచి కొన్ని స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి అందరిలో చైతన్యం నింపింది. ఫలి తంగా మట్టి వినాయక విగ్రహాలను పూజించేందుకు, ఇళ్ల వద్ద మొక్కల పెంపకానికి చాలామంది ప్రాధాన్యం ఇస్తున్నారు. కాలుష్యం విషయమై ఎప్పటి నుంచో కలత చెందుతున్న సామాజిక కార్యకర్త ఆడారి కుమారస్వామి వినాయక విగ్రహాల తయారీలో మార్పు తీసుకురావాలని 2006 నుంచి పోరాటం ప్రారంభించారు. టీడీపీ నాయకుడు మళ్ల సురేంద్ర, వైసీపీ నాయకుడు మందపాటి జానకిరామరాజు, స్పందించే హృదయం చారి టబుల్ ట్రస్టు ప్రతినిధి ఆడారి మూర్తి, గ్రీన్‌క్లబ్ అధ్యక్షుడు కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ తదితరులు సైతం ఇదే సంకల్పంతో అడుగులు వేశారు. ముఖ్యంగా వినాయక చవితి రోజున మట్టి వినాయక విగ్ర హాలు పూజించడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన తీసుకొచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే అనర్థాలపై చైతన్యం కలిగించడంలో విజయం సాధించారు. ఫలితంగా ఒకానొక దశలో మట్టి వినాయక విగ్రహాలు కనుమరుగయ్యే పరిస్థితి దాపురిం చిన రోజుల నుంచి ఇప్పుడు అంతా ఈ విగ్రహాలకే పూజలు చేసే స్థి తిని తీసుకువచ్చారు. ఇందుకు పట్టణవాసులతో పాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు ఈ యజ్ఞంలో భాగస్వాములు కావ డంతో అందరిలో మంచి మార్పు వచ్చిందని చెప్పవచ్చు. ఇదిలావుంటే, కుమార్ వినాయక ఉత్సవ సామూహిక నిమజ్జనోత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో ముందుగా పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వ్యాసర చన , క్విజ్ పోటీలు నిర్వహించడంతో పాటు, మట్టి వినాయక విగ్ర హాలు పంపిణీ చేయడం వంటివి చేపట్టారు. విగ్రహాలు తయారు చేసే శిల్పులకు సంప్రదాయ విగ్రహాలు తయారు చేయాలని వినతి పత్రాలు అందించేవారు. అంకాక, ఏటా మట్టి విగ్రహాల పోటీలు నిర్వస్తున్నారు. ఇవన్నీ పట్టణవాసుల్లో అవగాహన కల్పించాయని చెప్పవచ్చు.



వినాయక విగ్రహాల సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ ఆధ్వర్యంలో..

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

అనకాపల్లి : పట్టణంలోని పలు ప్రాంతాల్లో బుధవారం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. వినాయక విగ్రహాల సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చే పట్టారు. మెయిన్‌రోడ్డు, పార్కు సెంటర్, చిననాల్గు రోడ్ల జంక్షన్ తదితర ప్రాంతాల్లో ఈ విగ్రహాలను అందజేశారు. టీడీపీ నాయకుడు మళ్ల సురేంద్ర, కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి, శ్రీకాంత్, బొట్టా చిన్ని యాదవ్, బర్నికాన రమణ బాబు, మళ్ల మధు, పొలిమేర ఆనంద్, గోల్డ్‌వాసు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ, ఇన్నర్‌వీల్ క్లబ్‌ల ఆధ్వర్యంలో...

నెహ్రూచౌక్ : పట్టణంలోని రాజా పిక్చర్ ప్యాలెస్ వద్ద బుధవారం రోటరీ, ఇన్నర్‌వీల్ క్లబ్ సంయుక్తంగా వెయ్యి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు రమణా జీ, కార్యదర్శి స తీష్, రోటరీ ఐ ఆస్పత్రి చైర్మన్ రఘురాం జవహర్, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు పి.శ్రీదేవి, కార్యదర్శి ఆర్.రమాదేవి, సభ్యులు వి.కుమారి, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాలు పంపిణీ చేస్తున్న రోటరీ సభ్యుల



మూడు వేల విగ్రహాల పంపిణీ ప్రారంభం

అనకాపల్లి టౌన్ : పరమేశ్వరీ పార్కు జంక్షన్‌లో బుధవారం సాయంత్రం మట్టి వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పంపిణీ చేశారు. శుక్రవారం జన్మదిన వేడుకలు జరుపుకోనున్న తెలుగుదే శం పార్టీ అర్బన్ కమిటీ ఉపాధ్యక్షుడు మళ్ల సురేంద్ర వినాయక చవితి సందర్భంగా ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించు కున్నారు. ఇందులో భాగంగా బుధ, గురువారాల్లో మూడు వేల ప్రతిమలను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయంత్రం పార్కు జంక్షన్‌లో ఎమ్మెల్యే పీలా ఈ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సురేంద్రతో పాటు పార్టీ నాయకులు బుద్ద నాగజగదీశ్వరరావు, అక్కిరెడ్డి ర మణబాబు, పచ్చికూర రాము, వినాయక నిమజ్జన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడారి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

గవరపాలెం నవోదయ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆవరణలో బుధవారం వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. స్కూల్ కరస్పాండెంట్ శరగడం నర్సమ్మ ప్రతిమలతో పాటు వినాయక వ్రతకల్ప పుస్తకా లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండాల్స్ ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి : డీఎస్పీ రమణ



అనకాపల్లి టౌన్ : వినాయక చవితి వే డుకల సందర్భంగా ఎక్కడైనా పెండాల్స్ ఏర్పాటు చేస్తే పోలీసుల అనుమతి తప్పని సరి అని అనకాపల్లి డీఎస్పీ కేవీ రమణ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో మాట్లాడారు. ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. మద్యం తాగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్లపై పెండాల్స్ ఏర్పాటు చేస్తే ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసుల అనుమతి తీసుకొని ఏర్పాటు చేసుకోవాల న్నారు. ఎటువంటి అశ్లీలత నృత్యాలకు తావు లేకుండా ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. వి నాయక నిమజ్జనం రోజున శారదానది పాత బ్రిడ్జి, జాతీయ రహదారిలోని బ్రిడ్జితో పాటు తుమ్మపాల ఏలేరు కాలువ వద్ద కూడా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శారదానది పాత వంతెన వద్ద వినాయక నిమజ్జనోత్సవాల్లో భాగంగా బారికేడ్లు ఏర్పాటు చేసి గజ ఈతగాళ్లతో పాటు క్రేన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని జీవీఎంసీ జోనల్ అధికారులకు కోరామన్నారు. భారీ ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇటీవల విశాఖలో జరిగిన పోలీసు స్పోర్ట్సుమీట్‌లో అనకాపల్లి డివిజన్ ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకుం దని డీఎస్పీ చెప్పారు. ఈ సమావేశంలో సీఐ సంపతిరావు విద్యాసాగర్ ఉన్నారు.

కశింకోటలో రూ.5.85 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ

- నిధులు మంజూరు చేస్తూ మంత్రి లోకేష్ జీవో విడుదల
- రెండో విడత తుమ్మపాల పంచాయతీలో నిర్మాణం
- ఏడాది వ్యవధిలో పనులు పూర్తి
- ఎమ్మెల్యే పీలా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి టౌన్ : కశింకోటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి నారా లోకేష్ 5.85 కోట్లు మంజూరు చేస్తూ జీవో విడుదల చేసినట్టు ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారా యణ తెలిపారు. బుధవారం సాయంత్రం ఇక్కడి తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మే ఐదో తేదీన కశింకోటలో పర్యటించిన మంత్రి లోకేష్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి హామీ ఇచ్చారని, ఈ మేరకు నిధులు మంజూరు చేశారన్నారు. 24 కిలో మీటర్ల పొడవున ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించనున్నట్టు చెప్పారు. ఏడాది వ్యవ ధిలో ఈ నిర్మాణ పనులు పూర్తవుతాయని చెప్పారు. రెండో విడత తుమ్మపాల పంచాయతీకి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం మంజూరు కానుందన్నారు.

30న మంత్రి దేవినేనితో నర్సాపురం డ్యామ్ ప్రారంభం

కశింకోట మండలం నర్సాపురం డ్యామ్‌ను ఈ నెల 30న జలవన రుల శాఖ మంత్రి దేవినేని ఉమాతో ప్రారంభించనున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. అదే రోజున అనకాపల్లిలోని గొడారి, తుమ్మపాల ఆనకట్టల నిర్మించే ప్రదేశాన్ని సందర్శిస్తారన్నారు. వచ్చే నెల మొదటి వారంలో అనకాపల్లిలో ఆర్ అండ్ బీ నిర్వహించే పలు అభివృద్ధి పనులకు మంత్రి అయ్యన్నపాత్రుడు శంకుస్థాపన చేస్తారన్నారు. సంపతిపురం తాగునీటి పథకం ద్వారా ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరందించేం దుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకు డీపీఆర్ సిద్ధమైంద న్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్ద నాగజ గదీశ్వరరావు, మళ్ల సురేంద్ర, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.